UNIVERSAL LIBRARY
OU_204405
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 82/L19W    Accession No. T 307

Author లక్ష్మీనరసింహారావు.

Title వృద్ధ వివాహము.

This book should be returned on or before the date last marked below.

# పీఠిక.

ఇదినానాటకములలోఁ బదునొకండవది. నీతితోనిండిననాటకమున్రాయుమనినన్ను శ్రీ. శ్రీ. పీఠికాపురపురాజావారుకోరఁగా శ్రీ బుద్ధబోధసుధను వ్రాసినట్లే, హాస్యయుక్తమగు నాటకమును వ్రాయుమని కోరఁగ వృద్ధవివాహమను నీనాటకమునువ్రాసితిని. శ్రీబుద్ధనాటకమగు వెంటనే 16-1-1910 తేదిని మొదలుపెట్టి 10-2-1910 తేదిని ముగించితిని.

ఈనాటకమునుగూడ మ. రా. రా. శ్రీ శ్రీ పీఠికాపురపు రాజావారేస్వధనత్యాగమున నచ్చువేయించిరి. విద్యాపోషకులుకవితాభిమానులునగు శ్రీ శ్రీ వారినిభగవంతుఁడు సర్వశ్రేయములునిచ్చి రక్షించుఁగాక!

దీనికి నాంది ప్రస్తావనలనువ్రాసి నాకుదయచేసిన నామిత్రరత్నమగు బ్ర. శ్రీ. కూచినరసింహముగారి కనేకనమస్కారముల నర్పించుచుంటిని.

ఆనెగొంది
28-8-10

వా॥ లక్ష్మీనరసింహారావు.

## ఈనాటకమున వచ్చు పాత్రములు.

---

### పురుషులు.

---

రామశాస్త్రి—వృద్ధబ్రాహ్మణుఁడు.

ముకుందశాస్త్రి—రామశాస్త్రిశిష్యుఁడు.

పేరయ్య—రామశాస్త్రికుమారుఁడు.

సుబ్రహ్మణ్యశాస్త్రి—రామశాస్త్రికిమామగారు.

సాంబయ్య—వైద్యుఁడు.

---

### స్త్రీలు.

---

కాంతమ్మ—రామశాస్త్రిభార్య.

కామమ్మ—రామశాస్త్రికూఁతురు (విధవ.)

సుబ్బమ్మ, వెంకమ్మ } విధవస్త్రీలు.

అడవమ్మ, నాంచారమ్మ } వైష్ణవవిధవస్త్రీలు.

---

శ్రీ

# వృద్ధ వివాహము.

[నాలుగంకముల నాటకము.]

ఇది

ప్రచండ చాణక్యము; సారంగధరచరిత్రము
మొదలగు నాటకములం రచించిన,

## పానుగంటి—లక్ష్మీనరసింహారావుగారిచే

రచియింపఁబడి

డి. వి. రమణారావుగారిచే

—:o:—

తణుకు

శ్రీ సౌదామినీముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి
ప్రకటింపఁబడిరెు.

మొదటికూర్పు 1000 ప్రతులు

1910

కాపీరైటు.] [రిజిష్టర్డు.

వెల 0—8—0.

శ్రీ

[ నాంది. ]

చం. బవరము, లంగనావ్యసన ♦ బాధలు, టక్కరికాండ్ర మోసముల్,
దెవులులు, చావు! లర్థిగృహి ♦ తిండికినై పడుపాట్లు, చింతలున్,
గవిసిజనాళి నొక్కమొగిఁ ♦ గాల్చుచునుండ, సుఖావహంపున
వ్వనిని బెట్టి ప్రోచినద ♦ యాళువు మీకు ముదం బొసంగెడున్.

(నాంద్యంతమందు సూత్రధారుఁడు)— పానుగంటి లక్ష్మీనరసింహరావుగారిచే రచియింపఁబడిన పదునొకండవ నాటకము "వృద్ధవివాహ" మను దానిని ప్రదర్శనమునకు సిద్ధముచేసి వేగరమ్మని నటితోఁ జెప్పి చాలసేపైనది. అదేమో యింకను రాలేదు. ఆఁడువారితోఁ బని యదిగో యన్న నాలుమాసములుగదా!

నటి—(ప్రవేశించి) ఇదిగో వచ్చితిని. గడియలు మాసములగుట యువవిరహులపట్లనే గాని, రామశాస్త్రిగారివలె వయోవృద్ధులగు తమయెడ నెట్లు సిద్ధించునో తెలియకున్నది.

సూ—నీ ప్రహసనములు కట్టిపెట్టి, నాటకమాడుటకన్నియు సిద్ధముచేసి వచ్చితివో లేదో చెప్పుము.

నటి—సమస్తము సిద్ధముగ నున్నది. సింగారించుకొనుటకిందేమి రాజపాత్రములా? రాణులా? చెలికత్తెలా? రామశాస్త్రిగారున్న యువయువపటుత్వము మఱుగుపఱచుకొనవలయు వారేకదా? కాంతమ్మ పేరునకు సువాసినియుఁ దీరునఁ బూర్వసువాసినియుఁ గదా! ఇఁక రుద్రాక్షమాలలు, విభూతిపండ్లు, పోడుముబుఱ్ఱలు,

స

న-

పలితోత్తమాంగములు, వితంతువేషములు, తిట్లు, కొట్లు కావలసినన్ని.

సూ—అబ్బా! నీవెప్పుడు పరిహాసప్రియవును మాటకత్తెవును గదా?

తే. గీ. అడ్డులేనట్టి సెలయేటి ♦ యంబులట్టి
వింతి! నీవాక్కులడరువి ♦ శ్రాంతిగనక;
నిర్ఝరప్రతిగామిము ♦ నింగిపోవు
నల్లెయడంగువానికి నెను ♦ రైన యతఁడు.

న—పోనిమ్ము; నేనతిప్రలాపినిని; మీరు మితభాషులు. నాఁదియ్యాప్రు గొంతుక; మీస్వరము కలకంఠస్వరము.

సూ—ఏమి దెప్పుళ్లు? ఏమి పరిహాసములు?

న—పరిహాసము పరిహాసమనెదరు. పరిహాసజీవనమైన ప్రహసనమున కది యే లేనియెడల నాటకకేమున్నది?

సూ—తే. గీ. కడుపుచెక్కలుగా నవ్వ ♦ నెడలనిడ్డి
ప్రహసనంబనిశోంచిన ♦ గ్రంథకలిత
బహుళసద్బోధనప్రథా ♦ వ్యాప్తిచేత
దివ్యనాటకములకింతఁ ♦ దీసిపోదు.

కావున సఖీ? నాటకరాజములలో నిది యొకటియని నిర్భీతిగఁ జెప్పవచ్చును.

న—నవ్వుమాత్రమూర్యా! గర్హ్యమా?

సీ. మానసముల్లోవిన్నది ♦ మోసికాంచినతల్లి
పలకించునదిబిడ్డ ♦ మొలకనవ్వు
చెమటయూర్చిపబ్బు ♦ సేకరించెడుతండ్రి
బాధకోదార్పు డిం ♦ భకునినవ్వు
వ్యపగత సౌఖ్యుని ♦ ద్రాహారకాముక
శ్రమహార్, పలచిన ♦ రమణినవ్వు,

శ్రమపడి పని సేయు ♦ సత్సేవకుని స్వర్గ
రమ, సుప్రసన్నుఁడౌ ♦ రాజునవ్వు
తే. గీ. కర్కశగ్రంథరచన వి ♦ క్లాంతచిత్త
మునకు విశ్రాంతి నిచ్చిహా ♦ యనిబోనగ్చు
నట్టిహాస్యప్రధానకా ♦ వ్యంబునవ్వ;
కానహాసంబు భూకల్ప ♦ కంబుగాదె?

సూ—దానికి సందేహమేమి?

న—అట్లైనఁ బరిహాసప్రియురాలైన వారదృష్టవంతులేకద?

సూ—సచ్ఛీలలగు పతివ్రతల చెట్టపట్టిన ధన్యపురుషులతరువాత.

న—అయ్యో? పరిహాసప్రియలందఱు దుశ్శీలలనియే మీయభిప్రాయమా?

సూ—నీవులోకమునందున్నంతవఱకట్లు తెలుచుట కెవఁడు సాహసింపఁగలఁడు?

న—సమయోచితముఖస్తుతులలో మీయనుపమానమైదుష్యము నేనెఱుఁగుదును. కాని పాపము! నీతిమంతురాలగు కాంతమ్మయేమి సుఖమనుభవించినదో చెప్పుఁడు.

గీ. పుట్టిపెరిగినశించిన ♦ భూమియందు
నడతయోగ్యతఁగల్గు నం ♦ తస్సుఖంబు
బొందిలోనుండి ప్రాణము ♦ లోవువెన్కఁ
బారలౌకికసౌఖ్యంబుఁ ♦ బడయఁగల్గె.

కాంతమ్మకాంతాతిలకము. లోకాతీతురాలు. అంత యదృష్టవంతురా లెచ్చటను లేదు.

న—ఔనౌను. అనుభూతములైన సుఖములు రెండు నదృష్టము లేకనుక.

సూ—కాంతమ్మపట్ల మాత్రము నీనవ్వులాట చాలింపుము.

న—ఆజ్ఞాయుక్తుల కభేదముఁ గల్పించుకొని యట్లేచేసెదను. కాని

యొక్క సందేహము మాత్రము మీరు విడఁగొట్టవలయును.

సూ—అది యేది?

న—వితంతూద్వాహోపన్యాసము లిచ్చిన కాంతమ్మ శిష్టురాలేనా? మీమతమున స్త్రీపునర్వివాహములు మంచివేనా?

సూ—కాంతమ్మ శిష్టాగ్రేసరురాలు కాదని యామె పరమశత్రువైనను బలుకలేఁడు. ఇఁక నీ రెండవప్రశ్నముఁగూర్చి నాకు యుక్తమని తోఁచినట్లు చెప్పెదను. విను.

ఉ. మంచియుఁ జెడ్డయు న్నుడువు ♦ మాంద్యము ధైర్యము కాతరత్వమున్
గొంచెతనంబు గొప్పయును ♦ క్రూరత శాంతియుఁ, గల్మి లేమి లె
క్కించి పరాత్తధర్మములఁ, ♦ గీలకముల్ గ్రహియించి, పోల్చి రూ
పించుట సాధ్య; మొక్కొకని ♦ వేఱుగఁ జేసి యెఱుంగ శక్యమే?

కం. ఇటనుండి కాంచనిమ్మం
బటసిలఁ బడిచూడనదియె ♦ యత్యున్నతమౌ
నటి! యకుటిల దృక్పటువుల
కిటు లేకాన్పించుఁ జుమ్మి ♦ యిలసర్వంబున్.

న—బడితెగిట్టిదే కాని, పాముమాత్రము చావలేదు.

సూ—ఏమి? ధర్మసూక్ష్మవిచారణములో బడితలుఁ బాములేలవచ్చినవి?

న—మఱేమియు లేదు. నాసంశయ సర్పముపై మీతత్త్వవాక్యగదాఘాతము లేమియుఁ బనిచేసినవి కావనుచున్నాను.

సూ—అలాగునా? కావలసిన యుత్తరము స్పష్టీకృతము కాలేదని యాయధిక్షేపించుచుంటివి? అట్లైనవిను.

తే. గీ. స్వైరిణీఘోరగుప్తపా ♦ పములు సేయు
నారిగతికంటె మంచిది ♦ మాఱుమనువు;

కాని దిధిషువు నదిరాదు ♦ మానితగుణ
ధన్యయా బ్రహ్మచారిణి ♦ తంతువునకు.

న — సరి! మంచిచెడ్డలును గుణాగుణములును దృష్టిభేదమును బట్టి మారుచు నని యిప్పుడు విస్పష్టమైనది. ఆర్యా! మఱొక మాట. కాంతాలలామయగు కాంతమ్మ స్త్రీపునర్వివాహము దూష్యముగాదని చెప్పి, తాఁగడుమరవస్థలోనుండి, లేశమైన నిర్బంధము లేనప్పటి కిని దిరుగఁబెండ్లి చేసికొనలేదేమి?

సూ — అట్లు సేయుట మధ్యమపక్షముకాని యుత్తమపక్షముగాదు. స్వయా చరణపూర్వకముగఁ బ్రజకు వెల్లడి సేయుటకు. ఇట్టిమహానుభావురాలామెయొక్కతెయేకాదు. నారీపునర్వివాహోపదేష్టలలో యోగ్యులు కొందఱట్లు కావించుచున్నారు. క్రియాప్రతికూల బోధనము ప్రస్తుతకాలపు బాలవితంతువుల దుర్దశముచే గరగు నవనీతకోమలములగు వారియంతఃకరణములను సూచించుచున్నది.

న — చెప్పునది చేయకుండిన «నాచరణపూర్వకముగ» ననెద రేమి? «నిరాచరణరూపముగ» నన్నఁ బాగుగ నుండదా?

సూ — వారిధికైనఁ బారముండును గాని నీవితండవాదమునకుఁ దెంపు లేదు. అట్లేయనుకొమ్ము.

తే. గీ. ధనముబుద్ధియు బలమును ♦ ధారపోసి
భరతవర్షంబునభివృద్ధి ♦ పఱుపబ్రహ్మ
చారిణీబ్రహ్మచారులే ♦ చాలువారు;
రామశాస్త్రిశతంబున్న ♦ నేమిఫలము?

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

శ్రీ

# వృద్ధవివాహము.

## ప్రథమాంకము.

ప్రదేశము:—గోదావరీతీరమున నొకగ్రామము.

ప్రవేశము:—రామశాస్త్రియు, ముకుందశాస్త్రియు.

ముకుం — తాతగారూ! కూడిరానిదానిఁ గూర్చి యీజిజ్ఞాస యేల!

రామ — కూడిరాకపోవుట యేమి! కూడివచ్చుటకయియే తెచ్చుకొనుంటినా! ధన మెక్కువగ నుండియా! ఒకటి కాదు — రెండు కాదు — మూఁడు కాదు నాలుగు వేలు — కఱకులు — దూటబిళ్లలు దీని తండ్రిమొదానఁ బెట్టితినా! ఇది కాక నగలక్రింద పదునాలు వందలు దీనిమొదానఁ బెట్టితినా! ఏమి? మాటలాడ వేమి?

ముకుం — పెట్టితి నని పెట్టితి నని పలుమా రనుకొందు రేల? ఎవని కొఱకుఁ బెట్టితిరి. మీకొఱకు మీరు పెట్టుకొంటిరి.

రామ — నాకొఱకు — నాశ్రాద్ధముకొఱకు — నాగొంతుక కోరకుటకుఁ బెట్టుకొంటిని. మెడచుట్టుఁ బ్రాఁచుపామును — కత్తులబోనును — చెఱకుల రాట్టమును —

ముకుం — తమ కిప్పుడు తెలిసినది. తమప్రథమకళత్రము నశించినతరువాత సంచయనదినమునందే కాదా. శ్మశానవాటికలో ఒరే! ముకుందశాస్త్రి! తిరుగఁ గొంప నిలువఁబడినగాని బ్రతుకునాధార మేమియు లేదుసుమా! చచ్చి స్వర్గముననున్న యీయింటిలా

లితో నెంతకాల మెంతసౌఖ్యముగ నెంతనిరంతరప్రేమముతోఁ గాపురమును జేసితి ననఁగ, నదిగతించినయుత్తరక్షణమున దాని స్థానమున మఱియొకతె నిల్చి నన్నాదుకొనినఁగాని నాతనువు నిలువఁబడదు. నాప్రాణము నిలువఁబడుసాధనము లేదని మీ రపరమంత్రమునకై జెప్పు బ్రాహ్మణుని పాదములందు, సంభావనకు వచ్చినబ్రాహ్మణులపాదములందు, నాపాదములందుఁ బడ లేదా? ‘‘దినములు జరుగనీయవయ్యా యింతలో బేలఁబడఁగూడదయ్యా!’ యని వారు మిమ్ము మందలింపలేదా? పరామర్శమునకు వచ్చి న ప్రతినరునితోడను ‘‘బాబూ! నామాట నేమి చెప్పితిరి. మీ రు నడుముకట్టుకొని ఇందులో నహామన్మీయని యొకనిపైఁ గర్తృత్వము బెట్టకుండ విధ్యుక్తముగాఁ దంతు జరిపినగాని నాద్వితీయవివాహకర్మము నిర్వహించునెత్తు లే”దనియు‘‘నీ దైవలోపము మీదో మీపెద్దకొడుకుదో యయినట్లుపాట్లు పడినఁగాని యీ బ్రహ్మహత్య మీమెడకుఁ జుట్టుకొనుట తప్పు’ దనియును, మీరు చితతను బరిత్యజించి పలుకుచువచ్చిరి గాదా? అంతతొందర యప్పుడు పడినందులకు ఫల మిప్పుడు సిద్ధించినది. నేను కఠిన ముగ నడిగినఁ గోపము గాని మీ కీవయస్సున వివాహ మెం దులకు?

రామ—ఈవయ స్సీవయ స్సని యిదివఱకుఁ గూడ పలుమాఱంటివి! నావయస్సు ఎంతని నీ వనుకొనుచున్నావు?

ముకుం—ఎంత లేకేమి? మాతాతగారిపంచశిఖలవేళ మీరు బ్రహ్మ చారిగఁ గూరుచుండినారఁట కాదా!

రామ—అవును. అయిన నేమి? మీతాత యల్పాయువుముండకొడుకు కావునఁ గడ తేరినాఁడుగాని, యతని కిప్పటివఱకు జీవించియుండు

# ప్రథమాంకము.

పెతల వయస్సు డెబ్బదిరెండే కాదా? అతని దక్షయ, నాతి దుర్మతి.

ముకుం—కావున, మీ కిప్పుడు డెబ్బదియేడా? అబ్బో!

రామ—అబ్బో! యందు వేల? డెబ్బదియేడేం డ్లేమంత హెచ్చువయస్సు! పరమాయువు నూటయిరువది యగునవు డిది నాకు మంచి నడికాలము—

ముకుం—నడికాల మేమిటి! నా శ్రాద్ధము. మచ్చునకైన నొక్కపన్ను లేకుండ నన్ని యూడినప్పుడు—

రామ—నాకుఁ దెలియక యడుగుచున్నాను. పండ్లెందులకు? పండ్లకు బెండ్లికూఁతునకుఁ నేమిసంబంధ మున్నది. పండ్లతో భార్యను బీఁకవలయునా! కొఱుకవలయునా? మాతాతగారికి యెనుబది యొకటవసంవత్సరమునఁ గళత్రవియోగ మైనప్పుడు పూర్వులు సంపాదించినయగ్రహారము నమ్మి యయిదేండ్లపసికూనను, జేసికొనినాఁడు. అతని కప్పటికి తల బట్ట, కాలు సొట్ట, కన్ను లొట్ట, నోరు లొడలొట్ట. అయిన నేమి? మాముసలమ్మ యింకా వ్యక్తురాలు కాకుండనే మాతాతగారితోందఱచేత నిషేకముగానిచ్చిరి. అయిన మూఁడుసంవత్సరములలో పెడిపెడి పెడిమని మాతండ్రులు ముగ్గురు పుట్టలేదా? మొదటినుండియు, మంచి పిండవృష్టిగల కొండవీటిసీమకోవ మాది. చూడు! మనలో మనమాట! నేఁటివఱకుఁ బూటకు మూఁడుసోలలబియ్యపన్నము పావుశేరుకందిపప్పు నొక్కయావకాయ కలయఁగలిపి యరసోలెడునేతితో మెదాయించి మూఁడుముద్దలక్రింద నెగఱవేయవలసినదే! మొదటిమాఱంత మరుమాఱు ఎడ్డించుకొని, చింతగింజవేసిన మునుఁగని శేరున్నరపెఱుగుతోఁ గళ్ళమంత కట్టగట్టి జుఱ్ఱున పీర్చి గఱ్ఱున త్రేఁచవలసినదే కద!

ముకుం—తాతగారూ! ఇది యొకవిశేషమా! మీసాపాటునకు సోలల్లు శేరులే లెక్కగాని మూంమలవగేడెకు, కుంచములు నోలెములు గూడ లెక్కలేదు. ఇదికాక కాఫెమతుక్కు, పోణకెడుపొట్టు గురగురమెరమర. అయిన నేమి! విచారము లేదు. కుంభవృష్టిగ పాలనిచ్చుచున్నది. ఇంతయుఁ జెడదిని మీ రిచ్చుచున్న దేమిటి?

రామ—అయ్యయ్యో! ఇయ్యనీయనిదే—అయ్యయ్యో! ఇయ్యనీయనిదే! ఆమాత్ర మవకాశ మిచ్చినయెడల నిత్తునా యిచ్చి చూపింతునా! బారెడు నెడములోనికైన రానప్పు డింకఁ జావనా? నా వంకఁ జూడనైనఁ జూడదే! నాయుబుసే తలపెట్టదే! ఉ. నామాట యెవఁడైనఁ జెప్పినవినదే! ఉఁ. ఇఁక నన్నేమి చేయుమంటివి! అక్కడకు—కాలానుగుణ్యముగ వర్తింపవలయు నని పెద్దలు చెప్పినా రని—పడుచువానిగఁ గైకొఁ గానఁబడవలయు నను నాందోళనముతో—చూచితివా! ఇవిగో! గడ్డముమీఁదఁ గొమ్ములెట్లు తవరగా చందురువంకలవలెఁ దంటసముతో దిద్దించితినో! చూడుం! మావంశము వారిలో నెవ్వరికిని లేనివి—దర్భపుడకలవలె—సన్ననిక త్తెరమీసము లెట్లుంచితినో చూడు! ఈవైపు చూడు! ఈపిలకజుట్టునకుఁ జుట్టుబంచపాళి కింపించి యెట్లు బంగాళాహాంగు చేయించితినో చూడు! ఇంతకంటెఁ దనకుఁ గావలసినదేమి? ఇంతకంటెఁ బడుచువానికిమాత్ర మదనముగానేమియుండును?

ముకుం—తాతగారూ! ఏమినీ వెఱ్ఱి. గడియారమునకుముందు వెనుకకుఁ బెట్టినంత మాత్రముచేతఁ గాలము వెనుకకుఁ బోవునండి!

రామ—అదేమిమాట! కాలమునకు వెనుక నేమియుండదేమి? పదునెన్మిదేండ్ల వానికంటె నిరువది యైదు వత్సరములవాఁడు పెద్దవాఁడు

ఎనుబదియైదేండ్లవానికంటె డెబ్బదియేడేండ్ల నేను చిన్నవాఁ
డను. కావున నిఁకఁ బడుచువాఁ డెవ్వఁడు? ముసలివాఁ డెవ్వఁ
డు? ఈమాత్రము జ్ఞానము తన కక్కఱలేదా? ఉన్నమూఁడు
మాన్యములలో నొకమాన్యము తనకొఱకు కమ్ముకొంటిని. ఏదో
సుఖపడ వలయుననియే యీపని చేసితినా? సుఖ మొందుటకుఁ
దగినసమర్థత నాకుండుటచేతనే యిట్లు చేసితినా? ఈమాత్రపు
పరేంగితజ్ఞానము—ధర్మసూక్ష్మజ్ఞానము తనకుండనక్కఱలేదా?
మగఁడనఁగ నెట్లేయుండకూడుకా? చెప్పరానివాఁడా? అంటరాని
వాఁడా? చూడరానివాఁడా? ఉఁ. కుఱ్ఱది—కసుగాయ—తెలిసి
తక్కువపెద్దమ్మ—క్రమక్రమముగ నదే యెఱఁబడి మఱుగునని
నాలో నేను శాంతించుకొని—యడఁచుకొని—ఓదార్చుకొని—
నిమ్మళపడి—సంభాళించుకొని—తాజుపడి యీమూఁడేండ్లు గ్రుడ్లుకా
యలుగాయఁ జూచితిని. ఊహుఁ. అంతకంతకు బిఱ్ఱబిగువేకాని
ఊహుఁ. ఒక ఉరోసరోస — ఒక ఉధుమధుమ — పెట్టెడునగ
లు పెట్టితినా! ఒక్క నానుపోచయైన మెడలో నుంచుకొనదు
గదా. మొగమున బొట్టయిన లేదుగదా! ఆహితాగ్ని ముండ
కొడుకు పెండ్లము గదా! తెంపిపోసిన దానివలె తానున్నప్పుడు
నాకడుపెంత దహించుకొని పోవును? విచారించు. ఇఁక
నాబ్రదుకేమి కావలసినది? ఈవితంతుస్వరూపమును తాను
వహించినయెడల నేను శీఘ్రముగఁ జత్తునేమోయని లోపల
నుబలాటము పడుచున్నది కాఁబోలు!

ముకుం—అట్లనకుఁడు! ఇప్పటి కాంతలకందఱ కట్టివేషమే రుచించున
దై యున్నది. ఇది నవనాగరిక పద్ధతి.

రామ—నవనాగరికమో నాశ్రాద్ధమో? నిక్షేపములాగునఁ జింతపిక్క
యంత దళముగ మొగమునఁ బసపుఁ బూసికొని, పార్వతీదేవి

లాగునఁ బొట్టెడుకుంకుమ బొట్టుపెట్టుకొని, గోఁచిలేకుండఁ గోక కట్టుకొని, పూసలరవికయో అద్దములరవికయో దొడిగికొని, యొడలినిండ నగలఁబెట్టికొని, గల్లుగల్లుమనుచుఁ గన్నులపండువుగ నింటిలోఁదిరుగుచు, ఉఁ. సంధ్యావందనమునకు రవంత నీరు—ఇం( దాక్షికిఁ గాసంతవిభూతి—క్షౌరముచేయించుకొన్నప్పుడు శిరశ్శుద్ధికిఁ గాసంతగోమయము—పొడుముకుండులోనికి రవ్వంతనున్నపుపాయ—ఇటు లేయేదో యొకటి—చేతికందించినట్లు—అందించకుండునట్లు కాకుండ—యేదోకొంత విలాసముగ—ఇఁక సందెబడుతోడనే—వంటయింటి యద్దుగోడచాటునుండి యట్టెకొంచెము దోబుచ్చి—విడివిడని పంచపాళికలుపుల సందునుఁడి పెదవులువిడివిడని యినుమంతనవ్వు—ప్రక్కయని, పఱపని, ఆకని, వక్కయని, ఊఁ అని. ఆఁ అని, లేకపోయినప్పుడు పెద్దవాఁడను, నాయిల్లువల్లకాడుగాను—నాముప్పెట్టుగడువ వలసినది? నాలుగువేలిచ్చుకొన్న భ్రష్టుఁడనగు నేను ,,ఆ,, యన్నమాత్రపు ధ్వనిని నోచుకొనక పోయితినా? మాటలాడవేమి? ఇఁక నాముప్పెట్లు గడువవలసినది?

ముకుం—ముప్పుగొంగళితోఁగడచును. కుంపటితోఁగడచును. కోలయూఁతతోఁగడచును. వేళపట్టునఁ గాసంతగంజికాచిపోసెడు వంటవానితోఁగడచును. అంతప్రారబ్ధము మీకులేకుండ నిక్షేపములాగున వండిపెట్టుటకు మీయన్నగారికూఁతురు ముప్పది సంవత్సరములనుండి యేకచ్ఛత్రముగ నిరంకుశవైధవ్యమనుభవించుచు మీయింటిలోనే యున్నది కాదా!

రామ—కామియేనా? ఉన్నది. పాపము. దానికేమిసుఖమున్నది? మగఁడుపోయినాఁడని రేయుంబగల్లేడ్చుచునే యుండును.

**ముకుం**—(మగఁడింకచావలేదని యేడ్చుపెండ్లాముకంటె మగఁడెప్పు
డో పోయెనని యేడ్చుకామమ్మ మంచిదికాదా?)

**రామ**—అది మంచిదే—

**ముకుం**—అట్లయినప్పుడు—ముప్పుసౌఖ్యముగ గడచుటకిట్టి ప్రశస్తావ
కాశములున్నప్పుడు లంఘనములలో మసుగుడువు ముచ్చటవలె
నీకీదిక్కుమాలిన మాఱుమనుమెందులకు?

**రామ**—అన్నిసౌఖ్యములటుంచవోయి? ఎందులకని యెఱుఁగనట్లయ
డిగెదవేల? అగ్నికార్యము—అగ్నికార్యము. ఇది యెట్లుజరు
గును?

**ముకుం**—అగ్నికార్యముకొఱకా? నాలుగణాలుపెట్టి కొనినపిడకలగూ
టితో నింటిపదినుండియగ్నికార్యము జరుగునప్పుడు నాల్గువేలు
వృథావ్యయమేమీ?

**రామ**—బాగుగఁ జెప్పితివి. ఒడ లిట్లు కాలిపోవుచునే యున్నది. దీని
గుణ మేమైనఁ జక్కఁబడునేమో—పైమాఖమాసములో యు
జ్ఞముకూడఁ జేయవలయు నని కొండంతయాస పెట్టుకొని
యున్నాను.

**ముకుం**—ఉన్నగతి మీరే తప్ప గత్యంతరము లేనిమీముదితయే మీ
మ్ము మూర్కొననప్పుడు అంకులాడియైనరంభ "రావోయి
రామశాస్త్రిమగఁడా" యని మీబుంగమొగమునకు మంగళపు
టారతి యిచ్చు ననుకొంటిరా యేమి? అక్కడ వేగరుసుగడ్డపు
మొఱకుతురకబంటుచేతఁ బైజారుదెబ్బ లున్నవో? ఇక్కడ నవి
మాత్రము లేవు కదా. అనిన మీకుఁ గోపము కాని పెండ్లి
యైనమఱునాఁడింటికి భార్యను దెచ్చితిరి కదా. ఇప్పటికి మూఁ
డేండ్లయినది కదా! ఆమెను బుజ్జగించవలసినరీతిగ బుజ్జగించిన
యెడల నీయెడమొగము పెడమొగ మెందుల కుండును?

రామ—బుజ్జగించ లేదు? అడుగు! మాకామి నడుగు! మాచాపేరిగాని నడుగు! దానిరెండుకాళ్లు బట్టుకొంటిని. జన్నిదములు త్రెంపుటకు సిద్ధపడితిని. రెండులెంపలు వాయించుకొంటిని. నీవు చెప్పినట్లు వినినియెడల నేను పొట్టిశాస్త్రి పుత్రుఁడను గానని యొట్టుబెట్టుకొంటిని. నన్ను తనమెట్టెలకాలితోఁ దన్ను మని యీబట్టతలకాయ దానిపాదములయెదుటఁ బెట్టి వెక్కివెక్కి యేడ్చితిని. ఇంతకంటె మగవాఁడైనపడుచువాఁడుమాత్రము చేయవలసినబుజ్జగింపు లేవో చెప్పు?

ముకుం—మీబుజ్జగింపులు బూడిదగాను! చాలుచాలు! మీరు తెలిసినవారే కాని స్త్రీని వశ్యముచేసికొను తెలివిమాత్రము మీకు లేదు.

రామ—నాకుఁగూడ నీవనినసందేహమే మనస్సునఁ బొడకట్టి యుదోగ్రామములో నెవరోదొరగారు స్త్రీవశ్యపుమందు ధర్మార్థముగ నిచ్చుచున్నా రని తెలిసి యామందుఁ దెప్పించితిని.

ముకుం—ఆదొరగారికిమాత్రము నెక్కుడిచ్చినదా! ఆయన బ్రదుకు మీబ్రదుకుకంటె నర్థాన్నముగ నున్నది.

రామ—నేను నమ్మను నాయనా! నాబ్రతుకువంటిది నాదే కాని మరియొకరిది కాదు. తుట్టతుద కేమియుఁ జాలుపోక కామిని యీదినముననే సోదికిఁ బంపినాను.

ముకుం—సోది యెందులకు?

రామ—అమాలది మంచి దిట్టమైనదఁట! గొల్లవెంకిగూడ దీనివలెనే కొంతకాలము మగఁడనగఁ నెగిరియెగిరి పడుచుండెనఁట! అప్పుడీమాలదేవో మంత్రించి తాయెత్తు నీయఁగ టక్కుమని వెం వెనుకటియెక్కిగిరిపోయి సంసారము చక్కఁబడిన దఁట!

ముకుం — సంసారము చక్కఁబఱుపలేనిలోపము మీలో నున్నప్పుడు సోది మిమ్ముఁగూర్చి యడుగుమని చెప్పలేక పోయితిరా?

రామ — అదేమిటి? నే నేమిటి? పేరున కేకశరీరముగా నే యేడ్చుచున్నాము గాదా?

ముకుం — మీయర్ధశరీరిణియెడల మీయాదరణము సరిగా నుండినపక్షమున నింతదనుక రానేరాదని నాయభిప్రాయము.

రామ — లోకువ నేనుగాన లోప మెప్పుడు నాదే యని నీవు మందలించుచుందువు. ఇఁక నాయెడలఁ గలిగిన పెద్దలోపము నేనింక నురి పోసికొని చావకుంటయే.

ముకుం — ఉరి యామెకుత్తుకకుఁ బోసినప్పుడు చావు మీకెట్లు సంభవించును?

రామ — నేను పోసినయురి యేమి? మంగళ సూత్రమేనా?

ముకుం — అంతటితో నూరకుంటిరా? ఆమె నెప్పుడైన స్వేచ్ఛగ వీథి లోనికిఁ బోనిచ్చితిరా?

రామ — మనము సంసారులము కాని సానులము కాముగద! ఉఁ. తాను వీథినిబడి చేయవలసినపని యేమున్నది? గడయెక్కి దొమ్మరియాట యాడవలయునా? గజ్జెకట్టి గంతు వేయవలయునా? ఉఁ. సమస్తమైనసామగ్రి యింటిలోనే యున్నదే! పూతికపుల్లకొఱకు గుమ్మము దాఁటవలసినపనిలేదే! నేనింటిలోనే తనచుట్టు చుట్టుతిరుగుచు నుంటినే! నన్నుఁ గాదని యిఁకఁదా నెవరిని జూడ వీథిలోనికిఁ బోవలయును? ఉఁ. తనకు తుద మొదలు తెలియదు గాని తాను వీథికెక్కిన శిరచ్ఛేద మెవనికి? శుద్ధశ్రోత్రియులు వైదికశిఖామణులు, నిత్యాగ్నిహోత్రు లయిన రామశాస్త్రులుగారిగృహిణి యందురుకాని, తనబాబుపేరుతనతాతపేరెవఁడైన నెత్తునా?

ముకుం—అయ్యో! ఇప్పుడు మీరిట్లు సెలవిచ్చుచున్నారు కాని మీ ప్రథమభార్య స్వేచ్ఛగా మనవారందఱియింటికి భోజనమునకుఁ బేరంటమునకు వచ్చుచుఁ బోవుచు నుండెనే కదా?

రామ—దానియోగ్యత! దానిప్రాపంచికజ్ఞానము! దానిపతిభక్తి! దానితోడనే యంతరించినవి. దానియాచారము. దానిశుద్ధి నే నెచ్చటఁ గని విని యుండలేదు. దూర్వలతో గోమూత్రము ప్రక్కపైఁ జల్లనిదే నాయొద్దఁ బండుకొనునదికాదు. కర్మము చాలక నూకాలమ్మజాతరకో సుబ్బారాయుడుతీర్థమునకో నన్ను ముద్దుఁబెట్టుకోవలసివచ్చినప్పుడు ముందుగా బుగ్గమీఁద రవంత గోమయము రాయనిదే ముద్దుఁ బెట్టుకొని యుండలేదు. అట్టి శుద్ధాచారసంపన్నురాలు! ఉఁ.

ముకుం—ఆమెమాట యిఁక నెందులకుఁ గాని ఈమె వీథిలోనికిఁ బోయి తోడిపిల్లలతోఁ గొంతయాట పాట యేదో చూచుకొనుచుండినఁగాని చిన్నతనపుముచ్చట లెట్లుతీరఁగలవు? కాటికిఁ గాళ్లు చాచుకొనినమీ కాపడుచుదనప్రసక్తి యెట్లు తెలియఁగలదు? కావునఁ గొంత స్వేచ్ఛ నామె కిచ్చియుండవలసినది.

రామ—పొరుగింటికిఁబోయి తానాడునాటలుపాడుపాటలునేమున్నవి? ఇంటిలోఁదనతోడియీడువాఁడేయగు పేరిగానితో నాడుకొనఁగూడదు? కామిముండపాటలగాదిగద! దానియొద్ద "గోవింద రామపాట" నేర్చుకొనఁగూడదు!

ముకుం—వత్తులు చేసికొనువృద్ధవిధవలపాటలు క్రమక్రమముగ నేర్చుకొనఁగూడదా? సావకాశముగ ముందుపాడుకొనఁగూడదా? ఈ పిల్లను పొరుగిండ్లకుఁ బోనీయకపోయినపోనిండు. పొరుగుపిల్లలుకూడ మీయింటికి వచ్చి యీమెతో నాడుకొనుచుండఁగ

“మీరిచ్చట నాడుకొనఁగూడదు; మీయిండ్లకు మీరుపోండ”ని బెదరించినారఁట! యెందుచేత?

రామ—ఈపిల్లలు రాకున్నయెడల వారితోఁ జేయుకాలక్షేపము నాతోఁ జేయునేమో యని దేవులాటచేత నట్లు చేసితిని.

ముకుం—అయ్యయ్యో! ఆమె మీతో సీతమ్మవారియాట నాడునా? చిట్టిచిట్టిమిరియాలాడునా? చిప్పిచిప్పిగోళ్లాడునా?

రామ—నాదిక్కుమాలినబ్రదుకునకుఁ జిప్పిచిప్పిగోళ్లయాటవలెఁ గెందులకు? ఈఆకుమీఁద బయలుదేరినతామరపైఁ దనచిట్టిచిట్టి గోళ్లతో గుల్లగ గోకి రవ్వంతతులసియాకు దానిమీఁద రాయరాదా? అట్లుచేసిన నాప్రాణము లేచివచ్చునే! నాప్రాణము లేచిపోవలయునని తనకున్నప్పుడు—

ముకుం—అటు లామె కుండుట యాశ్చర్యముకాదు. ఉండఁదగినదే! ఆమె యిచ్చటకు వచ్చినతరువాత మీరెన్ని తెలివితక్కువపనులఁ జేసి యామెచిత్తమున కసంతుష్టిని కలుగఁజేయలేదు! ఇంటి చుట్టుగోడ లన్ని యెత్తు చేయించినారా?

రామ—వలదా? కుట్టది. తంగేడుచెట్టుపూఁతలాగున నొడలినిండ నగలు! నాయనా, జాగ్రత్తగ నుండవలదా?

ముకుం—నాకడ దొంగతన మొకటియా? ఏల యెత్తు చేయించితిరో నే నెఱుఁగనా? ఊరివారంద ఱెఱుఁగరా? ఆమెమాత్ర మెఱుఁగదా? ఎఱిఁగియుండి మిమ్ముఁగూర్చి యేమనుకొనునో కాసంత యాలోచించినారా? ఆమెయందు విశ్వాసము లేనట్లుమీకు స్పష్టమా? మీయందు సమర్థత లేనట్లామెకు స్పష్టమా? ఈ రెం డూరివారికి స్పష్టమా? ఆమెకు దుర్బుద్ధిపుట్టఁదగిన దని మీకు స్పష్టమా? అట్టిదుర్బుద్ధి పుట్టఁదగినదనుదుర్బుద్ధి మీకు పుట్టి

నట్లామెకు స్పష్టమా? ఈరెండు నీచుట్టుగ్రామములలో తిరుగుబోతుల కందఱకు స్పష్టమా? తాతగారూ! తూములో లిద్దె కొట్టఁగలరు గాని మనసులోనితొఱట కేమి కొట్టఁగలరు? తలుపులకు రెండుగడియలు వేయఁగలరు గాని తలఁపుల కేమి వేయింపఁగలరు? దొడ్డిదారికిఁ గంపఁ గొట్టింపఁగలరు గాని తప్పుదారి కేమి కొట్టింపఁగలరు? గదికిఁదాళము వేయఁగలరు గాని మది కేమి వేయఁగలరు? ఇట్టి నిరుపయోగపు నిర్భాగ్యపుఁబనులు చేయుచున్నప్పు డామె కసహ్యము కలుగదా? మీమును మనమరాలు కాఁదగినదానిని తగుదునమ్మ యని మనుమాడితిరి. ఇది లోకాసహ్యమైనపని. అంతటితో నూరకుండక—

రామ—ఆఁ! ఆఁగు! ఊరకుండక—ఊరకుండక—దానియిష్టమైనదారిని దానిని బోనిమ్మని నీయభిప్రాయమా? అటులైన మగఁడు మాదిగముండకొడుకను నేనెందులకు? మాతామహార్జితమైన మాన్య మమ్మక మెందులకు? ఊఁ. అది యేపాటపాడిన నాపాటకు వెనుక నే నుపాంగము పట్టవలసినదే? అది యాడిన తెయితక్కల కెల్లఁ దాళపుహంగు చేయవలసినదే? ఊఁ. దానియిష్టమా? విస్తళ్లుపాఱవేయుటకుఁ బోయి దొడ్డితలుపుఁ దీసి తొంగిచూచుచుండఁగ దారి మూయింపక నానోరు మూయించుకొనుమందువా? కిటికితలుపులు పనిలేక తీసికొనియుండఁగ తలుపులు వేయింపక లెంపలు వేయించుకొనుమందువా? ఇన్ని చేసిన నూరకుండక గోడకన్నములనుండి నిక్కిచూచుచుండఁగఁ గన్నములు పూడ్పింపఁక కన్నులు పూడ్పించుకొనుమందువా? మంచిబుద్ధిమంతుఁడవు.

ముకుం—అయ్యయ్యో! నాయభిప్రాయ మేమో మీకు బోధము కాలేదు.

రామ—కాకపోవుట యేల? కావలసినంత బోధమైనది. "ఓకోరమీసాల క్రోఁతులారా! ఓవంకచూపుల కొంకనక్కలారా. ఓతాంబూలపుఁబెదవుల దద్దయ్యలారా! ఓకచ్చయీడ్పుల గాడిదలారా! ఓకూనురాగముల కుక్కలారా! రండు! రండు!! ఇదిగో! యీపడుచుపిల్లది—మీయందఱిది. లోకహితార్థమై దీనిని గట్టుకొంటిని. నామగతన మెంతమట్టున కనఁగ—మానాల్గుపుట్ల మాన్యమును నాలుగుజనపనారసంచులలోఁ గట్టి మూఁతులు గట్టిమామామగారిమూతికిఁ గట్టునంతమట్టునకే. దీనికిఁ గట్టినత్రాడు నేను ద్రెంపెదను. మీరు నాత్రాడు స్వేచ్ఛగాఁ ద్రెంపవలయు" నని దర్భాసనపుమడత బుజమున వైచికొనిజయఘంటచిఱుతతో దానిపైని తటుకుతటుకు మని వాయించి లోకమున కెల్లజాటింపవలయు నని నీయభిప్రాయము.

ముకుం—ఆహాహా! ఎంతవిపరీతముగ గ్రహించితిరి? పోనీ! మీయిష్టమెట్లో యట్లే యాచరింపుఁడు.

రామ—అట్లు లాడవలదని నీ కిదివఱ కెన్నిమాఱులు చెప్పలేదు? నాభార్య చక్కనిదే యని సంతలో నెవనితోడనో వాతాపిశాస్త్రిగాఁ డన్నాఁడని విని యతనిబుద్ధి మంచిది కాదని యతనిని వదలుకొంటినిగదా. అనఘమును మాపెద్దన్నగారియాబ్దికమునాఁడు పితృస్థానమున గూర్చుండినభోక్త యగు మారీచశాస్త్రిగాఁడు నే నెదుట ముద్దులాగున నుండఁగనే "అమ్మాయీ! కొంచెము గోమయము తీసికొనిర" మ్మని నాభార్యతో ననుసరికేఁ దటాలునఁ బరుగెత్తి తీసికొనివచ్చినది. కాలము గడచినవాఁడను దూరదృష్టి గలవాఁడను గావున "నోహో! వానికి దీనికి నేదో పాతాళహోమతంత్రము జరుగుచున్నది. లేకపోవునెడల వానిమాటయందు దీని కింతయాదరణ మెందుల"కని యీ

హించుకొని యనవలసిననాలుగుమాటలు మొగముమీఁదనే వెంటనే జాడించి యాతని నింటికి రాకుండఁ జేసితినిగదా!

ముకుం—ఇది లోకమంతయు వ్యాప్తమైనయంశమే కాని ఉపమాక శాస్త్రులె న్నెందులకు నిర్దాక్షిణ్యముగఁ బొమ్మనినారు?

రామ—దానికి మఱింత పెద్దపుట్టిమున్కయైన కారణ మున్నది.

ముకుం—నేను వినఁదగునా?

రామ—కాకు నీయొద్ద రహస్య మున్నదా? ఒకనాఁటిరాత్రి యాది క్కుమాలినశాస్త్రిగాఁడు నాయింటికి వచ్చి నాభార్యను జూచి ముసిముసినవ్వులు నవ్వ నారంభింపఁగా—

ముకుం—ఆఁ! నిజమేనా?

రామ—బాబూ! ఇంతవఱకు జరిగినమాట నిజమేనోయి బాబూ!

ముకుం—ఆతఁ డట్లు నవ్వఁగ మీరేమి చేసితిరి?

రామ—"మొఱ్ఱో! బాబయ్యో! ఓసి కామీ! ఓరి పేరిగా!" యనుచు నిల్లెగిరిపోవ వలవల నేడ్చితిని.

ముకుం—అప్పటి కెంతరాత్రి యయినది?

రామ—మూఁడవజాము నడుచుచున్నది కాఁబోలు!

ముకుం—దీపాలుపెట్టకుండనే తలుపులు గడియలు వేయుచుందురు కద! అంత రాత్రివేళ నాతఁ డెట్లింటిలోనికి వచ్చినాఁడు?

రామ—కలలో వచ్చినగాడిదెకొడుకునకు గడియ లాగునా నాయనా?

ముకుం—ఓస్. చిట్టచివర కిది స్వప్న మఁటయ్యా!

రామ—స్వప్నమైన నేల కావలయు నని నేనేడ్చుచుండఁగ సత్య మేల కాక పోవలయు నని నీ వేడ్చుచుంటివా? తెల్లవారగనే లేచి యాదుష్టనైజము గలవానిని—

ముకుం—మీదుష్టనైజముచే మీకు స్వప్నము కలిగినదా? ఆతనిదుష్ట నైజముచేఁ గలిగినదా?

రామ—ఎట్లుకలిగినను రాత్రివేళ దొంగపోటున నింటిలో దూరి నాభార్యతో నవ్వులాట మరగినవాఁ డెన్నఁటికైన నాకొంపఁ దీయక మానఁ డని నిశ్చయపఱచుకొని యాతనిని నాయనా! నీ వీపాటికి దూరముగ నుండుము మని వదల్చుకొంటిని. ఎటువచ్చిన నున్నవాఁడవు. నీ పెక్కుఁడవు. నీవు మాభార్యాభర్తలను తల్లిదండ్రులుగఁ జూచుకొందు నని గాయత్రితో బ్రమాణము చేయుటచేత నీవు మిగిలితివి—ఉఁ. ఏమి మాట లాడవు? నాకొంప తీసి యాప్రమాణము త్రిప్పుకో లేదుగద—అట్లు ప్రమాణము చేసితివా లేదా? ఇప్పుడు తిరుగ యజ్ఞోపవీతమును స్పృశించి గాయత్రితోఁ బ్రమాణము చేయుము.

ముకుం—ఇప్పుడు ప్రమాణ మేమని?

రామ—ఆమె నీకుఁ దల్లియని—నేను దండ్రిని గాకపోయినను బాధలేదు—ఆమె నీకు—దల్లి యని నీవు ప్రయాణము వెనుక చేసిన ట్లిప్పుడు తిరిగి ప్రయాణము చేయక తప్పదు.

ముకుం—ప్రమాణమునకు మఱియొకప్రమాణమా? అట్టిచో నాప్రమాణములకుమీఁదనికిమాలినమాటల కవధి యెన్నటికి?

రామ—నాయనా! ఈయొక్కసారి చేయవూయి! ఇఁకముందెన్నఁడైన నిన్నుఁ దిరిగి యొట్టుపెట్టుకొను మనుచెడలఁ గట్టుచెప్పులజోడు తీసికొని కొట్టు!

ముకుం—అంతమాట యెందులకు? శాస్త్రులుగారు! శాంతింపుఁడు.

రామ—అయ్యయ్యో! నీకుఁగూడ నందఱకుఁబుట్టినపోగాలమే పుట్టినది కాఁబోలు! నీకాళ్లు పట్టుకొందు నట్టిప్రమాణము—బాబూ! బాబూ! చేయుము. నాయనా! నావంకఁ దేరిపాఱఁజూడు!

ముకుం—ఏల?

రామ—ఆమెను నీవు మాతృభావముతో—భావ మన నేల?—నీ మాతగఁ జూచుకొందు నని నీవు ప్రమాణము చేసినప్పుడు నేను నీ కేమి యిచ్చితిని?

ముకుం—అయిదువందలమాడలు ఋణ మిచ్చితిరి. ఈఋణమునకు నా ప్రమాణమునకు సంబంధ మేమున్నది?

రామ—నీ వాలాగనుకొనుచుంటివేమోగాని నీవట్టి ఘోరప్రమాణము చేసినందులకే నీకువడ్డి లేకుండ ఋణ మిచ్చితిని.

ముకుం—ఆలాగా!

రామ—ఆలాగే. నాలుగువే లిచ్చి యీమెను భార్యగాఁ దెచ్చుకొని నట్లే యయిదువంద లిచ్చి నిన్నుఁ బెద్దకొడుకుగా నప్పు దెచ్చుకొంటెని?

ముకుం—మీవరుస యొంతమాత్రము బాగుగ నున్నది కాదు. మీాగతి యేమగునోయని నాకు భయముగా నున్నది. మీరు నాకు ఋణ మిచ్చినందువలన నేనట్టిప్రమాణము చేయలేదు. మీరట్లనుట తప్పు. మీరు మాతండ్రిగారికి గురువు లగుటచేత మీయెడలఁ గలభక్తిచే—

రామ—ఔను. నీతండ్రి నాశిష్యుఁ డగుటచేత నాభార్య నీతండ్రికిఁ దల్లి యగును. నీకామెపితామహియగును. తల్లికంటెకొంచెము దూరపువావి. ఉఁ.—

ముకుం—అసందర్భపుమాటలుమాత్ర మాడకుఁడు. నావలన మీకుఁ గాని మీకుటుంబమునకుఁ గాని యెన్నఁడు ద్రోహము జరుగ దని నిశ్చయముగ నమ్ముఁడు. పెండ్లి సామాన్యముగ నాహ్లాద మయియుండ మీకాప త్తయినది. ఇప్పుడేధైర్యస్థైర్యములు

చెడకుండ నప్రతిష్ఠయుఁ బాలు గాకుండ బహు జాగరూకతగ మెలఁగవలయును.

రామ—నాయనా! ఇవి చేతులు కావు—కాళ్లనుకో (చేతులుపట్టుకొనును) నాకుభవత్కర్ణధారుఁడవు నీవు చెప్పినట్లు చేసెదను. ఉఁ—నన్ను నీవు దిద్ది నాభార్యను నేను దిద్దుకొనునట్లు చేయుము.

ముకుం—నీవు నిరాకరించిన నీహితు లందఱును నిర్దోషులు. ఒక్కభార్యకొఱ కింతఱతో శత్రుత్వము తగదు. కావున వారి నవసరము వెంబడిని స్వీకరింపుము!

రామ—నీయమ్మకడుపు చల్లగ నుండవలయును. వారు నిర్దోషు లని నీవు నిశ్చయముగఁ జెప్పఁగలవుకద! ఉఁ.

ముకుం—తిరిగి ప్రమాణము చేయు మనఁ దలఁచుచున్నారే!

రామ—అబ్బే! ప్రమాణ మెందులకుఁ గాని యట్టినిశ్చయజ్ఞానమే కావలసినది. అది నీకుండినప్పుడు నాకుఁగూడ నున్నట్లే. చూడు. వారిక ముందుఁగూడ నిర్దోషులుగా నుండవలయు నన్నమాట—అందులోనే యున్నది చిక్కు.

ముకుం—అభ్యంతర మేమి? ఉండనే యుందురు.

రామ—భవిష్యద్గాథ యూహ్యము. అందఱు నీవంటి శ్రీశుకు లని నీ వెఱ్ఱి. కావున నెవ్వరితోడను మనకు సఖ్యము వలదు. "ఒక్కభార్యకొఱ కిందఱతో శత్రుత్వ మేల" యని యంటివి. మిత్రగణ మింటిలో నాకెంతయున్నఁ బ్రక్కలోనొక్కభార్యవంటి దగునే? నూర్గురుమిత్రులనుద్దు లొక్కభార్యముద్దు. వేవురుహితులర్పించుపువ్వు లొకసతిముసిముసినవ్వు. లక్షచెలికాండ్రప్రాపు లొక్క చెలిచల్లనిచూపు. కోటిసఖులసేవారంభ మొక్కసఖిపరిరంభము. నాయనా! మొదలు కాలము మంచిది కాదు. గ్ర

హచారరీతిచే నాదినములు మించిపోవు. దానికి తపోవనము దినదినమునకు బింకమైనపురి యెక్కుచున్నది. చూడు నాయనా! మనలో మనమాట. ఈకుండలాలవారు, బిళ్లకచ్చలవారు, ప్రాతస్స్నానాలవారు, స్వయంపాకనియమములవారు, ఉః—వీరు తఱచుగా—వలను దొరకునఁకి వట్టిచిత్రకార్తెకుక్కలు సుమా!

ముకుం—హరిహరీ! విశ్వాసఘాతుక మగునమాయచే నెంతమాటాడినారు! అసందర్భముగ మాటలాడవల దని చెప్పలేదా? నేను చెప్పినట్లు విందు నని మీరనుటయే కాని—

రామ—నాయనా! ఇరుగుపొరుగుపడుచుశాస్త్రులవారు మనయింటికి వచ్చుటకు నేనంగీకరింపను. ఇది తప్ప మఱి యేదైనఁ జెప్పుము. వినుటకు సిద్ధముగానున్నాను.

ముకుం—మీభార్య మనోవాక్కాయకర్మములచేతను యోగ్యురాలు.

రామ—నాయనా! నాయనా! నీనోటినిండ వరహాలు పోయఁదగినది. చల్లనిమాట చెప్పితివి. నా కంతకంటె కావలసినది లేదు. నాయనా! రామశాస్త్రులగారిభార్య—ఉః. ఘనపాఠి రామశాస్త్రులగారికాంత—ఉః—భూలోకైకవిద్వాంసుఁ డైనపట్టిశాస్త్రులగారికోడలు—ఉః—మాకుట్టిపేరిగానిసవతితల్లి—ఉః— ఇదిగో—ఇట్టి దఁట—యని యొకనిచేత ప్రేలు మడపించుకొనకుండ నా తనువు మడఁగిపోయినఁ జాలును.

ముకుం—ఆమె యోగ్యురా లని నిశ్చయముగ మీరు నమ్ముఁడు.

రామ—నిలువఁబడవలయును! నిలువఁబడవలయును. దాని యోగ్యత, నాయదృష్టము కూడను. నిలువఁబడ నీయరు. నిలువఁబడ నీయరు!

ముకుం—ఇఁక నామాట తలపెట్టకుఁడు.

రామ—నేను తలపెట్టకపోయిన నూరివారలే మానుదురా? అన్నిగో డవ లన్యులకే కావలయును. నాభార్యగదా! నేను నాకొంటికే తెచ్చుకొంటినిగదా! ఊఁ—తమకేమి జోక్యము? ఊఁ—"తాత గారూ! క్రొత్తకాయలో పొడు మింకా పెట్టుట లేదు కాఁబో లు" నని యొకఁడు, "శాస్త్రిలగారూ! మీలోపలి పంచాంగము ను నన్నొకసారి చూడనీయరా" యని మఱియొకఁడు, "ఘనపా ఠిగారూ! మీమామగా రిచ్చిన బంగారపుచుట్టు నెప్పుడు పెట్టు కొనినట్లే కనఁబడదు; దాని నూరక లోనఁ బెట్టి మూసిపెట్టు టకే యాయన యిచ్చిరనుకొంటిరా" యని మఱియొకఁడు నీవిధ ముగ నీవేళయావేళ యనక పొరుగువా రందఱు వచ్చి తాఁకో కమాట యనుచుండఁగ నోరుమూసికొని యుండఁదలఁచినదా నికైన బుద్ధి లేఁగక మానునా? ఉదయము మొదలు సాయం కాలమువఱకు నెప్పుడో తప్ప యీగుమ్మమున కడ్డముగఁ గఱ్ఱ చేతఁ బుచ్చుకొని కూర్చుండి చూచుచున్నాను గదా! ఈదారి ని బోవుప్రతిజనుఁడును నాయింటివైపు నట్టె చూడకుండఁ బో వనివాఁడు లేఁడుకదా! చూచియూరకుండు ననుకొంటివా? ఊఁహుఁ. ఒకయుగిలింతయో, యొకసకిలింతయో, కోరచూపో, తలయూఁపో—దగ్గురోగమో, కూనురాగమో కనఁబఱపనివాఁ డొక్కఁడు లేఁడుగదా! ఇట్టిహావభావవిలాసప్రకటనమిచ్చుట జా తివయోవివక్ష లేకుండ జరుగుచున్నది. ఈదిక్కుమాలినరవ్వ ట్టు. నింద. హేళనము. అప్రతిష్ఠ యల్లరియు నొక్కనాతలనే పుట్టెనా? లేక వల్లకాటిచేరువలో పెండ్లిపీట లెక్కినప్రతిమూ ఢునకీకర్మము తప్పదా? ఇట్టివా రందఱకీలాగున నుండిన బ్ర దుకు లుండునా? ఒక్క నాకర్మమే యిట్లు కాలినది. నన్ను దానితోఁ గాపురము చేయనీయరు. బాబూ! చేయనీయరు.

ముకుం—వారు చేయనీయక పోవుట గాదు. చేతగాక మీకాప్రకము మీరే చెడఁగొట్టుకొనుచున్నారు. బుద్ధిలేక మీభార్యను మీరే చెఱుపుకొనుచున్నారు.

రామ—నాభార్యను నేను చెఱుపుకొనుట యెట్లు? ఎన్నఁటికైన నంతవాంఛ్రమై యది నేను నేకమగు మహాదృష్టము నాపార్థివలింగ పూజామాహాత్మ్యమున సిద్ధించు నెడల నేను నాభార్యను జెఱుపినవాఁడ నగుదునా? అగ్నిసాక్షిగఁ బెండ్లాడినవాఁతో నది యుండుట దానికి వ్యభిచార మగునా?

ముకుం—మీ రిట్టిమనస్థితిలో నుండి యామెను నిర్బంధించినకొలఁది యామెమనస్సు చెడి తుదకు వ్యభిచరింపక మానదు. చెడుతిరుగుడు లనువ్యాపారమే యెఱుఁగనియామెస్వచ్ఛమైనమనస్సులో నట్టిదుర్వ్యాపారమును మీరు కలుగఁజేయుచున్నారు.

గీ. గురుఁడు చెఱుపనిదే శిష్యుఁ ♦ డరుఁడు చెడఁడు
పిత దురితుఁ జేయకుండఁగ ♦ సుతుఁడు చెడఁడు.
ప్రభుఁడు పాడుపఱుపకుండఁ ♦ బ్రజలు చెడరు
మగఁడు ముప్పకుండఁగ సతి ♦ మరుగ దొరుని.

రామ—ఓరి నీతలతిక్క కాలిపోను! ఇట్లు బుద్ధిపూర్వకముగాఁ జెడఁగొట్టుకొనువాఁ డెవఁడైన నుండునా?

ముకుం—మీరు లేరా!

గీ. పంజరశుకాంగనకె పర్వ ♦ వార బుద్ధి
మూఁతకనులకె చూచుసం ♦ ప్రీతిఘనము
పథ్యవస్త్వాశి కమితచా ♦ పల్యగుణము
వలదనినదానినే చేయు ♦ వాంఛ మదికి.

ఇదిగాక ప్రజలకు,

గీ. ఆకుచాటు పుష్పమె ప్రియంప ♦ నధికబుద్ధి
పినఁదగనిదానినే విన ♦ మనసు ఘనము
మూఁతబడుదానినే చూచు ♦ బుద్ధి హెచ్చు
వలదనినదానినె మిగులఁ ♦ దలఁప బుద్ధి.

గీ. సతిని నమ్మకయుండుట ♦ చాల తప్పు
నమ్మకుండఁ బాధించు టం ♦ తకును తప్పు
సతిని నమ్మకపాడైన ♦ పతియె కాని
సతిని మది నమ్మి పాడైన ♦ పతియె లేఁడు.

సీ. యౌవనంబునఁ జెట్టపెట్ట ♦ లాడువాని
ఘనతయును లేదు; వార్ధకా ♦ క్రాంత జనుని
యప్రయోజకతయును లే ♦ దంద ఱొక్క
లీల నచ్చటఁ బండ్లిగి ♦ లించువారె.

గీ. కాని, యౌవనయుక్తుఁడు ♦ కాంత నెపుడు
నమ్మి నమ్మించి నిశ్చలా ♦ నంద మొందు
తన్ను సతిని నమ్మక వెఱ్ఱి ♦ దారు లరిగి
ముదిజముఁడు సతి నితరుల ♦ కదుకువెట్టు.

గీ. సృష్టిలోపల మగవాని ♦ చిత్తశుద్ధి
సౌఖ్యముల కీశ్వరుం డిచ్చు ♦ సతిని, పనిని
గట్టకొని అంకులాండిని ♦ గాఁగఁ జేయు
వృద్ధుకంటెను జండాలుఁ ♦ డింక నెవఁడు?

రామ—ఈదిక్కుమాలినసీతిబోధనము నా కెందులకు? ఇదిగో! ఈరీతి
గా నీవు చేయవలసిన దని నాకు నీవు చెప్పరాదా?

ముకుం—ఆమెయందలి యవిశ్వాసమును మనఃపూర్వకముగ వదలుకొని యామెతో నిష్టముగ నవ్వుచు మాటలాడి, యామెను చిత్తశుద్ధిగఁ బ్రేమించి యామెయనురాగమున కాస్పదమునై సుఖియింపుము.

రామ—ఇన్ని చెప్పితివి గదా! ఆలాగే! నీయెదుటనే నీవు చెప్పినట్లెంత బాగుగ లాలించెదనో యొక్కనిముషములో నెంతవశంవదురాలుగఁ జేసెదనో చూడు! అవిశ్వాసముచేత నింత యేడ్చుచున్నాను గాని యది వదలినవెంటనే యొక్కచిటికలో—

ముకుం—ఒక్కచిటిక యేమిటి? ఇదే లోకాతీతమైన వెఱ్ఱి. ఇన్నివిధములచేత మనసు పాడైయుండునామె, నొక్కనిముసలో స్వాధీనఁ జేయుదు నందు రేల?

రామ—ఎనుబది రెండువన్నాల వేదము క్రిందినుండి పైకిఁ, బైనుండి క్రిందికి స్వాధీనము చేసినముండకొడుకను నీవు చెప్పినచచ్చుమూఁడుముక్క లభిప్రాయము స్వాధీనముచేయలే నందు వేల? "అవిశ్వాసము వదలి యిష్టముగ నవ్వుచు మాటలాడి చిత్తశుద్ధిగఁ బ్రేమించి ప్రేమింపఁబడవలయును." ఇంతే కాదా? పడుచువాండ్రము పడుచువాండ్ర మని పైపైడంబాచారములతోఁ దిరుగవలసినదే కాని పట్టుమని పంతముతోఁ జూడఁగ పండ్లూడిన నామాత్రపుపస, పటిమ వారి కెక్కడిది? మీసాలెంతకాల ముండును? గిరజా లెంతకాల ముండును? ఉఁ—కచ్చలు వ్రేలాడనైచి గాడిదెలలాగున నూరువెంటఁ దిరిగినంతతోడనే యప్పుడే పడుచువాఁడైనాఁడా? ఉఁ—పిక్కబల మక్కఱలేదు? కస్తూరియత్తరువు వ్రాసినఖండువా వల్లెవాటుగ వేసినంత మాత్రమునఁ బోటుబంటయిపోయినాఁడా? ఉఁ—పిండపుష్టి యక్కఱలేదూ? పైపైమెఱుంగులతో మన కేమిపని యున్నది.

బోసినోరైన పుట్టుమునుక యేమున్నది? యథార్థముగఁ జూచిన మొదలఁ బ్రాహ్మనోటిలోనా? యుండవలసినది? మనసులో—పలికెడుపలుకులలోనా యుండవలసినది? పనులలో—ఉఁ—

ముకుం—తాతగారూ! ఎందులకీయసందర్భప్రధోరణి?

రామ—నాధోరణితోఁ బనిలేదని నే నెఱింగియుండకపోలేదు. అయిన నిప్పుడెందులకు? నాభార్య నిట్లుపిలిపించెదను. కామమ్మతల్లీ! కామమ్మతల్లీ!

ముకుం—ఇప్పు డామెయెందులకు?

రామ—కామమ్మా! కామీ! కామిముండా! నీయిల్లు వల్లకాడుగాను పలుకవేమి? లోపలనన్నియు సరిగానున్నవికద!

(కామమ్మ ప్రవేశించును.)

కామ—సరిగాఁగాదు. నాశ్రాద్ధముగా నున్నవి.

రామ—అయ్యో! అయ్యో! ఏమి? ఉఁ—ఏమి? ఉఁ—మాయమ్మ లోపలనేయున్నదికద! ఉఁ—మాటలాడవేమి? ఉఁ—బోషాణముగోడసందునఁ గూరుచుండఁ బెట్టివచ్చితిని. ఎదుటఁ బేరిగాని గాపుంచితిని. అది యక్కడనేయున్నదికద!

కామ—సందులోనున్న నాకేమి? గొందిలోనున్న నాకేమి? నాకాలికిఁ దోడా? చేతికిఁదోడా? తెల్లవారుకడ సోదికిఁబోయి యిప్పుడింటికి వచ్చునరికి యెక్కడదక్కడయే. ఊడుపులేదు. పేడనీళ్లు లేవు. అలుకులేదు. ముగ్గులేదు. శుక్రవారపుఁబొద్దుకూడను గడపలకుఁ బసపులేదు; కుంకుమలేదు. ఆవిడదొరసానిగారయ్యెను. నేను దాసిముండనైతిని. రాచినదేరాచి, దిద్దినదేదిద్ది, పెట్టినదేపెట్టి, తోమినదేతోమి, దువ్వినదేదువ్వి తీసినదేతీసి ఊదినదేయూది, దులిపినదేదులిపి, లాగినదేలాగి, యెంతసేపు తన సింగారముతోడనే సరిపోయెను.

రామ—(కోపముతో) ఎవనికోసరము?—ఏ-ఏ-ఏ-నానోటివెంట మంచి మాటలురావు. ఏముండకొడుకు కోసరమీసింగారమని యడుగ లేకపోయినావా?

ముకుం—(అప) తాతగారు! వెఱ్ఱిపడుచున్నారు. పడుచుపిల్లలకుసింగారించుట కొనుట స్వభావము. ఒకనికొఱకు కాదు.

కామ—నడవలో పేడనీళ్లు లేనప్పుడు తన పైటకొంగునఁ బన్నీరెందులకు? రాత్రియొగిలాకులుపంచపాళిలో పడియుండఁగఁ దనపాపటమీఁద నిప్పాకుతములపాకెందులకు? నిన్నటిపొయ్యిమీఁద కాసంతగోమయముతో నలుకు లేదుకాని యిప్పుడీగట్టిపిండితోఁ దనమొగమున నలుగెందులకు? ఎంతసేపు నటు చూచుకొనను—ఇటుచూచుకొనను—గబుకు మనను—గుబుకు మనను—గల్లుమనను జల్లు మనను—మూతి విఱువను—ముక్కు విఱువను—తళుకుమనను—కులుకు మనను—అట్టెయనను—ఇట్టె యననేకాని పనియా పాటయా!—వంటయా పెంటయా—ప్రత్తియా వత్తియా! యేమున్నది?

ముకుం—(అప) తాతగారూ! తొందరపడవలదు. క్రమక్రమముగనన్నిపనులామెయే చేయఁగలదు. ఈమెవెఱ్ఱిధోరణిని మఱపించుటకు సోదిసంగతి నడుగుఁడు!

రామ—కామేశ్వరమ్మతల్లీ! నీపుణ్యమా యని యింతగంజి ద్రాగుచున్నాము. ఎన్నిజన్మములకైనను నీఋణము తీర్చుకోలేము. కానిచూడు! సోదిలో నేమివచ్చినది.

కామ—ఏమి వచ్చినది—ఏడుపువచ్చినది. ఆవిడెపేరు తలఁచుకొనిధూపంవేసినాను. వేయగనే నన్ను మఱచిపోయితివా! నన్నుమఱచిపోయితివా నేను నీమెడలో పచ్చపోగుగట్టినవాఁడను కానా?

నేను నీబుగ్గను గాటుకచుక్కపెట్టినవాఁడనుగానా? నేను నీసందిటిలో సరసములాడినవాఁడనుగానా?" యని—

రామ—ఆ. ఆ. అదేమి? ఇక్కడకు రామశాస్త్రిగొంతుకమాలముండకూడా కోసినదా? చాలు!

కామ—అపశకునపుమాట ముందుగానే వచ్చినదని యసహ్యమై చక్కవచ్చితిని.

రామ—మంచిపనిచేసితివి కాని మీయమ్మనొక్కసారి యిటుతీసికొనివచ్చెదవా?

కామ—అలాగే—

(నిష్క్రమించును.)

ముకుం—ఛాందసపుధోరణికట్టిపెట్టి—

రామ—ఇఁకనాకుఁ జెప్పనక్కఱలేదు. నీవూరకచూచుచుండుము.

(కాంతమ్మ ప్రవేశించును)

రామ—వచ్చితివా! అటుకూరుచుండుము. (అప, ముకుందశాస్త్రితో)

గౌరవముగ ననురాగయుక్తముగ నమ్రతకలిగి యున్నట్లుగ మాటలాడితినిగద!

ముకుం—ఆ.

రామ—కామమ్మ వచ్చినదికాదేమి?

కాంత—ఆమెరానన్నది. అబ్బాయిని నేనిచ్చటకురమ్మనవచ్చునా?

రామ—(అప) చూచితివాదీనినంగనాచితనము! ఉఁ. దీనికుట్టుమాటలనేర్పు. ఉఁ. దీనిచలిగుడ్డలగొంతుకోఁతదనము. 'అబ్బాయిని నేను రమ్మనవచ్చునా?' యని నన్నడిగినది. కామిసోదికిఁబోయి నప్పుడు పేరిగానినిదానిపైఁగాపుంచితినిగాదా? అందులకీయెత్తిపొడుపు. ఉఁ. ఈగసిగ్రవేటు. ఉఁ. ఈబాకుపోటు. మొద్దు!

లాగున నేనిచ్చట నుంటినిగదా! ఊ. నీవుంటివిగదా! తలుపు వేసియేయున్నదిగదా? ఊఁ. ఇప్పుడు తన్నెవరెత్తుకొనిపోదురని పేరిగానిని రమ్మననా యనిసానాయి యెుక్కలాడినది? ఊఁ. నీవెఱుఁగవు. ఇది మిగులజాణ. మంచిగడుసుబుఱ్ఱ.

ముకుం—(అప.) ఎందుల కింతదుర్భ్రమ మొందుదువయ్యా! అది యామెయభిప్రాయమే కాదయ్యా! అదేయభిప్రాయమైనప్పటికినామెకున్నయాత్మగౌరవమునుగూర్చి సంతోషింపఁదగునయ్యా!

రామ—(అప). మగనినిబుద్ధిహీనునిగ నిర్భాగ్యునిగఁ జూచుటకుఁబనికివచ్చినయాత్మగౌరవము గలభార్య—ఊఁ.

ముకు—(అప) ఇకవెఱ్ఱిమాటలాడకుఁడు. ఆమెతో ననురాగయుక్తముగమాటలాడుఁడు.

రామ—(లేచి) ఓసి నాయిల్లాలా! ఓసినాపెండ్లామా! నాప్రక్కలోని పంచదారబొమ్మా! నాయింటిలో బంగారుకొమ్మా! నాకుముందుపుట్టఁబిల్లలకు తల్లీ! బూరుగుచెట్టును జుట్టుకొనినకల్పవల్లీ! నాస్ఫటికాలపేటా! నాపొడుముకాయబిరడమీఁదిచిలుకా! నాకప్పుకొనుబొంతా! నావెన్నముప్పమా!

ముకు—(అప) అయ్యయ్యో! ఈపనికిమాలిన ధోరణియెక్కడినుండివచ్చినది?

రామ—(అప) రంగుగ మెత్తగఁ దియ్యగ మాటలాడుచున్నప్పుడూరక లబలబల్లాడెదవేల? ఊరకుండుము. (భార్యతోఁ బ్రకాశముగ) నాపొగచుట్టా! నాపాలముంజా! నాకొండనాలుకా! రావే! రావే! నాసందిటిలోనికి రావే! నాబొజ్జమీఁద నీరాగిడితలకాయ బెట్టవే నాకడుపులో దూరవే! నానోటిలోఁ గరిగిపోవే!

ముకుం—(అప) అయ్యయ్యో! ఇఁకఁజాలింపవయ్యా!

రామ—(అప) ప్రీతియుక్తముగ మాటలాడుచుండ నీవట్లు బెకబెకలాడెదవేల?

కాంత—నాథా! నాకు సెలవిప్పించునెడల లోనికిఁబోదును.

ముకుం—(అప) మీయువాహ్యసంభాషణమువిని సిగ్గుచేత నేనే చచ్చుచున్నాను. మీతోఁజెప్పకుండ నావలకుఁ బారిపోవబుద్ధిపుట్టుచున్నది. అట్టిచో ముక్కుపచ్చలారని చిన్నదయ్యును నాయెదుట మీరిట్లుచేయుచున్న యలౌకికపు వెఱ్ఱిచర్యకామెలోన సిగ్గుచేఁ బరితపించుచున్నదయ్యును; మీతోఁజెప్పకుండలోనికిఁ బోయిన మీరేమనుకొందురో మీయెడలఁజూపవలసిన విధేయతకేమిలోపముకల్గునోయనుభయముచేతలోనికిఁ బోవుట కామెసెలవడిగినప్పుడామెయెట్టి గౌరవవతియోయాలోచించుకొనక యామెయెడల నగౌరవసంభాషణముచేయుటగాని యగౌరవాభిప్రాయము నొందుటగాని బొత్తుగమీకుఁదగదు.

రామ—దానియెడల నాకెట్టిగౌరవమున్నదో నీవేయిప్పుడువిందువుగాక! (ప్రకాశముగ భార్యతో) నాదక్షిణావర్తశంఖమా! నాయేకముఖరుద్రాక్షా! నాపట్టుగోముఖమా! నాసాలగ్రామసంపుటమా! నీయెడలనాకెట్టిగౌరవమున్నదో నీవెఱుఁగవు—నీవునాప్రాణముకంటె నధికమధురవు. నీబాల్యలక్షణములనుగాంచి నీయందపోహమొందితిని. అట్టియవిశ్వాసము నీత్రుటియందుఁ ద్రికరణశుద్ధిగ వదలుకొంటిని. నీయందునాకుఁ బూర్ణవిశ్వాస మిప్పుడేయంకురించినది. నీవునాకేభార్యవు. పరులకుసోదరివి. నీయెడలఁ దప్పొనర్చినందులకిదిగో లెంపలుగొట్టుకొనుచున్నాను (అట్లుచేయుచు)

కాంత—నాథా! నాథా! అట్లుచేయుటతగునా? నేను మీపరిచారికను గానా!

రామ—కావు. ఈనిముసమునుండి నానెత్తి మీఁది దేవతవు. హీంహీంహీంహీ! తీపిలోఁతీపివి. హీంహీంహీంహీ! సుధలోఁసుధవు. హీంహీంహీంహీ! నా ప్రాణములోఁ బ్రాణమవు. హీంహీంహీంహీ! నాల నేనవు. హీ హీంహీం!

ముకుం—(అవ.) ఈసకిలింపు లేమిటినా శ్రాద్ధము!

రామ—(అవ) "ఇష్టముగ నవ్వుచు మాట లాడి" యని నీవన లేదా? (ప్రకాశముగ) భార్యతో ఇటు రా! ఇటురా! హీంహీంహీంహీ. సిగ్గు పడకు. ముకుందశాస్త్రి మనకు పుత్రుడు. హీంహీంహీంహీ! ఇప్పు డేయిట్లు సిగ్గుపడెద వేల? రేపు యజ్ఞశాలలో సహస్రబ్రాహ్మణ సంఘము నెదుట—నాప్రక్కను— నాముద్దులసోమిదేవిగ—హీ హీంహీంహీ! నాబుల్లిసోమిదేవిగ—హీంహీంహీంహీ—

(నేపథ్యమున,) నాన్నగారు! అదేమిటి?

రామ—పేరిగా! రారా! ఇదిగో మీయమ్మ! (పేరయ్య ప్రవేశము) హీంహీంహీంహీ! ఓరి పేరిగా! ఇదిగో పదునాలుగేండ్ల సోమిదమ్మ రా! మూడడుగులన్నర సోమిదమ్మరా! ముదుముద్దుసోమిదమ్మరా! మీయమ్మకుఁ దరవాడిత్రాగుదినములలోనే సోమపానమురా! మీయమ్మయంత యదృష్టవంతురాలు లేదురా! నాయనా! అయి నయింటిలోఁ బడినది. ఉఁ. భాగ్యముల కెక్కడికి భోగ్యముల కెక్కడికి? పదుచదసముల కెక్కడికి! అవిశాశ్వతములా? నాయ నా! మూరుసమర్త్యమైన నాడకుండ మఖశాలలో సోమిదమ్మగాఁ గూరుచుండుమహాదృష్ట మొక్క మీయమ్మకుఁ దక్క—హీ హీంహీంహీ!

కాంత—అబ్బాయీ! రానంటివే! ఇప్పు డింతతొందరగ నేల వచ్చితివి?

పేర—హీ హీ హీ హీయనుధ్వనులు ప్రొయ్యియొద్దకు విశేషముగ వి

నంబడఁగ నాన్నకు చలిజ్వరము వచ్చినదేమో చూడు మని మా యక్క పంపినది.

రామ—చలిజర్వమువచ్చిననరే. సన్నిపాతము వచ్చిననరే. ఇదిగో నా యమృతఘుటిక—నా మృతసంజీవని. ఇంక నాకేమిభయము! పేరిగా! నీవులోనికిఁబోయి నాన్నకుఁజలిలేదు. జ్వరములేదు. మీానవతితల్లితో సరసములాడుచున్నాఁడని కామితోఁజెప్పు. సంతోషించును.

పేర—అలాగేపోయి యిప్పుడేవచ్చెదను. (పోయివచ్చును.)

కాంత—(అప) అబ్బాయీా! నేను నీతోనిదివఱకుఁ జెప్పినమాట మీా నాన్నగారితోఁ జెప్పవా?

పేర—(అప) అలాగే. (ప్రకాశముగ) నాన్నగారూ! మాఅమ్మకు—

రామ—ఏమిటి? మీాఅమ్మకేమిటి? చెప్పు!

ముకుం—అబ్బాయీా! చెప్పు! భయములేదు.

పేర—నాన్నగారూ! మీారుకోపపడకపోవునెడలఁ జెప్పెదను.

ముకుం—చెప్పునాయనా! చెప్పు.

రామ—(అప) ఏదోకొంపమునిఁగినట్లు కనఁబడుచున్నది.

ముకుం—(అప) మునుఁగను లేదు. చావను లేదు. పాపము ఆమెకేదో కావలసియుండి తాను చెప్పుటకు సిగ్గుపడి తనకొడుకుచే నడిగించుచున్నది. పొరుగువాఁడనైన నాకేయీానన్ని వేశముఁ జూడ ముచ్చటలో జాలిగనున్నది. వీానికేమి యంతఃకరణమే లేదేమి? అయ్యయ్యో!

రామ—పేరిగా! చెప్పరా! చెప్పరా!

పేర—కోపపడరుకద!

రామ—పడను! పడను!

పేర—మాఅమ్మకు—నాటకమొకటి కావలయునఁట.

రామ—అయ్యో! అయ్యో! అయ్యో! నాటకమా? నాటకమా? శేష ధర్మములా, వ్రతకల్పములా, ఆరణాలా, గరుడపురాణమా, అయ్యయ్యో! నాటక మెందులకు?

ముకుం—(అప) నాటకమనఁగ నంత బెదరెద రేల? అది యేమి త్రాఁచు పామా? ఉన్మత్తశునకమా? శార్దూలమా? పిశాచమా?

రామ—(అప) ముకుంద శాస్త్రీ! నీకుఁ దెలియదు. నీవూరకుండుము. నాటకమే! యిప్పటినా యవస్థలో—ఉఁ. నాటకమే! నాగొంతుఁ గోయుటకు. నాటకమే! ఉఁ. దిగసన బారి చల్లారు నాస్థితిలో—ఉఁ. ఎగసియెగసి—ఓ! జ్వాలగ మండుచున్న దానిస్థితిలో—అట్టెయట్టె చప్పబడి జారిపోవు నాస్థితిలో తెపతెపలాడు దాని స్థితిలో—నాకు బుగ్గపోటుగ—దానికి ముద్దుగ—ఉఁ. నాకు బల్లెపుపోటుగ—దానికి గిలిగింతగ—ఉఁ. నాకు హస్తఖండనముగ—దానికి గాఁగిలింతగ—నాకేశము పెనగ—దానికిఁ గుడి పెనగ—నాకు దర్భశయ్యగ—దానికిఁ బూలపాన్పుగ—నాటక మొకటికూడనా? చాలుచాలు! నాకు వేవేయుల్లి పాషాణము దినవక్కఱ లేదు. దానిని సంతలో వేవేదొమ్మరియాట నాడింప నక్కఱ లేదు. నాటకమే! నాకొంపదీసి—నాపుట్టిముంచి—నాకాపురము గడ్డలుచేసి—నాసంసారము చట్టుబండలు చేసి—నాటకమే! చూచితివా? దానిబుద్ధి వడియేట—వడియేట నెల్లి పడిపోవుచున్నదో. అయ్యయ్యో! నాటకమఁట!

ముకుం—(అప) ఇంతయర్థము లేకుండ మాటలాడెద రేమి ప్రారబ్ధమండీ! నోటికి వచ్చినట్లెల్లననుటయే! నాటకములేల దూష్యములో సహేతుకముగఁ జెప్పుట మీతరమగునా?

రామ—(అప) నాకిన్ని హేతువులు దెలియవు. నాకువచ్చిన హేతువొక్కటియే యున్నది. మా మేనమామకూఁతు రీనాటకాలుమరిగి తన వంశము నాశనము చేసికొన్నది.

ముకుం—అదెట్లు?

రామ—ఆమెయే వేవ్రూ నాటకాలెప్పుడు చదువుచుఁ గాలక్షేపము చేయుచుండెను. ఒకనాఁడు దానిమగఁడు సంభావనకై పొరుగుననున్న యేయూరికో పోయి సాయంకాలమువఱకు రాకపోయెను. ఆతఁడు వెళ్లినయొకజాము కాకుండనే మా మేనమామ కూఁతునకు విరహామయ! యదియారంభమయ్యెను. నాటకములలో నాలాగున నారంభమగునఁట! నేనెప్పుడైన వానినిఁజూచి యేడ్చితినా? నాకెట్లు తెలియును? అట్టివిరహవేదన మొదవఁగానే శైత్యోపచారములు సేయవలయునఁటగాదా! ఆవేదన తోడనే నిమ్మళముగ నీవిరహిణి లేచి పెట్టితాళముతీసి కొంత సొమ్ము దాసిచేతికిచ్చి వట్టివేళ్లు తుంగముస్తలు పచ్చకర్పూరము మొదలగునవి తెప్పించినది. ఈవస్తువులన్ని చిదుఁగఁగొట్టి ఱాచిప్పనిండ నీళ్లుపోసి యందులో దాసిదానిచేతనే నానబెట్టించి యవినానువఱకును దానూరకుండక నాటకములలో చెప్పినట్లు తనయింట శారికలు కోవెలలు తుమ్మెదలు లేకపోవుటచేతఁ గండిరీఁగలను, నల్లులను, గండచీమలను నోటికి వచ్చినట్లెల్లపద్యములతోఁ దిట్టితిట్టి తుదకుమూర్ఛావస్థకుఁ బూర్వము రాచిప్పలోని నీళ్లు సత్తుతప్పెలలో వడగట్టి గడగడ దాహము పుచ్చుకొనెను. గొంతుకదిగునరికి విరహాముకాలుకొలది పారిపోయెను. కాలీడ్చుకొనుచు నప్పుడే మగఁడువచ్చి యామెత్రాగిననీటిలో మిగిలిన దానిని పిపాసాసంభ్రమమునఁ ద్రావెను. ఇట్లు త్రావిన యరగంటసేపటికిద్దఱుఁ గూడ నా శైత్యోపచారపు తుంగచాపమీఁదనే చచ్చిపడియుండిరి.

ముకుం—(అప) అదెట్లు?

రామ—(అప) ఎట్లా? వట్టివేళ్లు, తుంగముస్తలు, మొదలైనవస్తువులు దంపి నీళ్లలోఁ బోసిరని చెప్పితినే—వానిలోఁ బ్రమాదమున నా

భిముక్కఁపడియున్నదఁట! అప్పటినుండియు నాటకమనఁగ నాకు గుండె దడయెత్తును. నీవు నన్నేమియుననినసరే కానినేను —

వీర—నాన్నగారూ! మాయమ్మకొక నాటకముఁ గొనిపెట్టరా?

ముకుం—(అప) తాతగారూ! నాటకమును గొనియిచ్చుట మీకిష్టము లేదుగావున వాక్పారుష్యమున నిరాకరింపక మృదులముగనే వలదని చెప్పాఁడు!

రామ—నాయనా! చూడు! నీకు మీయమ్మకుఁగూడఁ జిన్నతనమగుట చేతఁ దెలియదు. మనము శుద్ధశ్రోత్రియ కుటుంబములోని వారము. మనకెంతసేపు వైదికాచారసంపత్తి కావలయును. మనకు, నాటకములకు లంకె కలియదు. ఒకవేళ బలాత్కారముగఁ గలుపఁబోయినయెడల సోమపానముచేసిన సోమయాజులుగారు సామ్రాడీకల్లు ద్రావినట్లును, నిత్యాగ్నిహోత్రియైన గృహమేధి చుట్టఁగాల్చినట్లును, ఏకాదశీదినమున శుష్కోపవాస వ్రతమొనర్చు వితంతువు తేగలుతిన్నట్లును బరమహాస్యాస్పదముగ నిందాకరముగ నుండును.

వీర—నాటకములు మీరనినట్లు దూష్యవస్తువులగునా? అటులైన వ్రాయువారు చదువువారనేకులేల యుందురు?

రామ—అవి నింద్యవస్తువులుకానీ కాకపోనీ ఆచింత మనకక్కఱలేదు. అవి మనకు మాత్రముతగవు. చెవిసందునఁ దులసిదళము పెట్టుకొనవలసిననేను చుట్టయో కలమో పెట్టుకొనినయెడల నెట్లుండును? తలగొఱిగించుకొనవలసిన కామిముండ తలగత్తిరించుకొన్ననో, లేక పెంచుకొన్ననో యెట్లుండును? అయినను వృథగధన వ్యయమెందులకు?

కాంత—ఎనిమిదణాలకంటె నెక్కువ వ్యయమక్కఱలేదు.

రామ—ఎనిమిదణాలున్న యెడల నీ తలలోనికి సవరమువచ్చును. లేదా నాతలకు సంవత్సరముపొడుగున క్షౌరమువచ్చును. హీహీహీ! (అప) ముకుందశాస్త్రీ! చూచితివా! భార్యతోఁ బరిహాసము గఁగూడఁ మాటలాడఁ గలననుధైర్యము నీకిప్పుడు కలిగినదా? అన్నిరసములునున్నవి. కాని—యిదిగో! వయసుమీరుటయను లోప మొకటి లోకమునకుఁ గనఁబడుచున్నది.

కాంత—నాకిప్పుడు సవరమక్కఱలేదు.

రామ—మఱినాకు క్షౌరమక్కఱలేదా?—ఇదిగోచూడు!నీవుచూలింత రాలవై—చిన్నచూలింతరాలవై—బుల్లిపొట్టిశాస్త్రిగాఁడు నీకడుపులో నున్నప్పుడానవమాసదీక్షలో నేను క్షురకర్మము చేయించుకొనఁగూడదు కాన మంగలికిచ్చునదేమో మిగిల్చిమంచి నాటకము నీకప్పుడుకొనిపెట్టినియెడల నేనిదిగో—యీకాంతి మతికిమగఁడనుగాను. హీ హీ హీ హీ! పుట్టఁబోవు మాబుచ్చిబాబున్నాఁడే—అతనికి నాన్నగారినిగాను. హీ హీ హీ హీ (నవ్వుచు భార్యను గౌఁగిలింపఁబోవును.)

(నేపథ్యమున) నాన్నగారూ! వంటయైనది లోనికిరండు.

రామ—దీనివంట—ముకుందశాస్త్రీ! నీవుకూడ మాపంక్తినే భుజియింతువుకాని లోనికిరమ్ము!

పేర—నాకు నాటక మీయని యెడల నే నన్నము దినను.

ముకుం—నేను మాయింటికే పోవుదును. సెలవిండు (పోవును.)

రామ—పేరిగా! తరువాతఁజూడవచ్చును; రారా. ఇదిగో నీవునా వ్రేలుపట్టుకొనుము. (భార్యయట్లుచేయును.) మఱల మనమిక్కడ సావకాశముగ మాటలాడుకొందము.

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.

---

శ్రీ

# వృద్ధవివాహము.

## ద్వితీయాంకము.

(ప్రదేశము — రామశాస్త్రి యిల్లు.)

[ప్రవేశము — కాంతమ్మ — రామశాస్త్రి ]

రా — ఎందుకో అకు — ఇప్పుడంతపని యేమివచ్చినది? ఏమి? మాటలాడవేమి? అదిగో మొద్దులాగున — ఊఁ. చెప్పు

కాం — పని యేమున్నది? ఏమియుపని లేదు. ఊరకే వ్రాసితిని.

రామ — పని లేక వ్రాసితివా? తోఁచక వ్రాసితివా? ఊఁ. కుడిచికూర్చుండ లేక వ్రాసితివా? ఊఁ. నరకచతుర్దశికొక్కసారి నాతలకాయపై నంతచమురుచుక్క వేసి రాయ లేని దానవు — ఊఁ. ఈనడుము మెడనరముపట్టి నేనేడ్చినప్పుడు కాసంత్రపమిదలోనిది దీసి నా మెడకు రాయ లేని దానవు — ఊఁ — ఈనడుమశివరాత్రి మరు నాఁడు ప్రాశనసమయమున ముద్దగొంతుకలో దిగక యుక్కిరి బిక్కిరియైనప్పుడు నావీఁపుపై రవ్వంత రాయ లేనిదానవు — ఊఁ — మూరెడు జేనెడు లేఖను నన్నుఁ గూర్చి మీయన్న కెందులకు వ్రాసితివి?

కాం — పెద్ద లేఖను వ్రాయ లేదు. మిమ్ముఁగూర్చి వ్రాయ లేదు.

రా — నన్నుఁగూర్చియే వ్రాయకపోయినయెడల నిప్పుడు మీయన్న నిన్నుఁ దీసికొని పోవుటకేల వచ్చినాఁడు?

కాం—నేనిచ్చటకు వచ్చి దాదాపుగా మూఁడుసంవత్సరములయినది. ఇప్పుడొకమాఱు మాయన్న నన్నుదీసికొని పోవరాఁగూడదా?

రా—తీసికొనిపోవరాఁగూడదా—తీసికొనిపోవరాఁగూడదా? అబ్బ! అబ్బ! లేఖ వ్రాయకుండ నోరుమూసికొని యుండఁగూడదా! లేఖ వ్రాయకుండ నోరుమూసికొని యుండఁగూడదా? ఊఁ. అత్తవారింటికివచ్చి మూఁడు సంవత్సరములైనదా? ఊఁ. కాపురము సేయుచున్నగడియల నొకటి రెండు మూఁడని శవజాగరణము చేయువానివలె లెక్కపెట్టుకొనుచుంటివా? ఊఁ—అయ్యయ్యో! నాబ్రతుకు నీకింతకంటకముగ నున్నప్పుడు నేనెంతకాలము దక్కుదును? మూఁడుసంవత్సరము లేకదా? యత్తింటఁగాలుపెట్టి—ఊఁ—అంతకుముందు పదిసంవత్సరములు పుట్టింటనేడ్చియే వచ్చితివిగాదా? ఇంతలో నక్కడ నేమిపుట్టిమునిఁగెనని యిప్పుడు పరుగెత్తఁదలఁచితివి?

కాం—మాయూరియమ్మవారి జాతరకు పదిదినములు గొప్పయుత్సవము జరుగును.

రా—అమ్మవారిజాతరకు నీవెందులకు? గరగలెత్తుకొని పరుగెత్తుదువా? గంపసిడియాడిగంతులువేయుదువా? ఊఁ—నీవేడుకకై పుట్టింటనమ్మవారి జాతర యెల్లి జరుగఁదలఁచియున్నదో నీవేడుకకొఱకే యత్తవారి యింటనిదిగో-యీయయ్యవారిజాతర—శీఘ్రముగ జరుగఁదలఁచియున్నది గాదా? ఈజాతర కానిచ్చుకొని—యీ పదిదినముల ముచ్చటచ్చట దీర్చుకొని—ఊఁ—తరువాత స్థిరముగా కాపురమెత్తిపెట్టుకొని—సంసారనాటకమునకు భరతవాక్యముచెప్పి—తెరను, నెత్తిమీఁద ముసుగు నొక్కసారే వేసికొని—గంపపెట్టెకట్టుకొని—ఊఁ—ముందూరున ముష్టి

మొత్తుకొనవచ్చునుగాదా? ఇంతలోఁ దొందరయేల? కొంచెము శాంతించు!

కాం—మీకుఁబంపుట కిష్టములేనియెడల నిర్బంధమేమున్నది?

శా—జాతరకు నన్నుఁ దీసికొనిపోవ నీవిచ్చుటకు రావలసినదని మీ యన్నగారిపేర నీవు వ్రాయనేల? అతఁడుముడుకు దుడుకుమని రానేల? నేను పంపను; నీదారిని నీవ్రనకుపుమని నేనాతనితో ననుటనాకేల? ఎందులకీగాడిదెగత్తర!-ఉఁ—నసుమ నీవు వం చిదానవుగనే యుండవలయునా? ఉఁ—మొట్టోపుట్టినింటి కొక సారి బోవలయునో యని యేడ్చుభార్యను పంపించలేదని మీ వారివలన, లోకులవలన బూతులునాకా?

కాం—నాకు మొట్టో యేలాగైన వెళ్లవలయునని యూందోళనము లేదు.

రామ—లేనిదానవు నిన్నుఁ దీసికొనిపొమ్మని మీనూరయ్య అన్నపే ర నేల వ్రాసితివి?

కాం—నేనట్లు వ్రాయలేదు.

రామ—అట్లువ్రాయని యెడల నేట్లువ్రాసితివి? "నామగఁడు నన్ను గోసికొని తినుచున్నాఁడు; నేనీకత్తెరబోను కాపురము చేయ లేను; ఉఁ-ఎంతసేపు బాలవిధవలాగు మూలఁగూర్చుండు మను ను; ఇంటిలోనున్న ముగ్గురొకరి తరువాత నొకరు నాపైఁగా పు కాయుచుందురు; వీథిలో నలుగురి మొగములు చూచుటకు మొగమువాచి పోయినాను; పోనీ ఇంటిలోనైన నేదైనఁ జదు వుకొనుచు నుండవలయు నని నాటకమొక దానిని గొనియిమ్మ నఁగ నిచ్చినాఁడు కాఁడు; నాపైనేకసందేహము; ధనముకొఱ కాసపడి నన్నునట్టడవిలో వైచినారు; నన్నెలుఁగుబంటి కంటఁ గట్టినారు; నన్ను నట్టేటబాయిగట్టి దింపినారు; ఈముసలి ముం డకొడుకు కాయువెప్పుడు మట్టమగునో తెలియదు; నేనీపిశాచము

నుండి యెన్నఁడు విడుదలయై ప్రజలలోఁబడుదునో తెలియదు ఆముదపుసిద్దె లాగున మొగము వీఁడు-ఉఁ—దొమ్మరి గడిసెలాగున ముక్కు-వీఁడు—బ్రహ్మపురి డప్పులాగున కడుపున్న వీఁడు—తాండ్రబెత్తెంత బొట్టుపెట్టుకొని—డబ్బునుని పొడుముపీల్చుచు—హూగుంహూగుమ్మని బోదురుకప్పలాగున బెకబెకలాడుచు—జేనెడువెడల్పుగల యంగవస్త్రమొకటి పైఁజుట్టఁబెట్టుకొని—దృష్టిచెదరకుండున ఖైడమచేతి యఱచేయి కనుబొమ్మలకడ్డముగఁ బెట్టుకొని—కుడిచేతిలోఁ గుక్కలను జంపఁగల బడితెను నేలపైటక్కు-టక్కు-నఁ గొట్టుకొనుచు—ఏమే యేమే ఓసీ—ఓసీ—యనుచునాచుట్టుచుట్టు తిరుగుచుండఁగా ఓనాయనా! ఓయమ్మా! ఓయన్నయ్యా! నేనెట్లుబ్రతుకఁ గలను; వీనిరూపు కాలిపోను,, అని వ్రాసితివేమో? తీసి—

కాం—నేనేమివ్రాసితినో చెప్పనేల? అబ్బాయి చూచుచుండఁగ నే వ్రాసిసితిని. వ్రాసినదేదో కామమ్మకుఁ జదివి వినిపించితిని.

రామ—గుంటయోనమాలయొద్దనే కూలఁబడిన కట్టఱుంకచూచిన డేమిటి? అన్నప్రాశనమేగాని యక్షరాభ్యాస మెఱుఁగని యాయడవి మృగపుముండ వినుటయేమి?

కాం—ఇప్పుడబ్బాయి గుంటయోనమాల యొద్దనేయున్నాఁడని మీరనుకొనుచున్నారా? ఆమూఁడేండ్లనుండియు నాయొద్దనేర్చుకొనలేదా? ఇప్పుడెంతకఠినాంధ్రగ్రంథమైన సులభముగఁ జదివి యుచితముగ గ్రహింపఁగలఁడు. కామమ్మా! చదువుకోవమ్మా! యనియెన్నిసారులు బతిమాలినను నామెనామాటవినలేదు. అయినను వర్ణములు, గుణకమును తెలియఁజేయు చిన్నపుస్తకమును వ్రాసియామెకిచ్చితిని. దానిలోఁ గొన్నిపత్రములఁ జింపికొన్నిఁ

టిలో వత్తులు పొట్లములుకట్టినది. కొన్నిటిలో యాముదపుచెంబు జిడ్డుతుడిచినది. మఱికొన్నిఁటిని మీకాలిమీఁద కురుపులకు ప లాస్త్రిపట్టులు వేసినది.

రామ—అదిగో! మూలుగుచున్నావు. లేఖమాటకామి నడిగిపోవుదు నేమో యని లేనిపోనిమాటలచే నన్నుమఱపించుచున్నావు. ఆ ముదాసికంత ధోరణియేల? కామీ! కామీ!

(కామమ్మ ప్రవేశించును.)

కామమ్మా! ఈనడుమమీయమ్మ పుట్టినింటికుత్తరము వ్రాసిన దా లేదా?

కామ—ఏమోనమ్మా! నాకుఁ దెలియదు. నన్నేమియడుగకండి. చెప్పిన నీవిడకుఁ గోపము—చెప్పకున్న నీకుఁగోపము. నడుమనాకెందుల కీనక్కచావు! కొంపకూలి—తలచెగి—మహాలక్ష్మివంటిరూప ము మాదిగమంచమ్ను—నోటశాటిగుడ్డ గట్టుకొని మొఱ్ఱోదేవుఁ డాయని మూలఁగూర్చుండి—(ఏడ్చును.)

రామ—మగఁడువచ్చి నీవేడ్చుచున్నావు. మగఁడుబ్రదికియుండుటచేత మీయమ్మ యేడ్చుచున్నది.

కామ—నాయనా! నేననఁగూడదుగాని—నీవల్లకాల ముట్టికట్టుకొని యూఁగులాడుదువా? ఎప్పుడో గుటుక్కుమన్న తరువాతనైన మాయమ్మయేడ్పు వెనుకఁబట్టునేమోగాని, నామగఁడు తిరిగి వచ్చుట, నాయేడ్పుతీరుట, యిఁకనీజన్మములో జరుగవుగదా. (ఏడ్చును.)

రామ—శాశ్వతముగ నుండఁదగిన యేడ్పున కీదినమున మాత్రము వి శేషమేమి? అమ్మా! కామమ్మా! వెఱ్ఱిముండా! ఊఱకను. ఊఱ డు. చూడు! చెప్పినదానికిఁ గోపము, చెప్పకున్న నాకు గోపము

నీ నీవిప్పుడునాగుండెలో పోటుగనొకమాట నంటివికదా! ఇది యేమనియుత్తరము వ్రాసినది?

కామ—కాపురము నున్నజుట్టు కొనుటతప్ప కాగితముమీఁద నున్నజుట్టుఁ జేతగాని పెద్దమ్మవారను నాకేట్లు తెలియును?

కాంత—అమ్మా! అట్లందు వేల? నీకు నేను జదివివినిపించితిని గాదా!

కామ—నాగులచవితినాఁడు చలిమిడి చేయుచు సత్యభామ సమర్త పాడుకొనుచున్నప్పు డేదో అమ్మ కొంతలోడ లోడమన్నది: నాజిహ్వాగోసినను నేనుదొంగ మాటాడను.

కాంత—మీనాన్నగారిని గాని మిమ్మగాని నేనాయుత్తరమున దూషించినట్లు నీవువినియుంటివా.

కామ—అమ్మా! ఉత్తరము వ్రాసినదినీవు. చదివిన దానవునీవు; వినిన దానను నేను.

రామ—కామీ! ఏమని వ్రాసినట్లు కొంచెమైన నీవువింటివా చెప్పు!

కామ—నాయనా! నీవెఱ్ఱికాని—ఏమని వ్రాసినదని తర్జనభర్జన మెందులకు? ఏమివ్రాసిన వ్రాయఁగలిగినదే వ్రాయఁదగినదే—వ్రాసినదే. వ్రాసినదానినిగూర్చి యిప్పుడు నోరునొక్కుకొన్న వినియోగమేమున్నది? మొదలు తానుత్తరమేల వ్రాయువలయునని యడుగవలసి యుండగ నేమివ్రాసినదని యీయెగురులాటలెందులకు? అమ్మనాకంటె చిన్నది కనుక చెప్పుచున్నాను—సముద్రమంత కాపురము—వేఁగినాఁడు వేఁగినాఁ డంతయు పేరుమోసిన మగఁడు—అడఁగియుండుటకు, మడఁగియుండుటకు సత్తయాఁడుబిడ్డలు యొత్తుడు లేనేలేదయ్యెను. ఎటువచ్చినను బోడికుంకను నేను—బుల్లికుంక వాఁడు—మేమిద్దఱము తన చెప్పుచేతలలోనుండవలసిన వారమేయయ్యెను. అదిగాక—చీపురుపుల్లఁ జిదుమనక్కఱ లేదయ్యెను. అలుకుగుడ్డ నంటనక్క-

ఱ లేదయ్యెను. ముగ్గుబుట్ట ముట్టనక్కఱ లేదయ్యెను. వాఁకిలియరుగు మొదలుకొని వంటప్రొయ్యివఱకు నష్టమైన పానిసతనములకు నేనుంటినయ్యెను. తనకేమి? నిక్షేపములాగున—దొరసానిలాగున—నుండక—నేనుదొడ్డిలో నంట్లుగఱుకు గఱుకుమని తోముచుండఁగా—తనమగఁడు వీధిగుమ్మములోఁ గూర్చుండి కఱుకుకఱుకు నాలుకగీచికొనుటకు ద్రాటాకులు గోయుచుండఁగ—తానుబోనంపెట్టె చెంతను గూర్చుండి పఱుకుపఱుకుమని యూరకయుత్తరములు వ్రాయుటెందులకు?

**రామ**—చూచితివా! నీబిడ్డ చెప్పు దీసికొని నిన్నునన్నెట్లు తన్నుచున్నదో చూడు! నాకర్మము! నాప్రారబ్ధము! నాదుర్గతి!

**కాము**—ఎవరిననుకొనిన లాభములేదు. అనుభవింపక తప్పదు! తప్పదు! ఆఁడుదానికిఁ జదువేమిటి? నాశ్రాద్ధము! ఉద్యోగములు చేయుటకా? ఊళ్లేలుటకా? అక్షరప్రుముక్కవచ్చిన యాలినట్టె యనుటకవకాశము లేదుగదా! నవనాగరికతలవ! వారీసంఘమవ! నాటకాలవ! నాలుగువీధులఁ దిరుగుటకు స్వేచ్ఛలవ! నావల్లకాదవ! నల్లమడుగవ! మూఁడుముక్కలు నేర్చినయాఁడుది మూఁడుముళ్లుబెట్టిన మగఁడుముండకొడుకుచేతనైనను ముత్తెమంతమాట పడదుగదా! నాసవతివచ్చిన తరువాత నీవు నన్ను రెండవపెండ్లి చేసికొనఁగ—నీవుబ్రదికియుండగనే నేను బదకొండవ పెండ్లిచేసికొందును—ఇంతేకాదా? ఈసంభాషణములకు మొదలేమిటి? తుదయేమిటి? ఉచ్చతయేమిటి నీచతయేమిటి? హద్దేమిటి ఆజ్ఞయేమిటి?

**రామ**—(తలఁగొట్టుకొనుచు) నాకుఁ దెలిసినదికాదు. నాబుద్ధికిఁ గుక్క మూతిపిందెదిగినది. నావేదాధ్యయనసంపత్తి కుక్కముట్టుకొని పోయినది. చదువువచ్చినసన్యాసినియని నాకుఁ గాసంత తెలిసి

యుండిన యెడల నేనీదొంగయాబిలో దిగకపోదును. ఈబాం
డలోఁ గాలుపెట్టకపోదును. నాలుగువేలు కట్నమిచ్చెదమన్న
[illegible]—[illegible]నిక గ్రహారమిచ్చెదమన్న సరేకాని—“ఓ” తరువా
[illegible] పొనఁగలినదనుమాట తెలిసియుండిన యెడల నేనీలో
[illegible] కలపూర్చి యుందునా?

కాం—[illegible] చేసుకొంటినని మీకెవ్వరికవిధేయురాలిగ నుండలేదు.
మీ [illegible]మర్యాదను నేను చెడఁగొట్టలేదు. నాపైమీారిట్లుపరి
తాపపడుట నాకు విచారముగనున్నది.

రామ—నడుమ నీకు విచారమెందులకు? మమ్ము హెూరుమని యేడ్పిం
చుచున్నావు. చెప్పుతీసికొని తడతడ తన్నువాఁడు లేకపోయె
నుగాని నీకదేపనిగ పరపరయుత్తరముల వ్రాఁతయేమి? ఆఁ!
(మీాఁదికిఁ బోవుచున్నాఁడు)

కామ—నాయనా! ఉండు. ఉండు. ఇట్టుపుట్టియునుఁగుననియే నేనిన్నా
ళ్లు కొడలుదగ్గఱగ నొక్కుకొంటిని. అమ్మా! అనినఁగోపము
కాని సంసారమైన తరువాతఁ గాసంత హెచ్చునుండును—కాసం
తతగ్గునుండును. కాసంతచాటుండును—కాసంతబైటయుండు
ను. కాసంతపెఱుగుండును—కాసంతవిఱుగుండును. కాసంత
తపుకుండును — కాసంతడాగుండును. కాసంతకుఁయ్యోయుండు
ను—కాసంతకఁయ్యోయుండును. కాసంతఉఁడుండును—కాసం
తఊహలుహ్వాండును. ఈలేశలేశాలన్నీ కట్టకట్టికావడివైచి మె
ప్పటికప్పుడు మూఁడామడ దూరములోనున్న పుట్టింటికిఁ జేరవే
యుంచినయెడల నెవరికమ్మా! ఆనగుబాటు-ఆచిన్నతనము-ఆతల
వంపు—ఆరట్టు ఆరవ్వ—అక్కడ పొరుగమ్మలక్కలందఱుఁ చేరి
“ఓసి. అమ్మా! యిదియేమి చోద్యమే—ఆలికన్నులలోఁ గాటు
కపెట్టకొన్న మగఁడుకన్నులలో నిప్పులుపోసి కొనునఁట!” య

నియొకచింపితలము త్రైదువును, ,,వీనియశక్తత, యనుమానము కాలిపోను రేయింబగళ్లు గట్టిగఁ గౌఁగిలించుకొని కూర్చుండు నట,, యని యొకతెల్లచూపు పేరంటాలును, ,,గరిగమ్మకోఁతఁ బడవచ్చును—గాజుపెంకు కోఁతఁబడవచ్చును—కత్తిపీటకోఁ తఁబడవచ్చును—కానికాలముగడచిన మగని కోఁతపడదానికైన వలదమ్మా'" యని యొకబాబాకరపు బాలరండయు, వయస్సు హెచ్చుతగ్గులోఁబని యేమున్నదమ్మా! వార్ద్ధకమునిక్షేపముగ గువ్వపిట్టలలాగున గుళుకుగుళుకు మనుచునుండనే యుందు రమ్మా! పైబచ్చెనయోర్వలేని పానకములోపుడకపాడున్నైజపు దిష్టిపిడతకొంకనక్క కామిముండ యీవిడాకులపుణ్యముకట్టుకొను చున్న" దని యొకకారునోరుగంగాలమ్మయును నోటికివచ్చిన న్లెల్లవదరుచుఁ, జేతులుత్రిప్పుచు, మూతులు త్రిప్పుచు, పెదవు లఁగఱచుచుఁ, తుంప్లుఁజరచుచు, తెయ్యమని కలిసియాడుచున్న నాటకములోని కవిత్వమునీదేకద! మూఁడేండ్లనుండి కాపురము చేయుచుంటివిగదా! ఈయిల్లునాది. యీసంసారమునాది—యీమంచినాది—యీచెడ్డనాది—యీయున్నదినాది— యీలేనిదినాది—యనునభిమానము నీకింక నెందులకుఁ గలుగకపోవలయునాయని నాకెప్పుడు పట్టుకొన్న పెద్దపోఁగాలము.

రామ—నేను దానిమగఁడ ననునభిమానముమున్నయెడల నీవుచెప్పినయభిమానము లన్నియు నుండును. అది లేదు. అది లేదు. సంసారమునకుఁ గావలసిన ప్రధానవస్తు విచ్చట లేదు. గొంతుకలేని పాట—లోకజ్ఞానములేని కవిత్వము—చిత్తశుద్ధిలేని యారాధనము భోక్తలులేని తద్దినము వేదములులేని మతము అభిమానములేని సంసారము అన్ని యొకటి. ఇచ్చట వినియోగము లేదు. అచ్చ

ట వినియోగము లేదు. పైఁగ నయ్యకొయ్యలచేత—నమ్మల క్కలచేత నంతము లేనియల్లరి—నష్టమైనతిట్లు.

కాంత—మీరనుకొనినట్లు నాసంసారరహస్యములుగాని నాసుఖదుఃఖ వృత్తాంతములు గాని, మావాండ్ర కెప్పుడు నేను వ్రాసియుండలేదు. మీరు నమ్మిన సరే నమ్మకపోయిన సరే—నే నింత కంటె నేమిచేయవలసినది.

రామ—ఏమి చేయవలసినదా? ఏడువవలసినది ఇదిగో! జుట్టు పాయదీసి తన్నెదను. (మీఁదఁబడి కొట్టుచు) ఊఁ. ఊఁ. మూరెడు ముండకు బారెడుబుద్ధియా? ఊఁ మనయింటనెంట లేనిస్థితిలో నీవిప్పుడు విద్య నేర్చి విఱ్ఱవీగి మగఁడుముండకొడుకునకు పంచాంగమా? ఊఁ.

కాంత—(ఏడ్చుచుఁదనలో) పరమేశ్వరుడా! ఎట్టికష్టములైనఁ బడుటకు నాకోర్చిమిమాత్రము దయ సేయుము. నాబుద్ధి నిరంతరము నీయందే లగ్న మగునట్లు చేయుము,

కామ—అయ్యో! నాన్నగారు! అయ్యయ్యో! ఏమిటండి! ఊరకుండండి పెద్దకాలమునకు సుఖము లేదు సరేకదా. యెంతగొంతుకోత నచ్చినదమ్మా! అయ్యయ్యో! నాన్నగారు ! స్నానముచేసినవారు తిరిగి యేల మైలపడినారండి?

రామ—ఇప్పుడు మైలపడుటేమి? ఈకుక్క నాయజ్ఞోపవీత మెప్పుడు తగులబెట్టినదో యప్పుడే మైలపడినాను. చదువవచ్చినయీదద్దమ్మ నాకొంపలో నెప్పుడు కాలుపెట్టినదో యప్పుడే నావంశాచారా లన్నీ వల్లకాడైనవి. నాయగ్నికార్యము లన్ని యధ్వాన్నమైనవి. నాపేరుప్రతిష్ఠ మారిపోయినవి. శుద్ధశ్రోత్రియపుకొంప పిల్లి ముట్టుకొన్నశ్రాద్ధమువలె ధ్వంసమైపోయినది. చదువు

వచ్చినవానిని కొట్టినవాని సర్వనాశన మైనట్లు పురాణములే ఘోషించుచున్నవి. చదువు లేని మొద్దైనయెద్దును వాహనముగాఁ జేసికొన్న మహేశ్వరుఁడు పరమపూజ్యుఁ డైనాఁడు. మాటలువచ్చినచిలుకను వాహనముగాఁ జేసికొన్న కామిగాఁడు వానిచేతనే బూడిద యైనాఁడు. శాస్త్రములూరక పోవునా? విద్యాసంబంధసంబంధము చేత విష్ణుమూర్తియంతవాని కొడుకగు కామిగాఁడే కాలిపోయినప్పు డిఁక పొట్టిశాస్త్రులకొడుకు కామిగాఁడేమగునో? ఇదిగాక విద్యాస్వరూపిణి యగు సరస్వతిని జేసికొన్న బ్రహ్మగాడి నెత్తిమీఁద టొక్కుమని యొకచినుకెవ్వఁడైన నభిషేకము చేయునా? చదువుపోతాఁడుదానిని, దిరుగుబోతుసన్యాసిని గ్రామమునుండి వెడలగొట్టవలసినదే గదా!

కామ — ఈకలికాలములో, నీపిదపకాలములో నాలాగున యోచించునెడలఁ గార్యములేదు. అట్టిపరిశుద్ధదినములు మాతోడనే పోయినవి. ఒక్క మనయింటిలోతప్ప నంతయో యింతయో ముక్కరానియాఁడుదే యుండదు. కాని, యాఁడుదానిమాటపలెనే చదువుకూడ మిక్కిలి పోతాదుగా నుండవలయును. ఇంటిలోమగముండకొడుకెవ్వఁడు లేకపోయినప్పు డెప్పుడో యొకసారి చాకలిపద్దుచూచుటకో, క్రొత్తగుడ్డ నెప్పుడో కొనినప్పు డానవాలుకొఱకుఁ గొంగున కాసంత వ్రాయుటకో కాని యదేపనిగ మూలఁ గూర్చుండి యొక్కటేవ్రాఁతలా? గతిలేనిమగముండకొడుకునకుఁ గలము భగవంతుఁడు నుదుట వ్రాసినాఁడు గాని, ఆఁడుదానినుదుటివ్రాఁత గరిటెయో, సూదియో కాదా? ఆ గరిటెపని యేదో నామెదానఁ బెట్టుకొంటిని గదా? సూది తాను చేతఁబుచ్చుకొని చుఱుకు చుఱుకు మని నాల్గుపోట్లు పొడిచి

మగనిగా వంచకుఁ గాసంత బ్రహ్మకమ్మి వేయఁగూడదా?

రామ—సూది పుచ్చుకొని కాదు—గునపము పుచ్చుకొని—చుఱుకు చుఱుకునఁ గాదు— గుబుకుగుబుకు— నాతడుపుడుబట్టమీఁద కాదు—నాబట్టతలమీఁద—బ్రహ్మకమ్మి వేయుట కాదు—బ్రహ్మరంధ్రస్థానమునఁ బొడిచి కపాలమోక్షము చేయించుమనునెడలఁ గెవ్వుమని యెగిరి యెగిరి పడుచు సిద్ధపడును. కట్టుకొన్న వానిని కడతేర్చుటలోఁ జముఱుకొన్న దానికున్న చాకచక్య మింకఁ జెప్పవలసిన దేమి?

కాంత—(తనలో) ఈశ్వరుఁడా! నాభర్త నన్నెన్నితిట్లు తిట్టిన సరే. నన్నెన్ని దెబ్బలు కొట్టిన సరే. నాశాంతచిత్తతకు—నాసద్వృత్తికి భంగము రాకుండునట్లుమాత్రము కటాక్షింపుము.

కామ—నాన్నగారు! అమ్మచదువునకు నేనంత యేడ్చుటలేదు. మీఁదు గతికి నేనంత యేడ్చుటలేదు. కాని—కుఱ్ఱకుంక—మూఁడేండ్లకసుగాయ—యింకనూఱేండ్లబ్రదుకు—వానిగతి యేమికావలసినదిరా భగవంతుఁడా! యని రేయుంబవళ్లు కుళ్లికుళ్లి చచ్చుచున్నాను.

రామ—పేరిగానిమాట యేనా? వాని కేమి?

(పేరయ్య ప్రవేశించును)

రామ—పేరిగా! మాటలోనే వచ్చితివి? దీర్ఘాయుష్మంతుఁడ వైయుందువు.

కామ—పేరిగానిమాట యేమిలేదు గాని నీవు స్నానము చేసి రమ్మా! దేవతార్చనపుగదికిఁ జల్లవేసినాను. నీవీదినమున నిచ్చటనే సంధ్యావందనపారాయణాదులు చేసికొనవలయును.

కాంత—నాథా! మీరు నన్నుఁ దాఁకితిరను హేతువుచే స్నానము చేయనక్కరలేదు. నే నుదయముననే స్నానము చేసి యారినమడిబట్టయే కట్టుకొనియున్నాను.

రామ—సరే. అట్లైన—కామీ! సంధ్యావందన ముదయముననైనది. కొంచెము జపము పారాయణలు చేసికొందును. తీర్థము మొదలైన ద్రవ్యములఁ దీసికొనిరమ్ము.

కామ—ఇదిగో!, పోవుచున్నాను.

రామ—పేరిగా! ముకుందశాస్త్రిలు రాలేదు. ఒక్కసారి పోయి యావశ్యముగ నిప్పుడే రావలయునని యాతనినిదీసికొని—

పేర—ఆలాగే.

(నిష్క్రమించును)

కాంత—మీతో నిప్పుడు చెప్పుచున్నాను. నేను నైపకటంతుకును చేత సద్వృత్తము కలదానను. నామనస్సుస్వప్నమందైనఁ జలించియుండలేదు. ఇంక ముందుఁ గూడ భగవంతుఁడు నాపాతివ్రత్యమును సంరక్షించుననుపూర్ణమైనమ్మకము నాకుఁ గలదు. నిర్దోషస్వభావనైన నన్ను శంకించుట మీకెంతమాత్ర ముచితము కాదు. మిమ్ము దప్ప లోకమందలిపురుషుల నందఱను సోదరభావముతోఁ జూచుచున్నాను. ఇది త్రికరణశుద్ధిగఁ జెప్పుమాట గాని మఱియొకటి కాదు. మీరు నన్నెంతసందేహించినను, నేను చపలచిత్తనని మీరెంతనిశ్చయించినను నాచిత్తపరిశుద్ధి సీశ్వరుండు కాపాడుచున్నంతకాలము నాయిహాగతికిఁ గాని పరగతికిఁ గాని మచ్చలేదు. అందుచే నేను బరిశుద్ధచరిత్రనని మీతోఁ జెప్పుకొనుట యెంతమాత్ర మావశ్యకమైన పని కాదు కాని—మీవార్ధకమునను సరించి—నాపడుచుదనము నను సరించి—లేనిపోని యభిప్రాయములుపడి—పైవారిమాటలను

విశ్వసించి—యసూయాశంకలవలనఁ బుట్టిన వెఱ్ఱులన్నిఁటికిలోనై తుదకు తుదకు లోయేటఁబడిపోవుచున్నారు. అందుచే నపారమగు దుఃఖమిట నిప్పుడొందుచున్నారు. ధర్మకాంతను సందేహించి శోధించినపాపము ముందేమున్నదో? ఈరెండు దురవస్థలు మీకుసిద్ధించుట మీసహధర్మచారిణి నైన నాకిష్టము లేక యింతదూరము చెప్పితిని. ఇదివఱకు మీతో నిట్టిమాటలు చెప్పలేదు. ఇఁకముందు చెప్పఁదలఁచుకొనలేదు. కావున దూరమాలోచించుకొనుఁడు.

రాము—ఆ! ఆ! ఆ! నాసహధర్మచారిణివని సాగఁదీసి పలికితివిగదా? నిజముగనే! నిజముగనే! ఆ! ఆ! సహధర్మచారిణివే యగునెడల నన్నెప్పుడును గనిపెట్టుకొనియుండి—నానెత్తిమీఁది పిలకలాగున—నారొండిలోని పొడుముకాయలాగున—నాకాలిమీఁది మేహజాలికురుపులాగున—హీ హీ హీ! పరిహాసమున కనుచున్నానులే— (లేచుచు) నాతోనెడబాటొందకుండ నుండవలసిన స్థితిలోఁదుబ్బునఁ బుట్టినింటికిఁ బరుగెత్తుటకు సిద్ధపడి యుండనేల?

కాంత—పతి యింటియొద్ద బంగారుతూఁగుటుయ్యేలల నూఁగుచున్నహైశ్వర్యమున్ననునరే. పదునార్గురుపిల్లలకుఁ దల్లినై యున్ననరే—యెనుబదేండ్లొత్తు వారింటఁ గాపురముచేసిన తలనఱసిన ముత్తయిదువనై యున్ననరే—సంవత్సరమున కొక్కసారియైనఁ—బుట్టినింటినుండి యొక్కరవికలగుడ్డ—ఒక్కపసపుకొమ్మైనఁ దెచ్చికొనుట కమితానంద మొందుదును. ఇది యాఁడుపుట్టువునఁ బుట్టిన దానియుత్తమగుణములలో నొక్కటి. ఇది నాకుమాత్ర ముండదా? కాని నేనుబోవుట మీకిష్టముకానియెడల నే నెందులకుఁ బోదును? మాయన్నను వెడలిపొమ్మని చెప్పెదను?

రామ—ఆ! ఆ! నిజముగా నే—నిజముగా నే—నాతోనే—నాతోనే—వెళ్లవుగద—వెళ్ళవుగద — చూడు—చూడు—నీదిముండబట్టయే కాదా?

కాంత—నేనింతకుముందు మీతోఁ స్పష్టముగఁ జెప్పినమాటలు మీరు బాగుగ యోచించుకొనినారు గద!

రామ—(భార్యనుకౌఁగిలించుకొని) హీ హీ హీ! ఘనపాఠిముండకొడుకను. ఆమాత్రమే వెనుకదిముందునకుఁ దోసుకొనలేనా? వెళ్లవుకాదా? నాతోనే—నాతోనే—నాప్రాణమిక్కడకు హాయి మన్నది. నాకన్నులిక్కడకుఁ జల్లఁబడినవి. నాచేతులిక్కడికి వెచ్చఁబడినవి. నేను నిన్నుఁ బంపనన్నాఁడనని మాత్రము మీయన్నయ్యతో ననకుమా! నాకే రానిష్టము లేదని నీవు చెప్పవచ్చును. హీ హీ హీ! ఇదిగో ఒక్కముద్దు. ఒక్కటి. ఉఁ. పరగడుపైన నేమి లే. ముద్దులవల్ల కడుపునిండిపోవునా యేమి? మడిబట్టయైన నేమి లే. మైలపడుటకు మగనిమూతిగాని కుక్కమూతిగాదుగద—ఊ ఊ—ఊ ఊ—ఊ ఊ—

కాంత—అదేమిటి? అట్లందు రేల?

రామ—నాకురుపుమీఁద నీకాలికడియము తగిలినది లే.

కాంత—అయ్యో! అయ్యో! ఇంక బాధగనున్నదా?

రామ—నాబాధ కేమి? నాబాధ కేమి? నాతామసము తగులఁబడిపోవను. నాకరములు కాలిపోను—నాశక్తి చల్లారిపోను—నే నింతకుముందు నిన్నుఁ గొట్టిన దెబ్బలచే నీవెంత బాధపడితివో యని నే నేడ్చుచున్నాను. ఏ ఏ (ఏడ్చును.)

కాంత—మీరు విచారింపవలదు నేను నిర్దోషనగుటచే నాకు బాధ లేదు. సమస్తబాధలకు సత్యము, సంతుష్టివంటి కవచములు మఱి లేవు.

రామ—ఓహో! ఎంతబుద్ధిమంతురాలవు. ఎంతసుగుణవంతురాలవు? అట్టినిన్ను—ఇట్టినిన్ను—ఇదిగో యిట్టినిన్ను—ముంగోపి ముండకొడుకను నేనుగొట్టి యేడ్పింపవలసినదా? నన్ను గొట్టి—ఈకఱ్ఱదీసికొని జందెపు పెట్టుగా నొక్కటి యీడ్చికొట్టు—దానితోనైన బుద్ధివచ్చునేమో?

కాంత—మీ రట్లనుటతగదు.

రామ—కొట్టవా? కొట్టవా? కొట్టక పోవు నెడల నారుద్రాక్షలతావళి ప్రమెడచుట్టు నీగాజుల చేతు లొక్కమారు గలగలలాడించు! చూడు! దూరముగనుంటి వేమి? దగ్గఱకురా! ఈసారికడియము తగులదులే హీహీహీ! అల-అల-అల—నాముద్దులయిల్లాలవు. నాచిన్నిచిన్నవు. నాబుల్లిబుల్లివి. నాకుఱ్ఱకూచివి. నాతేనెపట్టువు. నా చెఱకుముక్కవు. హీహీహీ!

కాంత—చెఱకుముక్క యేలాగున? పండ్లు లేవుకాదా! (నవ్వును.)

రామ—హీహీహీహీ! నాయెకనక్కెములచుక్కవు. నాగదునుదనాలగంపవు. నాముచ్చటలముల్లెవు. నానవ్వులాటసంగవు. నాగుసాలకుప్పవు. నాగొంగళిముసుంగులోంగుంపటిసెగవు. హీహీహీహీ. ఇట్టిదానవైననిన్ను-ఉ. మఱియొకయట్టిదానవని చెప్పెదుకూంతలవలన నీవుచదువుకొనినదానవగుటవలన—నావయసుపటిమ తురకచదువులాగున వెనుకకుబోవుటవలన నీదిపందెపుగుఱ్ఱమువలె ముందునకు దుముకుటవలన భ్రమించి ఏది? నీవు-నా శ్రోత్రియతకు-నా యాచారమునకు-నా వంశమర్యాదకు-నాయాహితాగ్నితకు నాపరిశుద్ధతకు నాయేక పత్నీవ్రత దీక్షాదక్షతకు హీహీహీహీ! నాపరమపవిత్రస్వరూపమునకుఁ దగక-ఉ ~ ఘా మీసాలకుఁ గోరచూపులకు చుట్టనోటికి కుచ్చుతలక మ్చునట్లు కూనురాగములకుఁ దగినదానవని భ్రమించి బుద్ధిగ ఎవునాయి
...కు-నీవుప

డినబాధ నిన్నుబెట్టినబాధ హారహారా! పగవానికివలదు. ఏఏఏ (ఏడ్చును.)

కాంత—విచారింపకుఁడు. చెప్పుడుమాటలవలన కొంపలు నశించినవి. సంసారములుకూలినవి. వృత్తులుభంగమైనవి. యుద్ధములుపొసగినవి. దేశములుధ్వంసమైనవి. అంతశీఘ్రముగ లోకాపకారముం జేయున దేమియు లేవు. చెవిలోఁగొాసంతయంటించునప్పటికి నిర్జీవమగుతుపాకి సైతమెుక్కపెట్టునఘోరబలజీవహాని సేయును.

శామ—నీకడుపుచల్లగ నీయమ్మకడుపుచల్లగ నీయత్తకడుపు చల్లగ నీకోడలుకడుపుచల్లగ హిహిహీ! నిజము చెప్పితివి. నామనస్సునకు నచ్చినమాటఁజెప్పితివి. నాకుఁబ్రత్యక్షముగ ననుభవములోనున్న మాటఁజెప్పితివి. నాకునీయొద్ద దాపరికము లేదు. చూడు! నేనుపెద్దవాడను గదా! నీవు రెండవపెండ్లిదానవుగదా?

కాం—నాకు రెండవపెండ్లి కర్మమేమి?

శామ—హీహిహిహీ! బాగుగఁజెప్పితివి. చదువుకొన్నమూరెడుదానిచుట్టు ఛాందసుఁడగు మొద్దంతముండకొడుకు దిగదిడుపు. నేనేదో సుఖపడఁదలఁచి నిన్ను నాముప్పున జేసికొంటినిగదా! ఉ. నాప్రాణములన్ని నీపాదములపైఁ బెట్టికొంటినిగదా! ఇంతపెండ్లాము దొరకినదని యేనుఁగునెక్కినట్లెగిరియెగిరి పడుచుంటినిగదా! ఉ. కుట్టుకుంకనుచూడ లేదు. ఏదీ! పేరిగానిమాటఁజెప్పుచున్నాను.సరి. కామిముండకామిముండయేగదా!ఈసంవత్సరమేమో?పైసంవత్సరమేమో?ఎవఁడెఱుఁగును?మఱలుదలవయస్సుగాదా!పడుచువాఁడు చావకసుఖపడెనా? ముసలివాఁడు చచ్చిచెడెనా?అదియు లేదుసుమా? అయినను స్వల్పమైన శేషకాలము మహానందమునకొసుఖపడి కలసిమెలసి నీదేహములోనంటుకొనిపోయి యుకొనిపోయి యొకటై దేహముననంతయు మగఁడేనంతయు

బెండ్లామేయనుకొనునట్లు సర్వనారీశ్వర వేషము వేయఁదలఁచితిని గాదా! నీతోనంతరైక్యమందఁదలంచినప్పుడు నీవుతలుపుసందు నుండి వీధిలోనికిఁ జూచుచున్నావని నాచెవినిబడఁగ నాప్రాణములు వెంటనేయెగిరి పోక యొక్కనిముసమైన నిలువఁబడుటకేమియవకాశమున్నదో నీవేచెప్పు. స్నానముచేసి మడిగట్టి నేను గట్టుమని ఘనచెప్పుచుండఁగా నీవునాయొద్దఁ బట్టుదికట్టుకొని కూర్చుండి వినక కాకికుక్కకథ కుట్టువానికి మైలగుడ్డతోఁ జెప్పుచుంటివనివినగ—ఛీ! మనవంశాచారమునకుఁ దగనిదాని నెందులకుఁ దెచ్చుకొంటినిరాయనిమనసు చివుక్కుమనిపోవఁగ నిఁక నాగుండె నీరుగాక పోవుట కేమియవకాశమున్నదో నీవేచెప్పు. నిన్నుఁగూర్చి కొంతసందేహింపవలసినదే యని నేనువినఁగ ఇంటికివచ్చినబందుగులేమిపరులేమినాకుయమకింకరులుగ నుందురా లేదా! తలుపుసందులు గోడనరదలు కిటికిబీటలు నాయొడలికోతలుగ వాతలుగనుండునా లేదా? నీవుసబ్బుపెట్టి మొగమూరకకడుగుచున్నప్పుడు నాకపరస్నానముగనుండునా లేదా? నీవుదువ్వెన పెట్టి తలచిక్కుడఁదీసికొనునప్పుడు నానరములన్నియుఁ దోడుకొనిపోవునందువా? లేదా? నీవుకూనురాగములను దీయునప్పుడు నాయూసన్నమరణరోదనముగనుండునా లేదా? నీకన్నులకర్పూరపుకాటుక నాకన్నులకు గాఢమైనకలికమేగద! నీగట్టిరవికబిగింపు నాగొంతుకబిగింపేగద!

కాంత—నిజమే. నిజమే.

రామ—నిజమేనిజమేయని నిమ్మళముగ ననుచున్నావుకాని నాయధార్థమగు బాధనీకు దెలియలేదు. నీకనుభవము లోనికివచ్చునట్లు చెప్పెదను వినుము. నేనేనీమగడను. ఇప్పటివరకు—నీవునాయిల్లాలవు ఇప్పటివరకు—నేనుముసలివాఁడను. ఇప్పటివరకు-నీవుప

డుచుదానవు. ఇప్పటివరకు—ఇదిగో! ఇప్పుడేమార్పు. నీవునాము సలిమగఁడవు. నేను నీపడుచుపెండ్లామును హిహిహీ! తెలిసినదా? ఈచేతికఱ్ఱనీది. ఈయడ్డతలకాయనీది. వీపుమీఁద మొండిచేటయంతతామరనీది. ఇకను ఈముద్దుముద్దులవి. ఈకళుకుబెళుకులవి. ఇవియన్నియు నెత్తికొననున్న తములపాకుమొదలుకొని ఇదిగో! కాలిపిల్లేళ్ళవఱకు—నన్నియు నావి. హి హి హి! నే నిపుడు నీలాఁగున టక్కుటక్కు నడచెదను. ఇదిగో! నీవీకఱ్ఱ పుచ్చుకొని లొడుగులొడుగు మని నడు. నీవు నన్ను,,ఓసీ! యిల్లాలా! నావంక నెక్కుమాఱు చూడరాదా? నీకొఱకు నే నెంత శ్రమపడితిని! ఎంత వ్యయపడితిని,, యని మగఁడ వైననీవు భార్య నైనన న్ననునప్పుడు చెవులకుండలాలిట్టి—కుండలా లనఁ గూడదు. నే నాఁడుదానను గాదా? చెవుల జూకా లిట్టి కదలునట్లు మొగమిట్టి రొసరొసలాడుచుఁ ద్రిప్పుకొనఁగ—పెద్దప్రాణమైన నీకెట్లుండును?—ఎట్లున్నదో యిప్పుడు చెప్పు! ఇదిగాక—వీథిలో నున్న యెవనివెంట్రుకలయుంగరాలనో వ్రేలియుంగరాలనో చూచి భార్య నైననే నిట్టి యుగిలింపఁ గట్టుకొన్నవాఁడ వైననీ కెట్లుండునో చెప్పు! నీవు గుటుక్కు మనఁగ నెత్తిమీఁద మునుఁగు వేసికొనుదానను నేనేనా? మూలగూర్చుండిముక్కిముక్కి మూల్గవలసినదానను నేనేనా? ఏపనికైన నెదురు వచ్చిన యెడలఁ దిట్లు తినుదానను నేనేనా? పంచపాళిలోఁ జెంగుఁ బఱచుకొని—దానిమీఁద వ్రాలి—నాగొంతు గోసితివిరా యని నిన్నుఁ దలఁచుకొని యేడ్చుచుఁ బడియుండవలసినదానను నేనేనా ఏమి తెలిసినదా?

**కాంతే**—తెలియ కేమి? తెలిసినది. నావలన మీ రెంతసంతాప మొందితిరో వినుటయే నాకు సంతాపకరముగ నున్నది.

రామ—సరే నేనిప్పుడు రామశాస్త్రిని, నీవు కాంతవు. ఇక్కడకు నేను మగఁడను, నీవు నాయిల్లాలవు. ఇక్కడకుఁ దిరుగఁబడినాము. మన మొకనికంటఁ బడకుండ నొకఁడు మనకంటఁ బడకుండ—నీ యాశ్రమమునకుఁ బ్రచ్ఛన్నముగ—మునిదంపతులవలె—ఉఁ. అగ్నికార్యములఁ జక్కఁబఱచుకొనుచు—ఉఁ.—ఉన్నమట్లు శేవో యున్నదే యున్నది కద—లేనిపోనివరుస లెత్తక—ఉఁ. ఎట్లో—యెట్లో—దినములు మనము దొరలింపఁగలిగిన రాఁగల మనము కృతార్థుల మగుదుము. మనపెద్దలు తరింతురు. మనవంశము వన్నె కెక్కును. నీమనుమలు మనుమరాండ్రు జందెము లోడుకుకొనుచు—విస్తళ్లు కుట్టుకొనుచు శిలలు దువ్వుకొనుచు నంట్లు తోముకొనుచు మాముసలమ్మయంతబుద్ధిమంతురాలు లేదని యుబుసు లాడుకొందురు. హిహిహీహీం "మాముసలమ్మగాన మాబోడితాతయ్యతోఁ గాపురము చేసినది కాని ఆ ఆ! మనమే యగునెడల నట్టిముసలిమగని మొగమునఁ జేయుడు నిప్పులు బోయుదు" మని నీమనుమరాండ్రు యౌవనపడుచులు వెకవెక లాడుచుండ విగతదేహమగునా యాత్మ దూరశ్రవణశక్తి చేనిట్టినీస్తోత్రపాఠములు విని కెవ్వన కేక వేయదా? హిహిహిహీం

కాంత—నన్నుఁగూర్చి మీకుఁగాని మావంశమునకుగాని యెన్నడును నివ్వారిముల్లంతయైన యప్రతిష్ఠ రాకుండఁ బ్రవర్తింపఁగల నను ధైర్య మున్నది. దైవకటాక్షముకూడ నుండవలయును.

రామ—మనఃపూర్వకసత్ప్రయత్నమునకు దైవము తోడ్పడకుండునా!

కాంత—అట్టిధైర్యముననే కాలక్షేపము చేయుచున్నాను.

రామ—కావున నేనింక కడుపునిండఁ దినవచ్చును గద? కంటినిండ నిద్ర పోవచ్చునుగద? ఈదిక్కుమాలిన యనుమానపు అంపపుకోత చేత నాకింక బలవంతపుచావు లేదుగద?

(నేపథ్యమున) ముసలిమూఢుఁడు చచ్చె గోవిందారామ, ముద్దులసతిచేత గోవిందారామ—

రామ—అయ్యో! అయ్యో! ఈయపశకునపుమాటయేమి! ఓసి,తీతువా! ఓజీలుగా! ఓగ్రుడ్లగూబా! ఓపులుగా! నీగొంతుక గోయ్య—

[కామమ్మ ప్రవేశించును.]

కామ—నాన్నగారూ! ఈమాత్రపాలస్యమున కెందుల కిన్నితిట్లు; తిరిగి మైలపడవలసివచ్చినది. మాయమ్మ వ్రాఁతపుస్తకముమీఁది యొకచిలుగులకాగితము నామీఁదఁబడినది.

కాంత—అమ్మాయీ! కాగితమువలన మైల యెట్లుపడితివి?

కామ—కాగితములు గుడ్డపేలికలతోఁ జేయుదురని నీవే చెప్పితివి గావా? తిరిగి స్నానము చేసి గుడ్డయార వేసికొని వచ్చునప్పటి కీయాలస్య మైనది.

రామ—కామీ! నీయాలస్యమునకు నేనేడ్చుట లేదు. ఏదో దిక్కుమాలినపాట పాడుచున్నా వేమి?

కామ—ఆఆ! నాన్న! అటు లందురా? పవిత్రమైన గోవిందారామ పాటలో నయోధ్యకాండలో దశరథమరణమునుగూర్చిన ఘట్టము పాడుకొనుచున్నాను. మీరుమాత్రము సుందరకాండ పారాయణమును చేయరా?

రామ—సమయనకు నా శ్రాద్ధముపాట బాగుగనే పాడితివి. నడుము లోటుక్కుమనిపోయినది.

కామ—ఇదిగో? జారి ఇదిగో త్రాటియాకు పుస్తకము.

(అక్కడనుంచును.)

రామ—సరే! ఇకఁ గూర్చుండెదను. అమ్మా—అమ్మా—(నడుముపట్టుకొని కూర్చుండును.)

(నేపథ్యమున) అమ్మా! అమ్మా!

కాంత—అబ్బాయీ! యేల?

(నేపథ్యమున) నాకీపద్యమున కర్థము తెలియ లేదు.

రామ—పేరిగా! ముకుంద శాస్త్రిని పిలువుమని చెప్ప లేదఁటరా?

(నేపథ్యమున) వచ్చుచునే యున్నాఁడు.

కాంత—నేను లోనికిఁ బోవనా?

రామ—ఇంకను మీయన్నయు నాతనితోడ వచ్చినయతఁడును స్నానమునకుఁ బోయి యింక రాలేదేమి?

కాంత—వత్తురు. ఇంతలోఁ దొందర యేమి? దేవాలయము లన్ని చుట్టఁ బెట్టుకొని మీయాహ్నిక ముగునప్పటికి రానే వత్తురు.

రామ—సరే! నీవు పోయి యతనితోఁ జెప్పవలసినరీతిగాఁ జెప్పెదవు కాదా?

కాంత—ఆ.

(నేపథ్యమున) అమ్మా? ఇంక రావేమి?

కాంత—ఇదిగో వచ్చుచున్నాను. (నిష్క్రమించును.)

కామ—పేరిగానితొందరకు మితి మేర కూడ లేదు.

రామ—పేరిగాని గూర్చి యేదో చెప్పెద నంటివి? ఎవ రక్కడ! కాలి చప్పు డగుచున్నది.

(నేపథ్యమున) నేను ముకుంద శాస్త్రిని.

ముకుం—(ప్రవేశించి) శాస్త్రులగారూ! నమస్కారము.

రామ—చిరంజీవి! చిరంజీవి! రావోయి శాస్త్రీ! నీవు లేకపోవుటచేత కుడిచేయి పడిపోయిన ట్లున్నదోయి! మంచి చెడ్డ కష్టము సుఖము కాసంతమాట్లాడుకొనుటకు మనసుకలిసినమనుజుడు లేక మతిపోయిన ట్లున్నది సుమా!

ముకుం—కామమ్మా! సావకాశముగఁ గూరుచుంటి వేమి?

కామ—కూర్చుండఁగూడదా? ఏమో! నాయిష్టము. కూర్చుండి యున్నాను. నాకేమి కూర్చుండుటతప్పా? నిలువఁబడియుండుట తప్పా? తెంపిపోసినముండను. నాకేమి యొకనియాసయా? హద్దా? ఏమి?

ముకుం—కాదమ్మా! ఇంటిపని విశేషముగ నున్నవానికి తెరపి యెట్లు కలిగిన దనుకొనుచున్నాను.

కామ—మీ కేమైన రహస్యములు మాటాడుకొనవలసినఁ జెప్పుఁడు! లేచిపోవుదును. ఛాకీనంగినంగినాలుకమడతలు పనికిరావు.

ముకుం—అయ్యయ్యో! మాకేమి రహస్యము లున్నవి?

రామ—కామీ! ముకుందశాస్త్రి యెట్టివాఁ డనుకొంటివి? నాకడుపున బుట్టినబిడ్డసుమా! కాని పేరిగానిమాట చెప్పు.

కామ—పేరిగాఁడు పెద్దవాఁడైనాఁడు. చెప్పినమాట వినఁడు. ఇఁక వానియాస మనము వదలుకొనఁదగినది. క్రమక్రమముగ మితి మీఱుచున్నాఁడు. చూచుచుండఁగనే యేటివడిని కొట్టుకొనిపోవుచున్నాఁడు.

రామ—ఎందుచేత! ఎందుచేత?

కామ—చదువు ముదురుచున్నది. చదువు ముదురుచున్నది. అప్పుడే ముదిరి పెంకుగానే అయినది. ఇంకేమున్నది. అంతకంటె మన వంటివారికిఁ గలుగుపుట్టిమునుక లేమి యున్నవి? అమ్మాయి చెరిసది. దాసు చెడినది. అశుభముశుభమెఱుఁగనికుఱ్ఱకుంక బ్రదుకు కర్థాస్నము చేసినది. పనిగత్తె యింక యేమికావలసినదా యని యొక్క పిపేరులాట పెట్టుకొని సగమై పోవుచున్నాను.

రామ—మగవానికిఁ జదువంతప్రమాదము లేదులే.

కామ—(గుండెలుకొట్టుకొని) అయ్యో! అయ్యో! కన్నవాఁడవు నీవే యిట్లందువా? నీవే వానిఁ గొంతు గోసెదవా? సవతితల్లి వానికిఁ

చదువు చెప్పి యెందులకుఁ బనికిరానిశుంఠను జేసి పారవైచుచుం
డఁగాఁ గన్నవాఁడవైననీవే వాని నీదుర్వ్యాపారమునుండి మర
లించి బాగుచేయకపోయినయెడల నిఁక వానిబ్రదు కేమికా
వలసినది?

ముకుం—(తనలో) ఆఁడువారికిఁ జదువు పనికిరాదని సిగ్గులేక పలుకు
మగవంటలుంట చేతనే దేశ మింతదురవస్థలోనికి వచ్చియుండఁగా
మగవాండ్రకుఁ గూడఁ జదువు పనికిరాదని పలుకునాఁడువిధవ
లవతరించినప్పు డిఁక నీయార్యావర్తదేశ మంత భగ్గున మండి
పోవలసినదే కాఁబోలు!

రామ—కామమ్మా! వాఁడు చదువుకొని చెడిపోఁడులే!

కామ—చెడనే చెడినాఁడు. చిన్నమెత్తు మిగులకుండఁ జెడినాఁడు. సం
ధ్య లేదు కద—పనస లేదు కద—కౌపీనము మాని కచ్చపోసి
దోవతి కట్టుచున్నాఁడు కదా—జందెమును మెడచుట్ట మాని
పొడుగు చేసినాఁడు కద—పూజకు మారేడుపత్రి తెచ్చుట మా
నినాఁడు గదా—గోళ్లు కొఱుకుకొనుట మొదలుపెట్టినాఁడు
గదా—అప్పుడప్పుడు తాంబూలము జాడించుట యారంభించి
నాఁడు గదా—వీధిలోకిఁ గాలికి జోడు లేకుండ వెడలఁడు గదా—
కృష్ణాజినముమీఁద బ్రక్క మాని మంచముమీఁదఁ బండుచు
న్నాఁడు గదా—మౌంజి మొలకుఁ జుట్టుకొనుట మాని స్తంభ
మునకుఁ గట్టినాఁడు గదా—అప్పుడప్పుడు తుబుకుతుబుకున ను
మ్మి వేయును గద—ఎన్ని యని చెప్పఁగలను! అయినయింటి
లోఁ బుట్టినబ్రహ్మచారిలక్షణ మిదియేనా?

రామ—నీవు చెప్పినట్టివి యన్నియుఁ దప్పులే కాని—చిన్నతనము.

ముకుం—బ్రహ్మచర్యమున నవి కేవల బాహ్యచిహ్నములు. అంతరచి
హ్నము లున్నవాని కివి లేకపోయినను బ్రమాదము లేదు.

శామ—సరే. ఆలాగని యూరకుండుదును. ఇఁక బొట్టు మానివేయును. చుట్ట గాల్చును. మీసము లుంచును. తల కత్తిరించును. కల్లు ద్రావును. మాంసము దినును. ఇదివఱకు రెండుమనువులు గట్టుకొని యిప్పుడు మూఁడవదానికి సిద్ధపడినముప్పదితొమ్మిదేండ్లబాలవితంతువును గట్టుకొనును. పతిభ్రష్టుఁ డగును. అంతటితోఁ గూడ శాంతిపడియుండక—సకుటుంబముగ మాలవాండ్రలోఁ గలిసిపోవును. మహనీయులైన మంచెనరామశాస్త్రులవారికుటుంబ మెక్కడ నుండవలసినగతి పట్టుననఁగ మాలపల్లెలో—అదియైన మాలపల్లెలోఁ గొంత కొనసు—వర్ణముచే మాలవాండ్రగుటవాటు భ్రష్టతచే మాలఁడైనయీవంశనాశకుని వేలికగఁ జూచి తాము కోసినగొడ్డును ముట్టనీయక యమ్మవారిజాతరలలోని వచ్చుబల్లిలోఁ జాలియక తృణీకరించి మొగసిమొగసి కొట్టి కుక్కనుజూచినకంటె హేయముగఁ జూతురు.

రామ—నీవు సహేతుకముగనే చెప్పుచున్నావు. నీదూరదృష్టికి మెచ్చఁదగినది.

ముకుం—(తనలో) ఈశుద్ధాజ్ఞానస్వరూపమున కీమహానుభావుఁడే మూలాధారతత్త్వము కావున శిరఃకంపము సేయుచున్నాఁడు.

శామ—నాన్నగారూ! నామాట లిప్పుడు మీకు నచ్చవు. అనుభవములోనికి వచ్చునపుడుగుండెలుచీల్చివేయకమానవు. అందుకొఱకే-అందుకొఱకే—ఇప్పుడు నాకు మఱింతస్పష్టముగఁ దెలిసినది. మీయల్లుఁడు—నిక్షేపరాయఁడు—చచ్చిస్వర్గమున నున్నాఁడు మంచితద్దినాలవేళ జ్ఞప్తికి వచ్చినాఁడు—(కన్నులు దుడుచుకొనుచు) చదువుకొన్నవానిమొగము జూచునరికి మైలపడినట్లు స్నానముచేసెడివాఁడుగదా! ఆమహారాజునకుఆగుణాలగురువ్రస

చదువనఁగనసహ్యము—కారము—మంట-ఓఘుయిత్యము—రోత—ప్రాటాకుపుస్తకము చూచుటోడనే తలపో ప్రారంభముకావలసినదే కదా? ఆమహానుభావునితత్త్వవైచిత్ర్యమేమో నేను కాపురమునకు వెడలినతరువాత—హా! తలఁచుకొన్న గుండె పగిలిపోక మానదు—నేననఁగఁ బ్రాణము—ఏ ఏ (ఏడ్చును.) అందులోఁ గూడఁ జదువు సంపర్కము నాకెక్కడను లేకపోవుటచేత—నుతింత ప్రాణము—మొదటిసారి కాపురమునకు నేను వెళ్లినప్పుడు కుడికాలితో గుమ్మముదాటవలయును సుమా యని యందఱు చెప్పుచుండ నే నెడమకాలితోఁ దాఁటితినఁట! నన్నుచూచి ఆయన పెద్దచేటంతమొగము చేసికొని యుప్పొంగి పోయినాఁడు. అప్పటికిఁ బదునాలుగేండ్లపడుచునైన నేను కుడికాలేదో యెడమకాలేదో తెలిసికొనలేకపోవుటయే కాక చెప్పి వ్రేలుపెట్టి పొడిచి చూపించినను దెలియలేనంత శుద్ధమూఢురాలనుగదా యని సంబరముచేత నుబికియుబికి యొడలు పట్టలేక నాయదృష్టముకొలఁది నాకు సరిపోయినదానవే దొరకితి వని మహానందము నొందెను. అప్పటి యాయనమొగము కన్నుల నిప్పటికిఁ గట్టినట్లున్నది. ఏ ఏ (ఏడ్చును) రాగిబుడ్డిముంతలాగున—నెత్తిగ—(ఏడ్చును) నాతలవెంట్రుకలు మిక్కిలి గరుసయి కొయ్యదువ్వెనకు లొంగక పోవుటచేత గొరకొమ్ముదువ్వెనను గొనిపెట్టినారు. ఒక్కసారియైనను దానితో దువ్వుకొనలేదు. ఏది ఆరాత్రియే జ్వరమారంభము మరునాఁటితో నన్నియుఁ దీఱినవి.—(ఏడ్చును.)

రామ—శాస్త్రీ! భర్త్రయం దింత ప్రేమమున్న దానిని నేను గనలేదు అతనికాలికఱ్ఱజోడును—జందెములకదురును—పొడుముకుండును—చిటిచాపయును—మఱి దేనినో—మఱి దేనినో—

జాగ్రత్త పఱచుకొని దినమున కొక్కసారి వానినన్నిఁటిని జూచి కన్నులనీరు గ్రుక్కుకొనుచుండును. అమ్మో! నీకొమ్ముదువ్వైన జూచినట్లు లేదు. అది యెచ్చటనైనఁ బారవేయలేదు గద!

కామ—ఆ! మీవీఁపుమీఁద తామరపాకంతమట్టునకు వ్యాపించిన తామరను పటి యాదువ్వైనతోఁగాక వేనితో గోకుచున్నా ననుకొంటిరి.

రామ—ఆలాగా?

ముకుం—వీపుపైఁ దామర కడుపుపైఁ గూడ వ్యాపించునపుడు గాని మువ్వైన మీకంటఁ బడుటకు వీలు లేదు.

కామ—తీఱఁ జెప్పవచ్చిన దేమనఁగ—చదువనుదాని—నంతపట్టుదలతో—నంత దీక్షతో — నంతపరాకాష్ఠతో—నంత ద్వేషముతో నిల్లు కాదుకదా గ్రామమైనఁ జేరకుండఁ దఱిమి తఱిమి కొట్టవలసినదానికి మాఱుగా—నింటిలో భార్యను గొడుకును పిశాచము లావహించి తెయితక్క లాడించుచుండ—మీరు వాండ్రకు ప్రక్కపాటగఁ జదువు మంచిదే యని పాడఁదలఁచితిరా? అమ్మజోలి నాకెందులకు—చెప్పినమాట వినకపోవుట చేతనే మీ రామెను వదలికొనినారో మీకుఁగూడ నీమాలకూడిష్టమై యూరకుండిరో నాకుఁ దెలియదు గాని, కుఱ్ఱవాని నుపేక్ష చేసినఁగొంప కూలిపోదా?

రామ—కామీ! పోనిమ్ము—ఊరకుండుము.

కామ—ఆలాగే—నానోరు కుట్టుకొందును. నాకన్నులలో మట్టి గొట్టుకొందును. నాచెవులలో లిద్దెలు కొట్టుకొందును. నాకెందుల కీరవ్వ—ఈరట్టు! ఈరాపిడి—ఈరాద్ధాంతము. నా యొక్కపొట్ట కొక్కపూట కూడే లేకపోవునా? చేతు లరిగి పోవునట్లిండ్లు దోమి, ఱెక్కలు ముక్కలగునట్లు నీళ్లుదోడి,

నడు మీాడ్చుకొనిపోవునట్లు ముప్పొద్దులను కుంచెడుబియ్యపు బిండె వార్చి, గేదెకు మూఁడుతవ్వలయులవలు రుబ్బి,యింటిలో నడ్డమైనబానిసతనమును జేయుచున్నముండకు పూటకుఁ బట్టె డన్నము పడవేయుట విశేషమా? నాకెందుల కీసంత— ఈ చదువు గోడన— ఈసాధింపు. ఆవిడె యన్నినగలుఁ సింగారించు కొని ఆకోమటికుంకకు రాత్రి వడ్డించుచు నింక నింక గుస గుస లాడిన సరే— ఈకుట్టుగుంటడు— పెద్దవాఁడైనతరువాత నగ్ని దేవునిచే నింద్రాదిదేవతలకు హవిర్భాగములు పంపించవలసిన వాఁడు— అట్టి యీజేనెడుశుంఠ— ఆకోమటివానిచేత— రెండు నాటకములు గాదు పదునాల్గుగూడఁ— దనయమ్మవారికొఱకుఁ దాను బట్టించుకొనివచ్చిన సరే— నాకేమి?

రామ— అయ్యో! అయ్యో! కామీ! కామీ!

కామ— (పోవును.)

రామ— (కాళ్లు చాచుకొని) నాకొంప మునిఁగినదోయి నాయనా! నా గొంతుదెగినదోయిబాబూ! నాగుండె లవిసిపోయెనోయి తండ్రీ! నాప్రాణ మెగిరి పోయినదోయి దేవుఁడా? ఏ ఏ ఏ ఏ (ఏడ్చును)

ముకుం— ఏల యీపరితాపము? ఊరకుండుఁడు!

రామ— నాప్రక్కలోఁ ద్రాఁచుపామురా బాబూ! నామెడలో గండమాలపుండురా నాయనా! నాతలపై బ్రహ్మజెముడుకంపరా తండ్రీ! నానోటిలో నుల్లిపాషాణమురా దేవుఁడా! నాచెవులలో రెండుతలలపామురా తండ్రీ! నాగుండెలలో బాకుపోటురా బాబూ! నావంశమునకు వేరుపురుగురా నాయనా! నామగతనమునకు గరిగమ్మకోతఁరా దేవుఁడా! (ఏడ్చును.)

ముకుం— ఏమిటి యీవెట్టియేడుపు! ఎవరైన వినుదురనియైన లేదా? ఊరకుండుఁడు.

రామ—అయ్యో! అయ్యో! ఊరకుండి యిప్పుడు చేయవలసిన దేమి? ఉరిపోసుకొననా?

ముకుం—తొందర లేదు. శాంతించి బాగుగ యోజించుకొనుడు—

రామ—అయ్యయ్యో! అయ్యయ్యో! ఇఁకఁ జావవలసినమార్గముతప్ప నీక యోజించుకొనుట దేమున్నది? పేరిగా! పేరిగా!

(పేరయ్యశాస్త్రి ప్రవేశించును.)

పేర—నాన్నగారూ! ఏల పిలిచితిరి?

రామ—ఏమి చేయుచున్నావు.

పేర—చదువుకొనుచున్నాను.

రామ—నీచదువు సంతకుఁ బోవ! నీచదువు చట్టుబండలు గాను! నీచదువు కాల! నీచదువు మండ! నీచదువుకొనుట—చదువుకొనుట నీసవతితల్లిముండకు—సవతితల్లిముండకు సరసుని సంపాదించుటకా? నీగొంతు కొయ్య! నీకదుపు చీర! నాకడుపుఁ జెరుపఁ బుట్టుటయే గాక చదువుకటి యేడ్చి నావంశము—నాప్రతిష్ఠ నాపేరు—నాపరిశుద్ధతఁ జెఱుపఁ బుట్టితివా? చావు! చావు! ఊఁఁడుఁ. (కొట్టును.)

పేర—నే నేమి చేసితిని? నే నేమి చేసితిని? ఏఏఏ (ఏడ్చును.)

రామ—ఏమి చేసితివా? నీచేతిలోనిది యేమి?

పేర—నాటకము.

రామ—నీయిల్లు వల్లకాడు గాను! దేవాలయములోనికిఁ గుక్కపిల్ల యెందులకురా? యజ్ఞశాలలోనికిఁ గళాశాస్త్ర మెందులకురా? సాలగ్రామసంపుటములోనికిఁ జుట్టపీకె యెందులకురా! నాపవిత్రమైనశ్రోత్రియపుఁగొంపలోనికి (తలఁగొట్టుకొనుచు) అయ్యయ్యో! నాటక మెందులకురా? (కొట్టును.)

ముకుం—రామశాస్త్రిగారు! ఏమి యీపిచ్చి. వాని నట్లు కొట్టెద రేల? చాలుచాలు! నాటకముల నట్లు దూషించెద రేల? ఎంత మతి లేకుండ నుంటిరయ్యా!

రామ—శాస్త్రీ! నీ వూరకుండుము. ఎప్పు డీలాగుననే చెప్పితివి. పేరిగా! నాటకమునకు మీకోమటిబాబునకు విలువ నిచ్చితివా?

పేర—మామామయ్య యిచ్చి నాకొకటి, మాఅమ్మ కొకటి కొని పెట్టినాఁడు.

రామ—ఏమి చేయుచున్నావు?—ఒసే—ఎవ రక్కడ—మాటలాడ వేమి—ఊఁ—

(కాంతమ్మ ప్రవేశించును.)

ఊఁ! ఎందుచేత! ఎందుచేత! మాట లాడవేమి?

కాంత—నాకేమో బోధపడకున్నది.

రామ—నీకు మాటలలో బోధపడదు. నీమొగ మీడ్వ! నిన్ను బలి వేసుకొనిపోవ! ఎందుచేత? ఎందుచేత? మాటలాడ వేమి? (కొట్టును.)

ముకుం—(రామశాస్త్రి చేయిపట్టుకొని) ఊరకుండవయ్యా! నేర్చికొని పోయినావు! నియేం జ్ఞాననికి వచ్చినవి? సిగ్గులేక పవిత్రచరిత్రమైనభార్యను గొట్టుచున్నావు!

రామ—కొట్టవలయునా! కోయవలయునా! చీరవలయునా! చివుకుఁగఁ గొట్టవలయునా! ఉండు! శాస్త్రీ! ఉండు. నన్ను ముట్టుకొనిన మొదల నీవు బ్రాహ్మణుఁడవు కావు. ఊఁ. చెప్పు. ఎందుచేత! ఎందుచేత! అంతయుఁ గలిపియాఱువేలరూపాయలసొమ్ము నాయొద్ద లాగికొని నాకు రెండవముండవు కాకపోయితివి! ఆఱణాలనాటకముకొఱ కాసపడి గడ్డితిని—కోమటివానిని రెండవమగనిగఁ గట్టుకొంటివా? చావు! చావు! కొట్టు! తన్ను

ఈడ్చు! (కొట్టును) నిన్నరాత్రి తలదువ్వుకొని, పువ్వులు ముడుచుకొని, జలతారుకోకఁ గట్టుకొని, యెప్పుడు లేనిది నగలన్ని సింగారించుకొని గులుకు గులుకు మనుచు నాతనికి వడ్డించితివా?

కాంత—ఆ. కామమ్మ మడిగట్టుకొన్నది. నన్ను వడ్డించుమని చెప్పుట చేత నేనట్లు చేసితిని.

రామ—వడ్డించుమని చెప్పినది గాని యతనితో గుసగుసలాడు మని, గుటగుటలాడుమని, వెకవెకలాడుమని చెప్పినదా? (కొట్టును)

ముకుం—శాస్త్రిగారూ! మీభార్య పరమయోగ్యురాలు కావుననే మీయుల్లరులు, ఆజ్ఞలు, దెబ్బలు, తన్నులు సాగుచున్నవి. ఆమె సహించినకొలఁది మీకుఁ దామస మధిక మగుచున్నది. ఆమె దుష్ప్రవర్తనము గలదియే యగునెడల నామెయడుగులకు మడుగుల నొత్తుచు నామెయీసడించికొట్టినను గూడఁగూడ దేవులాడుచు మీఁద నుమిసినఁ దుడిచికొనుచు నామెచేయుదుష్కార్యములు కనులఁ బడినను జూడనట్లు నటించుచు, చచ్చియే యుండవలసివచ్చును. అదియైన మీ రాలోచించుకొనుఁడు.

రామ—ఏమిమాటలాడవు? మగఁడు నాటకము కొనియియ్యకపోవుట చేత నాటకముకొఱకు మగనిని దెచ్చికొంటివా? ఊఁ. అతనితో నేలగుసగుస లాడితివి?

కాంత—గుసగుస లాడలేదు. గట్టిగనే మాటలాడితిని. (తనలో) ఓపరమేశ్వరుఁడా! నాబ్రదుకు కిఁక నింతయేనా?

రామ—అతనితో నీ కేమిమాట లున్నవి? అతఁ డేమి నీసోదరుఁడా! నీతండ్రియా!

కాంత—ఔను. నాసోదరుడే; పనసకాయకూరలో నావ పెట్టితిరా? యని యడుగ నాకుఁ దెలియదని నేను చెప్పితిని.

రామ—ముకుందశాస్త్రీ! చూచితివా కోమటివాని చమత్కారము! పనసకాయకూర శ్రాద్ధయోగ్యమగునన్నవు. వార్ధకముచే నేను నట్లే. ఆవకు వడి—తెవతెప—హెచ్చు. పడుచుదనమున మిటమిటలాడుచున్న దీనికి నట్లే; పనసకాయకూరలో నావ యేల పెట్టినారనఁగ—చావునకు సిద్ధమైన ముసలిముండకొడుకున కేల? నవనవలాడు పడుచుపెండ్లా మేల యని నాటకాలుచదివియేడ్చిన నవనాగరికుఁడు కావున నిట్లు చమత్కరించినాఁడు.

ముకుం—ఆహా! నాకేడుపు పోయి నవ్వు వచ్చుచున్నదయ్యా! పనసకాయకూర శ్రాద్ధయోగ్య మగుటచే మిమ్ముఁ బనసకాయతో నాతఁడు పోల్చి యుండలేదు. ప్రత్యక్షముగ మీరు పనసకాయయే ఘనపాఠకు లగుటచే. మీరు పనసయే కాయముగా గలవారు గావున పనసకాయ లైరి.

రామ—అయ్యో! అయ్యో! ప్రత్యక్షముగనే—బహిరంగముగనే యెత్తిపొడిచినాఁడు. ఇంక నిది—ఈనెఱజాణ—ఈవగలాడి—ఈరావణకథావళి—యెంతచాకచక్యముగఁ బ్రత్యుత్తర మిచ్చినదో చూచితివా! పనసకాయకూరలో నావపెట్టిరో లేదో తా నెఱుఁగదఁట! తానే యావ యైనప్పుడు తనకుఁ దెలియక పోవుటయేల? అనఁగ—నేను నామగనిని చూడలేదు. ముట్టలేదు—అంటలేదు. తాఁకలేదు. స్పృశింపలేదు. మగఁడెవఁడో నే నెఱుఁగను. నే నెవతెనో మగఁ డెఱుఁగఁడు. అతనిని మగనిగ నెంచలే దనఁగ నిఁక నర్థ మేమి? నీవే నామగఁడ వనికాదా! ఇదిగో ఇది యిట్లు చమత్కరించినది. చనువు! చనువే యింతకొంపఁ గూల్చినది. కామిముండ కామిముండ, శుద్ధసత్యస్వరూపిణి; దానినోటనుండి వచ్చినవి వేదాక్షరములు. ఏమే! ఈకోమటి మీయన్నతో మన గ్రామమున కేల రావలయును?

కాంత—నాకుఁ దెలియదు.

రామ—పేరిగా! నీ వెఱుఁగుదువా?

పేర—మాయమ్మను దీసికొనిపోవుటకు—ఏ ఏ (ఏడ్చును.)

రామ—అయ్యో! అయ్యో! లేవఁదీసికొని పోవుటకే? ఏదీ కఱ్ఱ! ఏదీ కఱ్ఱ! (కఱ్ఱ రెండుచేతులతో నెత్తి కాంతమ్మతలపైఁ గొట్టఁబోవును.)

ముకు—ఆ! ఆ. అమ్మా! అమ్మా! కఱ్ఱను చేతితో నాఁపుకొనుము.

కాంత—(తలపైఁ బడకుండఁ గఱ్ఱను బట్టుకొనుచున్నది.)

రామ—అయ్యో! అయ్యో! కామిముండా! కామిముండా! రావే! రావే! నీయమ్మనన్నుఁ జంపుచున్నదే!

[కామమ్మ ప్రవేశించును.]

కామ—నాన్నగారూ అదేమి? అదేమి?

రామ—(వగర్చుచు) ఏమియు లేదు. ఏమియు లేదు. నీవు చెప్పినట్లు కోమటి మీయమ్మను లేవఁదీసికొనిపోవుటకే వచ్చినాఁడని పేరిగాఁడే చెప్పినాఁడు.

పేరి—నేనట్లు చెప్పితినా? నేను సగము చెప్పుచుండఁగానే మీరు తొందరపడి యమ్మను గొట్టనారంభించితిరి.

రామ—ఇప్పుడు చెప్పు!

పేరి—మాయమ్మను దీసికొని పోవుటకు మామామయ్య మనగ్రామము వచ్చుచుండఁగ నీగ్రామము కోమటికిఁ గ్రొత్త దగుటచే మామయ్యసాహాయ్యమును గ్రహించి కూడ వచ్చినాఁడు. ఇక్కడ నేమైన పుస్తకములు విక్రయ మగునేమోయని వచ్చినాఁడు. ఈతఁ డీనాలుగైదు జిల్లాలలో నన్నిగ్రామములలోఁ గూడ దిరుగువాఁడే నఁట! ఎవరో యెచ్చటనో నాటకములు చేయువారున్నారఁట! ఆయనవలన నితఁడు నెల కిరువదిరూపాయల

ము:ను, భత్యమును ప్రయాణవ్యయము:ను గ్రహించి ప్రతిగ్రామము నీరీతిగనే తిరుగునఁట!

శాను — ఎక్కడనో నాటకములు చేయుచు న్నారని చెప్పితివే! ఆ నాటకములు నీవేల చేయవలయు నని యానాటక కవి నెక్కటి యీడ్చి కొట్టినయెడల నాటకము:లు చంకఁబెట్టుకొని గ్రామగ్రామములను దిరుగుచున్న యీకోమటికి నీకోమటిని రొంటఁబెట్టుకొని వచ్చిన నీవరామయ్యకుఁ గూడ బుద్ధివచ్చి యుండును.

కామ — నాన్నగారూ! కవిని గొట్టవలయునని మీరేమో మాటవరుస కాడితిరి కాని నిజముగానే — మీయల్లుఁడు — ఆయన కీవెఱ్ఱి వేషాలు గిట్టవు కాదా! కఱ్ఱ తిఱుగవేసి యొకకవిని చాకలి వాఁడు గాడిదను కొట్టినట్లు కొట్టినాఁడు.

వీర — అక్కయ్యా! అక్కయ్యా! బావ యెట్లల కొట్టినాఁడు?

కామ — ఏమి లేదు — ఇదే వేళ — ఇంకా భోజనము కాలేదు — ఆ వేళఁ బ్రాయశ్చిత్త పాడ్యమి యగుటచేత మీబావ క్షౌరముచే యించుకొన్నారు. పంచగవ్యములోనికిఁ గొబ్బరి ... నేను గడపమీఁద భళ్ళునఁ గొట్టుటయు న పెళ్లునఁ గఱ్ఱమీఁదఁ గొట్టుటయు

వీర — ఎందులకుఁ గొట్టెనో చెప్పవా?

కామ — మీబావ యింకా స్నానము ము కట్టుకొని పొడుము చేయుచ యుండఁగ నెవఁడో యొకకవి ; పద్యమమ్మా! జప్తి లేదు — లకు? “ఛీ,, అనుసరికి నోకు

డు? జ్ఞాపకము వచ్చుచున్నది. ‘‘నస్యము శీతమత్త గజనాశన’’ అనుసరికి—ధ్వనినాశనము—కవిత్వనాశనము — వంశనాశన మగున ట్లొక్కదెబ్బ యీడ్చి కొట్టినాఁడు.

రామ—కామమ్మా! ఇది మనకు సంతోషసమయము కాదు. పేరిగా! ఆకోమటి యీగ్రామమునుండి తిరిగి యెక్కడకుఁ బోవునోం?

పేర—తిరిగి మామయ్యతో మాతాతగారి యూరే పోవునఁట!

రామ—తిరిగి యాతఁ డక్కడ కేల?

పేర—బట్టలపెట్టెయు, గ్రంథములపెట్టెయు మామయ్యయింటిలోనే యున్నవఁట! అవి తీసికొని అక్కడనుండి యెక్కడకుఁ బోవునో తెలియదు.

రామ—కామీ మీయమ్మ పుట్టినింటికి బోవునెడల—పేరిగా! నీవు మీయమ్మయు లోనికిఁ బొండు.

[పేరయ్య కాంత—నిష్క్రమింతురు.]

రామ—కామీ! మీయమ్మ పుట్టినింటికిఁబోవునెడల నీకోమటిపిశాచము మీయమ్మకుపపతియై, మీకుసవతితండ్రియై, నాకుషడ్డకుఁడై యీమెతోఁ గూడఁ బుట్టినింటివఱకుఁ బోవలసినవాఁడేకద! ఆపైన ...తో అక్కడనే యుండునో తెలియదుకద! ముకుం ...యోజించవలసిన యంశమేదనఁగ దీనిని బుట్టి ...నీయభిప్రాయమా?

...ముస కొక్కనితో యోజనపనియేమున్నది?

...ను.

...పెదవివిఱువఁ దగినది కాదు. పెద్దపుట్టిము ...ది. ఈమూఁడుసంవత్సరములనుండియు ...రుచు ననేకపర్యాయము లీతఁడువచ్చి ...ంక కల్పించి జరుపుకొనుచువచ్చితిని.

ఈసారికూడవచ్చినాఁడా. నాతోమాటలాడనేలేదు. భోజనసమయమునకు సరిగ వచ్చి యదికానిచ్చుకొని పోయి తిరిగి కనఁబడకుండ నున్నాఁడు. భోజనసమయమందైన రోసరోసలాడుచున్నాఁడుగాని నాతో మాటలాడకున్నాఁడు. పేరిగానిచేత నాకురాయబారమేమనఁగ— "చెల్లెలినిదీసికొని పోవుటకువచ్చితిని— ఈసారిపంపకపోయిన యెడల జరుగవలసినది చాలయున్నది" ఇవేమాటలు!

కామ—జరుగవలసినది చాలయున్నదని యన్నాఁడా? దొంగముండకొడుకు వానిని నమ్ముటకు వీలు లేదు.

రామ—ఎందుచేత?

కామ—నిన్న రాత్రియాతఁడు కోమటితో నిమ్మళముగఁ జెప్పుచున్నాఁడు నేనుపాణక చాటునఁ గూర్చుండి యెలుకబోనులో రొట్టెగట్టుచు వింటిని "రేపటి తంతునకుఁ గావలసిన సామగ్రియంతయు నీ రాత్రియే సిద్ధపఱుపవలసియున్నది. కొన్నియక్కడఁగాని— ఏది? శ్మశానమనియభిప్రాయము కాఁబోలు!—దొరుకవు. ఇఁక దయదలఁప వలసిన పనిలేదు. ఎక్కడికి—ఏదోకొంతకాలము కాపురమైనదికదా!," ఇవేమాటలు.

రామ—అయ్యో! అయ్యో! వింటివా శాస్త్రీ!మాసూరయ్యబావగారికి నాపైనభిమానము. నాయిల్లువల్లకాడుగాను. నాపైనభిమానమెందులకు? చెల్లెలియందు—కూడఁ బుట్టినచెల్లెలియందు—నిక్లేదు చున్నది. సంవత్సరమున కొకసారియైన నంత పసపుకుంకుమ యివ్వవలసినవాఁడు దాని పసపును గుంకుమను భగ్నముచేయఁదలఁచి యున్నాఁడు; దాని శిరోజవృద్ధికైదైనసుగంధతైలము నీయవలసినవాఁడు—మాటవరుసకంటెనిగాని వాఁడిచ్చినను వ్రాయుటకు నే నొప్పుకొనను సుమా! దాని తలగొరిగించుటకు సిద్ధపడియు

న్నాఁడు. ఈలాగుననున్నది. అక్కడకు నొక యెత్తుచేసినాఁడు మాయాయనకు నన్నుఁ బంపించవలయునని యేయున్నది; నాకిప్పు డిల్లువదలి వచ్చుటకు వీలు లేదని మాఆవిడ చేతననిపించుట కేర్పఱచితిని గాని యీనాటకము గొడవలోనది చెడినది.

ముకుం—ఇంత బాధ యేల పంపరాదా!

రామ—సరి సరి. వచ్చినట్లేయున్నది. ఎవరో తలుపుగొట్టుచున్నారు.

(నేపథ్యమున) రామశాస్త్రిగారూ!

రామ—ముకుంద శాస్త్రి! నీవుపోయి యాతఁడెవఁడో, యెందులకు వచ్చెనో కనుఁగొనిరమ్ము.

(ముకుందశాస్త్రి నిష్క్రమించును.)

రామ—అయ్యయ్యో! జపము లేదు పారాయణము లేదు ఆచమనమైనఁ జేయకుండ నటులే కూర్చున్నారు.

రామ— ఆచమనము లేదు, అగ్ని కార్యము లేదు. అన్ని యనుగంటినవి. ఆయువున కాశ్వాసాంతము కావచ్చినది. కాని—ఆచమనము చేసి కేశవ—నారాయణ—మాధవ— (లోపలగొణుగుకొనును.) త్రివిక్రమ—ఉ—ఉ—ఉ—హృషీకేశ ఉ—ఉ—ఉ—సంకర్షణ—ఉ—ఉ—ఉ—ఓరిపేరిగా!

రామ—నాయనా! యిరువదినాలుగు కేశవనామాలలో నిరువదియైదవది కూడ పేరిగా యంచునేల పెట్టవలయును.

(నేపథ్యమున)ఎందులకు?

రామ—కిటికితలుపు తీసినచప్పుడైన దెందుచేత?

(నేపథ్యమున) అమ్మ పెట్టెతీసినది.

రామ—సరే—కృష్ణాయనమః (లోపలగొణుగును) (ఆచమనము చేసి) కేశవ—నారాయణ—మాధవ—ఉ—ఉ—ఉ—(గొణుగును)

(ఆచమనము చేసి కేశవ—నారాయణ—మాధవ ఉ—ఉ—ఉ
మధుసూదన—ఉ—ఉ—ఉ—ముకుంద—ఉ—

(నేపథ్యమున) ఇదిగో వచ్చితిని.

ముకుం—(ప్రవేశించి) శాస్త్రిగారూ!

రామ—హరయే శ్రీకృష్ణాయనమః కాని చెప్పను.

ముకుం—మీ బావగారొక లేఖను వ్రాసిపంపినారు.

రామ—ఊరిలోనున్న వారికి లేఖ యేల?

ముకుం—ఇదిగో చూచుకొనుఁడు!

కామ—నాన్నగారూ! కాగితము కాఁబోలు తాఁకకుఁడు.

రామ—శాస్త్రీ! నీవు చదువవయ్యా!

ముకుం—ఈరాత్రి మా చెల్లెలిని నాతోఁ బ్రయాణము చేయించెదరా? లేదా? చేయించకుండు నెడల—కాఁదగినదేదియో యగుటకు సిద్ధముగ నున్నది. నేను మీయింటికి భోజనమునకు రాను. వెంటనే జాబు వ్రాయవలయును.

రామ—ఈయుత్తరమిచ్చునప్పుడాతఁ డేమి చేయుచుండెనో నీవు కనుఁగొంటివా?

ముకుం—అడిగితిని. పసపు — కుంకుమ వసంతము — మొదలైన వస్తువులతో నేదియో చదువుచుఁ దుమ్ములమ్మ గుడిలో కోమటితోఁ గూర్చుండినాఁడు.

కామ—నేను జెప్పినమాటనిదర్శనమైనదా?

రామ—నీమాటనిదర్శనమగుటకు నేనాశ్చర్యమందుచుంట లేను. మీయన్న యెందులకింక రాలేదని నేనయిదారు గడియలకిందట మీయమ్మనడుగ—నన్ని దేవాలయములు జక్కఁబెట్టకుండ వచ్చునా యని పలికినది. అప్పటికి నాకేదియుఁ దెలియనే లేదు. చూచితివా ముకుందశాస్త్రీ! నాభార్యకుఁగూడ నీనికుంభిలా హాలామతం

త్రము తెలియును. నాబావనన్నుఁ జంపునని నేననుకొంటినిగాని నాభార్యయే యాతని నిందులకుఁ బ్రోత్సాహ పెట్టుచున్నదని తెలియకపోయితిని. హా! ఎంతప్రారబ్ధము! అకాలపు వెట్టిముండ కొడుకనఁగ—నీవు—నా ప్రక్కలో మరణదేవతయైన భార్య నెట్లేలు కొనియాడితివి? ఇఁకఁజాలు. కామీ! ఇఁక నాముందుగతి యేమికావలసినది?

కామ—ఎంతధనమువ్యయమైనసరేకాని యీసారిమాత్రముచదువురాని దానిని గట్టుకొనవలసినదని నాయభిప్రాయము.

రామ—ఈసారిదేనినో యొకదానిని గట్టికొన్నదనుక ఘటము నిలుచునో లేదోయని యేడ్చుచున్నాను.

ముకుం—(తనలో) ఘటము నిలువకపోయినయెడలఁ గట్టుకొనకుఁగట్టింపవచ్చును.

రామ—ముకుందశాస్త్రీ! ముందుమాటకేమి? కర్మసూత్రమెట్లో యట్లే జరుగునుగానిఇప్పటిసంగతి కేమాలోచించితివి? దాని పంపుటా? లేకమానుటా? ఏమికామీ! నీవేమందువు?

కామ—ఆమెనుబంపకపోయినయెడల మీకిక్కడచావుతప్పదు. బావయ్యమంత్రమువలన—పంపినయెడలఁ గోమటివానితంత్రమువలన—నక్కడనదియొకచావు. అదియుఁదప్పదు. ఈ రెండుచావులలో ముకుందశాస్త్రి కేచావిష్టమో యట్లేచేయవచ్చును.

ముకుం—చావునడుమ నాకిష్టమగుటయేమి? నిక్షేపములాగునఁ బండుగకుభార్యను బుట్టినింటికిఁదీసికొనివెళ్లుటకు బావరాఁగ—ఇక్కడచావేమిటి? అక్కడచావేమిటి? మతిలేనిమాటలు! అట్టిసందేహమున్నయెడల మీరుఁగూడఁబోయినాలుగుదినములుండి తిరిగి మీభార్యను దెచ్చికొనుఁడు.

రామ—ఇదిబాగుగనే యున్నది. ఈయూహము నాకుఁ దోఁచలేదు. కాని మఱియొక యేర్పాటుకూడ నుండవలయును. కోమటివాఁడు మాతోఁ గూడ రాఁగూడదు. మేము ముగ్గురమే ప్రయాణము. కోమటివాఁడుగూడ వచ్చునెడల నేనుజచ్చినసరేకాని దానిని బంపను—

ముకుం—బాగుగనేయున్నది. ఈసంగతులు వ్రాసి యాతనికిఁ బంపుఁడు!

రామ—ఇవి వ్రాయఁదగినవికావు. నామాటవిని నీవేపోయి యాతనితో నన్నిసంగతులు నచ్చచెప్పవలయును. ఆతఁడు మంత్రశాస్త్రమున గట్టివాఁడు. నేను బాగుగ నుండునట్లు, నాభార్య చెడకుండునట్లు నీవే యాలోచించి యేర్పాటుచేయుము.

కామ—నాన్న! నీవత్తగారింటికి వెళ్లఁదలఁచితివి గదా! మాగతి యిక్కడ నేమికావలసినది?

రామ—నాలుగుదినములుండి యమ్మను వెంటఁ బెట్టుకొని తిరిగివత్తును గదా! ఇంతలో భయమేమి?

కామ—మాభయముకొఱకు మేమేడ్చుటలేదు. నీకేమిభయము సిద్ధించునోయని నేనేడ్చుచున్నాను.

ముకుం—అంతయేడు పెందులకు? మీనాయన శ్వశురగృహమునకుఁ బోవుచున్నాఁడు గాని శ్మశానమునకుఁ బోవుచున్నాఁడా? భార్య యేమగని జంపునందువేల? విధవలందఱును మగనిజంపినవారేనా?

రామ—ముకుందశాస్త్రీ! నీవుపోవలయును.

ముకుం—సరే. పోకతప్పునా? (నిష్క్రమించును)

రామ—అమ్మా! రెండవపర్యాయ మాచమనము చేసితినా?

కామ—చేసినట్లేయున్నది.

రామ—అట్లయినసరే (ఆచమనముచేసి) కేశవ—నారాయణ—మా
ధవ—త్రివిక్రమ—ఉ—ఉ—ఉ—పద్మనాభ. ఉ—ఉ—
ఉ—అచ్యుత ఉ—ఉ—ఉ—హరయే శ్రీకృష్ణాయనమః—
(లోపలగొణుగుకొనును.) అర్ఘ్యప్రదాన మహంకరిష్యే—
సూరిగా! డొక్కచీల్చెదను జాగ్రత్త! ఇదియేదోకాని—

కామ—అదేమిటి? ఆసూర్యనారాయణమూర్తిని తిట్టుచున్నావేమి?

రామ—కాదు. కాదు. మనసూరయ్య కుంకను—మధ్యాహ్నసంధ్య
యర్ఘ్యప్రదానము వఱకుచాలులే—ఇఁకలోపలకుఁబోయి స్వ
ల్పముగా దేవతార్చన మొదలైనవి చేయవలసినవి యున్నవికాన—
లే—నాకుఁగూడ—కొంచెము చేయూఁతయిమ్ము—ఈదినము
న మతిలేదు (లేచి లేచి) శ్రీరామరామ—రామేతి—రమే
రామేమనోరమే—సహస్రనామ తత్తుల్యం రామనామ వరా
ననే—మూలకుండ—

కామ—అయ్యయ్యో! లెంపలుగొట్టుకో! నాన్న నాన్న—

రామ—(లెంపలు కొట్టుకొని) జపమింకఁ జాలులే—

(నిష్క్రమింతురు.)

ఇతిద్వితీయాంకము.

# వృద్ధవివాహము

———:0:———

## తృతీయాంకము

———

ప్రదేశము—రామశాస్త్రియత్తవారి యరుగు.

ప్రవేశము—సుబ్బమ్మ (వితంతువు)

సు—గుమ్మముదాటి వీధిలోఁగాలు పెట్టినతోడనే త్రెంపిపోసిన దిక్కుమాలినముండ శకునముతెచ్చినది!

(వెంకమ్మ—(వితంతువు) ప్రవేశించును.)

వెం—ఎవరమ్మా? సుబ్బమ్మా! (తనలో) నీయిల్లువల్లకాడుగాను—ఎదురుగవచ్చినావు—పిల్లిలాగున—పిశాచములాగున—నీమొగముమండ—యిప్పుడు తిరి వెనుకకుఁబోవునెడల నీమాత్రపువిధవమొగమునకు నామాత్రపువిధవమొగము శకునముగఁ బనికిరాకపోయినదేమి యని యాక్షేపించి నన్నుఁ దిట్టునేమో? అందఱువిధవలే. అందఱివి విధవమొగములే—కావు. బాలవిధవమొగము వరిగత్రాఁచుపాము విషములాగున నెదురెక్కసరికిఁ జంపును. ముదిరినవిధవలమైన మామొగములంత యపాయకరములుకావు. (ప్రకాశముగ) సుబ్బమ్మా! ఎక్కడకు వెళ్ళుచున్నావమ్మా!

సు—వెంకమ్మా! నాశ్రాద్ధములోనికి—నావల్లకాటిలోనికి—నావల్లయుద్ధరిలోనికి—ఏమిటో! మొదలేయొడలుమండి యేడ్చుచున్న దానికిఁ గుంపటిసెగదాపుచున్నా వెందులకు?

వెం—సుబ్బమ్మా! నీవాలాగునఁ దిట్టుకొనవక్కఱ లేదమ్మా! నీయొడ లుకంటె నాదెక్కువ మందుట లేదమ్మా! ఒకటికత్తి—ఒకటిగ ఠిగమ్మ ఒకటికొకటిపోటు—ఒకటిబడితెవ్రేటు, ఒకటిచింతనిప్పు ఒకటిపిడకనిప్పు, అంతయుఁగొంచెము హెచ్చుతగ్గుగ నొకటే— నిన్ను నేననవలసిన పని లేదు, నన్ను నీవనవలసిన పని లేదు. మనల నిట్లుచేసి మూలఁబడవైచిన యామూలదైవము ననవలయును.

సు—సర్వజనపోషకుఁడైన యానిర్భాగ్యుఁడు మనకంటె మూలఁబడి యేడ్చుచున్నాఁడు. ఆతని మొగము మనమొగముకంటె నెంత పనికిమాలినదో!

వెం—బాగుగఁజెప్పితివి. సుబ్బమ్మా! నీవు నేను నెప్పుడిదివఱకు మాట మాటయనుకో లేదుకద! ఈవేళ లేచిన వేళావిశేషమట్టిది. అమ్మా! ఎచ్చటకుఁ బోవుచుంటివో చెప్పవైతివేమి?

సు—సంసారస్థితి యేమడుగుదువు? నావయ సీవిధముగ వల్లకాడైనది గదా! నాకాపుర మీవిధముగ గడ్డలైనదికద! ఇందులకే నేను లోలోపల నేడ్చుచుండఁగా నాతరువాతిది—సోమిమాట చెప్పుచున్నానమ్మా—దానికి—పదునాలు వెడలినవి. ఇదివఱకు పెద్దదిగాలేదు. పదునేడు సంవత్సరముల ప్రాయముదానికేదో యదని యిదని—ఊఁ—ఏమియనఁగూడదు; వట్టి యడవి, యర్ధాన్నము. ఇఁక మీఁదులుగాదు! సోదులుగాదు, ముడుపులుగావు, దిగదుడుపులుగావు సమస్తములయినవి. ఎక్కడ, తడిలేదు, పొడిలేదు, ప్రాణము విసిగిపోయి రోగమేకాఁబోలు! యెందుకైన మంచిదేయని మనసాతాని సాంబయ్యకుఁ గనఁబఱచినాను. అతఁడిప్పుడు సమర్తచీట్లు మూఁడునెలలనుంచి యిచ్చుచున్నాఁడమ్మా! చీట్లు శుక్రవారమునాఁడు గాని యియ్యఁడు. ఇదిగో! శుక్రవారపు మహాలక్ష్మినైన నేనాతనియింటికి వెళ్లుచున్నాను.

వెంక—ఇంకఁబోవనక్కఱలేదు. వెనుకకునడు! సాంబయ్య సుబ్రహ్మణ్యశాస్త్రిగారియింటిలో నున్నాఁడఁట! నేనతని కోఱకింటియొద్దఁ జూచియే సుబ్రహ్మణ్యశాస్త్రిగారి యింటికిఁ బోవలయునని యనుకొనుచున్నాను.

సు—నీకిప్పుడు వైద్యుఁడెందులకమ్మా!

వెం—విధవలేనికుటుంబము, వేదనలేని సంసారమెక్కడిదమ్మా!

సు—మీకేమిబాధయమ్మా!

వెం—ఏదోపోనియ్యవమ్మా! మాకర్మము మీకుఁగూడ నెందులకు?

సు—చూచితివా! నీవెంతో గుట్టుగలదానవు. నేను బట్టబయలుదాననా? నీవు మానవతివి! నేను దొమ్మరిసానినా? నీసంసారచ్ఛిద్రములు రహస్యముగానుంతువని నాకుఁదెలిసియుండినయెడల మాసోమి మాటనేమనీతోఁజెప్పియుందునా? మూఁడాఱులు పండ్రెండయిన నాఱుమూఁడులు పండ్రెండు. ఇంతయేకాదా!

వెం—నీచదువులు లెక్కలేవ్వో నాకుఁ దెలియవుగాని నీవురహస్యముగా నుంతువని నామీద నొట్టుపెట్టుకొన్నఁ జెప్పెదను.

సు—నడువీథిలో నాకసముక్రింద నుండిచెప్పుచున్నాను. నీతోడే—సత్య ప్రమాణముగ నీతోడే.

వెం—మాకోడలు నన్నుఁబెట్టుచున్న యత్తఱికముఁ జూచితివా?

సు—ఇదొకక్రొత్తమాట చెప్పుచున్నావేమి?

వెం—అత్తపెట్టినకోఁత కోడఱికమగునప్పుడు కోడలుతిరుగఁబడి పెట్టిన కోఁత అత్తఱికముకాదా? ఈయల్లరి, క్షోభముపడలేక వైద్యముఖముగానే యిదిశాంతి పఱచుకొనిన మంచిదని—

సు—అయ్యో! చెప్పకపోయితివి తల్లీ! ప్రేమముకలుగఁ జేయుమందులు కూడ నాతఁడుపెట్టఁగలఁడా?

వెం—సాంబయ్య యనఁగ సాంబావతారమే.

సు—గరళమొకనికిఁ బెట్టినవాఁడు వైద్యుఁడుగాని తాను మ్రింగిన వాఁడు వైద్యుఁడగునా?

వెం—మ్రింగిననేమి చావలేదు కాదా?

సు—తాను చావనివాఁడు వైద్యుఁడుకాఁడు. ఒకనిని జంపువాఁడు. వెనుకకు ముందున కీక్షి మనలనిట్లు చంపుచున్నాఁడుకాదా? తిరిగి దేవుఁడా యని సుబ్రహ్మణ్యశాస్త్రి యింటికి బోవలయును. సరి—తిరుగు—కాని, వెంకమ్మా! వారియింట్లో రోగమెవనికి?

వెం—అయ్యో! సుబ్బమ్మా! నీవు నుండివచ్చినదానివలె నట్లడిగెదవేమమ్మా! అల్లుఁడు రామశాస్త్రి లత్తవారింటికి వచ్చి మూఁడు మాసములైనది కాదా!

సు—ఆసంగతి తెలియకేమి? నిర్భాగ్యపు ముండకొడుకు గాకపోయిన యెడల నిర్యాణకాలములోఁ గల్యాణమేమిటి? మరణశయ్య మీఁద మంగళపు టూరతు లేమిటి?

వెం—సుబ్రహ్మణ్యశాస్త్రియయిన కడపు కూఁతురు నమ్మి నాల్గు వేలు నెడిలో వేసికొన్నాఁడా? ఇప్పుడేమిచేసినాఁ డనుకొన్నావు! అల్లుని, యల్లుని కొడుకును బాచుకొనఁ జేసి యల్లునివంతువచ్చిన యావత్తు భూభాగమును గూఁతురుపేర సర్వస్వాతంత్ర్యములతో వ్రాయించినాఁడఁట! ఆభాగమును కూఁతురుతనకమ్మినట్లు తనపేర క్రయపత్రము వ్రాయించుకొనునఁట! వీనిదుర్ణయము కాలిపోను!

సు—ఇంతగొడవయేల? కూఁతురును నిక్షేపముగా సానినిజేసి యామె పడుచుకొని సంపాదించిన ధనముతో మిద్దెలు మేడలు గట్టుకొనలేకపోయినాఁడా!

వెం—అట్లు చేయఁదగినవాఁడే కాని యాదూలగొండివనములోఁ దాలసి మొక్క జన్మించినది. కొడుకుతోఁ బంచుకొని తన పేర భూము లను వ్రాయవలదని కాంతమ్మ మగనితో బహుదూరముగఁ జెప్పె నఁట.

సు—అటులైన ముసలిముండకొడుకేల వ్రాసెను?

వెం—ఆమె భోజనమునకు లోనికిఁ బోయియున్న సమయము కనిపెట్టి నీవిట్లు చేసినఁగాని నీభార్యను నీయింటికిఁ బంపమని స్పష్టముగఁ జెప్పుటయేకాక ప్రయోగము చేసెదనని కూడ మామగారు ముండకొడుకు బెదరించి పత్రముమీఁద నతని వ్రాలుచేయించు కొనినాఁడఁట! సతి స్వేచ్ఛగాఁ దన్నుఁ జేరుననియు, మృతిబలా త్కారముగఁ దన్నుఁ జేరదనియు సంబరపడి యాతఁడందుల కియ్యకొనెనఁట!

సు—కాంతమ్మకీసంగతి తెలిసినదా?

వెం—తెలిసి తండ్రినిదూషించి యాపత్రము తండ్రియొద్దనుండి తీసికొనె నఁట! పత్రముంగూర్చి తరువాత నేమిజరిగినదో తెలియలేదు కాని, యిది వ్రాసిన తరువాతనుండి ముసలివానికి వెఱ్ఱిధోరణి హెచ్చయి పోయినదఁట! అదిగాక క్రమముగా వ్యాధివృద్ధియ గుచున్నదఁట! దినమునకుఁ బదిసారులైన భార్య నాతఁడు కొట్టు నఁట! అన్నిదెబ్బలు సహించి పతినే దైవముగ నమ్మి సముస్తోప చారముల నెడమకుడి చేతులభేదము లేకుండఁ జేయుచున్నదఁట! ఎంతబుద్ధి మతియైన నగును.

సు—ఇప్పుడీవ్యాధి నివారణమునకేనా సాంబయ్య పిలుచుకొని పోఁబడి నాఁడు? కాఁబోలు! ఈసంగతి నీకెట్లు తెలిసెను?

వెం—సుబ్రహ్మణ్యశాస్త్రియింటిదాసి మాదాసి యక్క చెల్లెండ్రు. సుబ్రహ్మణ్యశాస్త్రితో సాంబయ్య మాటలాడుటకే పోయి నాఁడని యాతేఁడుంచుకొనిన గొల్లది చెప్పినది. కావున నచ్చటకు నీవైన పోదము. లేకుండునెడల వారియింటియెదుట నున్న వినాయకునిగుడియొద్దఁ గూర్చుందముర!

(నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

## తృతీయాంకము.

---

ప్రదేశము—సుబ్రహ్మణ్యశాస్త్రి యిల్లు.

ప్రవేశము—సుబ్రహ్మణ్యశాస్త్రి, సాంబయ్య.

సు—నిజముగానే? నిజముగానే—

సాం—మననోటివెంట నసత్యముగుమాట యొకటియున్నదా? మనజిహ్వనుండివచ్చిన ముత్తెమంతయక్షరము బూడిదెగుమ్మడికాయయంత వేదాక్షరము. మనయీచేతినుండి రాలినపెసరగింజంత మాత్ర పేడకడియంత సంజీవిని—అదిరోగినోటిలోఁ బడుసరికి. టక్. అంతే—

సు—అబ్బ! అబ్బ! ఎంతటివారు? ఇంతకాలమునుండి నేనిక్కడనుంటి నను మాటయేకాని, మీప్రజ్ఞాప్రాగల్భ్యాదులను వినియుండలేదు.

సాం—ఏదీ! మనదూకుడు మీయింటివఱకు రాలేదు. ఇదిగో! ఇప్పుడువచ్చినది. ఇఁకఁ జూడఁదగినది. హేం హేం. అనుటయొకటి. చేయుటయొకటియునా? ఏఁడి మీయల్లుఁడు!

సు—లోపలనున్నాఁడు. మాయమ్మాయి యాతనికి మొగమా[illegible] చుచున్నది. ఇప్పుడే యామెతోసికొని రాఁగలను.

సాం—తనమొగము తానుకడుగుకొనలేనంత నీరసస్థితిలో నున్నాఁడా?

సు—లేఁడు. పైకిబాగుగనే యున్నాఁడు. కాని, యొక [illegible]—అతి కోపము. తిట్లు. పాపము కుఱ్ఱదానినూరక కొట్టుచుండును. ఎన్ని కొట్టినన దియాతనినివదలక సేవించుచున్నను. మొదలేకొన సెట్టి—అందులో వార్ధకము. దానిపైని జరుగుబాటున్నది. ఋణబాధపడలేక పిల్లనిచ్చితిని.

సాం—ఇంటిలోపిల్లయనునది సంచిలోనిమాత్ర. ఏదైనఁ జేతిలోఁబడు నెడల దానిని జిన్నవారికిచ్చెదము; పెద్దవాండ్రకిచ్చెదము. వార్ధకములో!

నున్నరోగికి వడిగలమాత్ర పడినయెడల వెఱ్ఱివికారము లారంభ మగును. ఈముసలివాని తత్త్వము మీయమ్మాయియుష్ణత్వము ధాటి సహింపలేక, సన్నిపాతములోనికి లాగినదాయని చూచుచున్నాను. మనకు రోగినిజూచుటకంటె మీకుఱ్ఱదానిని జూచుటయే యెక్కువయావశ్యకమని తోఁచుచున్నది. ఆమెవయస్సిప్పుడెంత?

సు—ఎంత? పదుమూఁడు వత్సరములు.

సాం—బలే! బలే! చింతపిక్కలాగున బింకముగనే యుండునా?

సు—పడుచుకుఱ్ఱది కాదా! దృఢముగానే యుండును.

సాం—ఆలాగునఁ జెప్పుము! అదిగో! ఆమాత్ర—అంతవడిగలమాత్ర—అతనితత్త్వమునకు వికటించినది. ఇదిగో! యీతత్త్వమునకు టక్కుమనిసరిపోవును. అదిగాక యింకనొకచమత్కారమున్నది. అలవాటుబలిమిచేత నట్టిమాత్రలు మూఁడైనసరే—మనతత్త్వమెంతమాత్రము కొంకదు.

సు—అటులైననిప్పుడు చేయవలసినదేమి?

సాం—మాత్రపడకపోవునెడల మాత్రమార్చుట పనికిమాలినపని—ఆమాత్రనే యథోచితములగు రసములతో మర్దించి వడితగ్గించి తిరిగిముసలవానికిఁ దగిలింపవలయును. అప్పుడు గుణమెత్తి యీ ధోరణి తగ్గవలయును.

సు—అందుకొఱకే పిల్లకుముందుగా మందీయవలయునందురా?

సాం—మందిచ్చుటయని చెప్పవలదు. మాత్రకుమాత్రయే మున్నది? ఇదిగో! సరిచేయుట. మెత్తఁబఱచుట—మోతాదుతగ్గించుట—ఆవశ్యకమని తోఁచునెడల నాంతరపుటముకూడఁ బెట్టుట—

సు—మీరుచెప్పినది నాకుబోధముకాలేదు.

సాం—వైద్యమునందంతు విశేషమేయిది. చేయువానికి బోధములేదు, చేయించుకొనువానికి బోధములేదు; చూచువానికి బోధము లేదు. గోడచాటుగొడవ—చీఁకటిలో చేవిసరు—

సు—అటులనుటేల? మీయౌషధము లమోఘములంటిరే! చరకసు శ్రుత బాహటాది వైద్యగ్రంథములుండ నవిచదువుకొని భేషజ తంత్రము నిర్వహించువారికి నంధకారమెటులుండును?

సాం—వైద్యగ్రంథములు చదివి వైద్యముచేయువాడు నెట్టిమూఢుడగా డుకు. గ్రంథముల త్రోవ వేఱు, వైద్యము త్రోవ వేఱు. అందు చేతనే మనము గ్రంథములు ముట్టలేదు; తలపెట్టలేదు; మూ ర్కొనలేదు; స్మరింపలేదు; స్వప్నములోనికి రానీయలేదు. అందు చేతనే వైద్యమింత బాహాటముగ జరుగుచున్నది. మనదియెంత సేపు మోళి—చిటుక—ఈకాలములో శాస్త్రీయ వైద్యము పని చేయదు. మీకొకటి దృష్టాంతము. మీరు మంత్ర శాస్త్ర వేత్తలు నరసింహోపాసకులని వాడుక—మీరొకనిపై నభిమంత్రించి బ్రహ్మాస్త్రము ప్రయోగింపుడు. మనము మఱియొకనిపై నొక చిన్న చేతబడిని చేసెదము. ఏదీ! మీమహామంత్ర ప్రయోగమే ఫలించునో కేవలతంత్ర ప్రధానమైన మన ప్రవేశ ఫలించునో చూ తము! నిదర్శనము చూతమా?

సు—మహామంత్రములకంటె శాపరములు శక్తిమంతములు కావా?

సాం—అటులే శాస్త్రజ్ఞానహీన వైద్యము కూడను. మీపూర్ణచంద్రో దయముకంటె మన బొల్లిబావాజీ చిటుక యెక్కువ తాపశాంతిం జేయును. మీమహావాతరాక్షసముకంటె మన మూలగోసాయి ఘుటిక యెక్కువ మాఱ్పు వేయును. మీమహాపైత్యాంతకముకంటె మనమంగలిదాని యెట్టిగుండ యెక్కువ పనిచేయును. ఇన్ని సాధన ములు నాకుం జేతిలోనున్నవను మాటయేకాని నాకివి యక్కఱ యేలేదు. ఉబ్బునకు ఉఫ్ఫు. పక్షవాతమునకు—ఫట్—ఉబ నమునకు హుబాత్—క్షయ వ్యాధికి—కాటుక—పాముకాటు

నరు — పశ దీసి తెంపకాయ. చిల్లరజాతియన్ని విషములకు - చీప్లు.

జూర్తికి — తీర్థము. పడిపోయిన పుస్త్వమునకు — కడియము.

సు — మంత్రశాస్త్రములో బహుదూరము తెలచినారే.

ఈపనుమునఁ గొన్ని కారణములచే మన స్త్రీనమితత లేకపోవుటచేతఁ గాని ఓ! యెంతపనిద్యైనఁ జేసియుందును. మనము రోగియింటికి రావలయునా? మనమాత్ర రోగిగొంతుక లోనికిఁ బోవలయునా? ఏమియు నక్కఱ లేదు. యమధర్మరాజు తన యింటిలోఁ దానుగూర్చుండి దూతలనుబంపి జనుల ప్రాణములనెట్లీడ్చినట్లు మనము మంత్రములనుబంపి జనుల రోగములఁ బాపవలసినదే. మనకింద చేయనువిత్తోనిక్యాకలహము. మనము కాలు పెట్టినచోటయముఁడు తొంగిచూడఁగలఁడా? అందుచేతనే మనకు మృత్యుంజయాగ్రకమను పేరునాను, హెహెహేం! ఇందులకే దిరువెంగడయ్యసేపు దీసి సాంబయ్య పేరు దగిలించితిని.

సు — మీయట్టి మహాత్ములుండ నామనస్సునకింక శాంతికలుగకుండునా?

సాం — చూడుఁడు! ఇన్ని మాటలేల? మనవైద్యము — ఒకిసెలవిసరు — బకితెవ్రేలు — బాకుపోటు — తుపాకిపెక్క.

సు — తనురోగములకు —

సాం — ఓ! తనురోగములకు — అతనురోగములకు — అంతఃకరణరోగములకు —

సు — ఆహా! మహాత్మా! మీవలన నాకొక్క గొప్ప యుపకారము కావలసియున్నది.

సాం — ఉపకారమన్న మనకెప్పుడు ముందడుగు —

సు — మాఅల్లుఁడు నాకూఁతును విశేషముగ బాధించుచున్నాఁడు. అది సహించుచునే యున్నది. కాని మాకు దుస్సహముగా నున్నది.

సాం — హేహేం! చిటుకుమనఁగ బేనుకుక్కని తెలియ లేనా? నంచివిప్పునరికి గొంతుబిగిసి కొనిపోవలసినదే. వైద్యమక్కఱ లేదందురా?

సరే—మఱింతమంచిది. మంత్రించినమినుపగింజ మీఁదనిల్చిన దఃలుట—అట్టియూఁపివదలుట—ఒక్కటే జటకా —అంతటి తోఁగప్చిప్. ఆతనికేమైన సొమ్మున్న దా?

సు—అందుకొఱకే యింత దేవులాట. సొమ్ములేనివానిఁబోలి మనకేల? నేను నాకొడుకు నతనిఁబ్రయోగముచే నూఁపితిమి. టొంకినాఁడుకాఁడు. ఆతనికొక కొడుకు. అతఁడింక బాలుఁడు. సరి మాకు ట్టిది. ఇదిచిన్న దేకద! ఈనఁడుమఁ దండ్రికిని పుత్రునకును విభాగములఁ జేయించితిని.

సాం—ఆకొడుకెక్కడ నున్నాఁడు?

సు—ఆతనిస్వగ్రామమున నే యున్నాఁడు.

సాం—ఆతనినిక్కడకుఁ బిలిపింపఁగలరా!

సు—ఏల యట్లనుచున్నారు?

సాం—ఆపిల్లవానికిముందుగఁ దగిలించినయెడల నాతనివంతు తండ్రివానిలోఁ గలిసిపోవును. అటుపైనఁ దండ్రికిఁదగిలించిన యెడల— నొకటి రెండగును.

సు—ఈనడుమమాయమ్మాయి యాతనినిరమ్మని యనేక లేఖలాతనికి వ్రాసినది. అవినేను జూచుకొని చించివైచితిని.

సాం—ఎందుచేత?

సు—మాయమ్మాయి సవతికూఁతురు రాకాసిముండ. అదియిక్కడకు వచ్చినట్లైన మాయాటలుసాగవని.

సాం—అయ్యయ్యో! ఎంతపనిచేసితివయ్యా! ఆరాకాసిమీఁద నాచాకచక్య మెంతచమత్కారముగాఁ గనఁబఱచియుందునయ్యా! చెడఁగొట్టినారు. అట్టిగోటితో మీటినతోడనే—కుక్క—తేలుకపిండి బెల్లము తిన్నకుక్క— గచ్చపప్పుతిన్నకాకి—

సు—ఇఁకనెందులకు? మించిపోయినది. ఇఁకఁ బ్రస్తుతకార్యము చూచుకొనవలసినదే.

సాం—మీయమ్మాయిని ముందుగఁ జూడవలయునని చెప్పితినికాదా!

సు—అమ్మాయీ! నీవొక్కసారి యిటువచ్చెదవా? ధన్వంతరిగారు వచ్చినారు.

(నేపథ్యమున) నేనొక్కతె నెందులకు? మీయల్లుఁడుగారినికూడఁ దీసికొనివత్తును.

సు—సరే.

సాం—ఈమెకుఁ గిందిమునఁగొంచెము శ్లేష్మపుజేరియున్నది. మందీయవలయును.

సు—ఆ మనుమఁగున కేమిగాని ముందుగ నల్లునిమాట చూడుఁడు!

(కాంతమ్మ నీయుగని రామశాస్త్రిఁ బ్రవేశించును.)

సాం—ఓ! ఓ! మంచి లేఁత వయస్సు!

సు—లేఁత యేమిటి? నెరసులు వచ్చియున్నవి.

సాం—ఆయనవంక చూచుచున్నాఁడు—తాతగారూ! రండు!

రామ—తాతగాఁడవఁటరా! నీవలపందుముసగిల! నాకూఁతురు కొడుకవా? కొడుకుకొడుకవా? శ్రోత్రియుండకొడుక! నాయింటిపేరు నీకక్కఱలేదా? నావంశపుపేరు నీకక్కఱలేదా? నావేదముపేరు నీకక్కఱలేదా? నాశాఖపేరు నీకువలదా? నావయసుమాత్రమే నీకుఁ గావలసినది? తాతగారూ! ఆఁ! ఇదివినియున్నామయ్యా! నామూఁడుపెండ్లిపెండ్లాము నీకుముసలిదా? నాచేఁతవంగపిందె నీకుటంగు బుట్టినదా? ఛీ!

కాంత—నాథా! శాంతింపుఁడు! ఆయన వైద్యుఁడు. మీకు మందీయ వచ్చినాఁడు.

రామ—నాల్గువేలుపుచ్చుకొని నిన్నిచ్చినవాఁడు వాఁడా? నిన్నుఁ బుచ్చుకొని మందీయవచ్చినవాఁడు వీఁడా? నాకుమందేల? నాకేమి

రోగము? రోగము దీనికి—కనకాంశారోగము. ఇదిగో! రోగము దీనికి—కాంతానారోగము.

సాం—(తనలో) ముసలివాడు మన మనసులోని యూహను గుర్తుపట్టి యని పరిహాసమున్ను చెప్పినాడు. ఆహా! ఏమికుర్రది! మంచి లేత ప్రాయపుకథలలో దిగినది. హాహా! తుఱుము తుఱుము మొగలితావు పోల్పిన సంపెంగ ముక్కు ప్రాంగడ గిన్నె. చిలుక పక్కెల గంధకములవంటి నెమలిరంగు— కానుగ కాయలంత కన్నులు— చీకిపోయిన మదపుటేనుగు దంతములు— పాలముల గపండ్లంత గుత్తము— పారిజాతపుష్పములవంటి పెదవులు. మూర్ఛ వచ్చినంత పని. పోనీ! స్త్రీ సౌకర్యమైన వ్యక్తి. రసము వేసుకొన్న నిమ్మపండు వలె నెమ్మని జూచిన వెంటనే మొదలంతి వచ్చినది. (ప్రకాశము) అయ్యా! మీ పేరేమి?

రామ—నా పేరు రుద్రాక్షుల పేరు. ఇది శాంతాత్మగారిది. నీయభిప్రాయమ్ము కొంటివా? సీతాభిప్రాయము కొంటివా?

సాంబ—కాదయ్యా! మిమ్ము జనులేమని పిలుస్తారు?

రామ—సుబ్రహ్మణ్య శాస్త్రియని పిలుస్తారు. కొందరు ముసలి మనగండని పిలుస్తారు. మా వృద్ధులు గొన్న సన్యాసియని పిలుస్తారు. మా గ్రామములో వేదమూర్తియని పిలుస్తారు. అగ్నిహోత్రావధాన్లు పెండ్లి చేసుకొనమని పిలుస్తారు. అమ్మవారి బాపతకు బోర్లు చేయుటకు నన్నిక్కడికి పంపించినారు చెప్పినారు. నన్ను పోరిగాని విడిచిపెట్టినారు. నావంతు పడిన మాకిద్దరి పత్రిక నాయిం చుకొన్నారు. నా చేతకు ఘటశ్రాద్ధము చేయించినారు నా భార్యకు పసిపిల్లల ముసుగు నిప్పించినారు. నా చేత గోదానము చేయించినారు. మా యూరి విడచి గోవులపంచ గట్టబెట్టించినారు. నాకు ఉపవాసము ప్రాయశ్చిత్తము

చేయించినాను. నా భార్యకుఁ బంచశిఖలుంచినాను. కత్తిరిన్నగ నూరుకొనక పోవుటచేత మంగలిమూతిమీఁద నీలాగున వాయించుమన్నాను. (సాంబయ్య లెంపపైఁ గొట్టును.)

కాంత—అయ్యయ్యో! అయ్యయ్యో! నాథా! ఎంతపని చేసితిరి.

రామ—దెబ్బ వానికి, ఏడ్పు నీకా? ఊఁ ఉ. (గుద్దును) తాటకను వీఁపుపై గోవిందా రామ, సూటిగా గుద్దెను గోవిందా రామ. క్రిందను బడఁద్రోచి గోవిందా రామ, కిసుకుమనిపించెను గోవిందా రామ. (నేలఁబడఁద్రోచి త్రొక్కును.)

సు—సాంబయ్యగారూ! మీ రేమనుకొనకుఁడు! రామశాస్త్రీ! ఏమిపని యిది. వైద్యునిఁ గొట్టితివి? భార్యను నేల నడఁచితివి?

రామ—నిన్నుఁ గొట్టలేదని నీకుఁ గడుపుమంట యేల? దేవాదేవేషు— దేవాదేవేషు—ఊఁ ఉఁ. (కొట్టును.)

సాం—(తనలో) అందఱివంతుఁ దీరుటచేత నాగౌరవము నిలిచినది. కాని యీ లెంపకాయ యీకుట్టిడియే కొట్టియుండినయెడల బలే! వాడకు గంధపుపట్టువలెఁ జల్లగనుండును. ఏది? ఆయదృష్టమిప్పటికి లేదు. ఇఁక ముందుకలుగఁ జేసికోవలయును. గుడ్డతిత్తిపెట్టిన కొబ్బరికాయ బుట్టిలోనిది రామశాస్త్రికి వేసి యాతనిమరణశయ్యకు దింపి యిఁక మదనశయ్య మనమెక్కవలయును. (ప్రకాశముగ) రామశాస్త్రీ! నీవు కొంతశాంతి నొందవలయును. ఇట్టితొందర వలన బాధలున్నవి.

రామ—శాంతి నీకా! నాకా! ఈమామమాదిగ ముండకొడుకు నీకా నాకా! మాన్య పేడుపు నాకా నీకా! ఈపచ్చుచు పెండ్లాము నాకా నీకా? ఈయుత్తింటికత్తులబోను నీకా నాకా? రోగమున్నదంటివి నీకా నాకా? ఇప్పుడు వైద్యమెవనికి నీకా నాకా? నేఁజచ్చిన పి

మ్నాటు పేరిగాఁడు శ్రాద్ధము పెట్టుటనీకానాకా? ఈ చెవులపట్టి నీకానాకా? (మీఁదికిఁ బోవును )

శాంత—నాథా! నన్నుఁ గొట్టకుఁడు! ఆయననువలదు.

రామ—నిన్నుఁ గొట్టుటే! నాతలఁ గొట్టుకొందునుగాని నీవు నాకెవతెవో యెఱుఁగుదువా? ఈ శరీరమే యీఁడుదాని శరీరమైనయెడల నది నాకెవతెయో నీవట్టిదానవు. వట్టిదానవు కావుసుమా! మంచిగట్టి దానవు. అయిననేమి? నాకుఁ బెండ్లి లేదు. క్రోఁతినాడించినట్లు నన్ను మిగులనాడించినారు. కాని నాపెండ్లికివచ్చిన సానిదాని కంటిఁజూచి పొడుముకాయ యనుకొని చేయిఁజాచితిని, భవతి భిక్షాందేహి భవతిభవతి భవతిభిక్షాం భవతిభవతిభిక్షాం— మాంజికుక్క యెత్తుకొని పోవుచున్నది. కొట్టు! కొట్టు! (లేచి సాంబయ్యను గొట్టఁబోవును.)

సాం—ఇట్టియల్లరి చేయునెడల మీకుఁ గాలికి సంకెలలు చేతికరదండములు వేయింతును జాగ్రత్త!

రామ—వేయించు. మామామగారికి వేయించు. అసురులు దినుచుండఁగఁ దలఁబ్రాలెందులకు? ఇప్పించుహస్తోదకమిప్పించు! గిరిజ యనుకొంటివా. కాకరకాయ యనుకొంటివా? చిమమున కొకటి, స్త్రీవశ్యమునకొకటి మూఁడొండు మంచివస్తువని వెలమదొరగారు నాతోఁ జెప్పినారు. కడతేఱి కైలాసమున నుండుటకంటె సంపెఁగిచ్చు మెత్తుకొని సాని నుంచుకొనుట గౌరవము. ఒక్కకోవాకము చెఱపినయెడలఁ బదునాలుగు కొక్కోకములగును. మనవేదశాస్త్రము లిప్పుడు వెంట్రుకకు మారవు—

సాం—హేం హేం హేం! శాస్త్రులుగారూ! నిజమాడితిరి. వేదశాస్త్రములు కేవలముమన్ను — తుక్కు — పెంట — నామనసునకు

వచ్చినమాటనాడినారు. అందుచేతనే మనమూసంపర్కము దరిఁ
జేరకుండఁ జేసికొన్నాము. మనయొకటవాని యుబ్బునైనఁదల
పెట్టఁగూడదు. వానిదాక నెందులకు? వ్రాలు—చేవ్రాలు—
అంతదాకఁగూడ నెందులకు? "ఓ" కున్నయొత్తు నెత్తిమీఁదఁ
బెట్టవలయునో? కడుపులోఁ బెట్టవలయునో అద్దే! ఆప్రశంస—
మనమున రాదు! మనచెవిని బడరాదు. హేం! హేం! హేం!

రామ—నీయమ్మకడుపుచల్లగా—హాంకారముమునిఁగెలాగున నూరేండ్లు
వర్ధిల్లుము! అడుసరిగా దీరితి—వేసికో—మాఁటవేసికో—నెత్తి
మీఁదమునుఁగు—పూసికో! మఱిపూసికో—మొగమున బూ
డిదే. పోదు! గాడిదెకాళ్లు నను దీవుఁను పట్టుకొన్న పాట—

నాకాళ్లుసాగినీవే నీకాళ్లకు మ్రొక్కెదన్
నాకడుపుఁ గావవే నీకడుపులోఁ బుట్టెదన్.

తన్ను! తన్ను!! ఉః ఉః. ఓండ్రపెట్టు! ఓండ్రపెట్టు! ఓ—ఓ—
ఓ—ఓఓఓ (ఓండ్రపెట్టును.)

కాంత—నాథా! నాథా! నామాఁటవిని మనసు కుమురుపడుచున్నది!
ఈసారి మీరు నాయొడినుండి కదలకుఁడు (కౌఁగిలించుకొని కూరు
చుండును.)

సు—(అప) మితిమీరుచున్నాఁడు. ఉష్ణాను చుఁ హుత్తనుచు నేమో
చెప్పితిరే! అతనిచేత దెబ్బలుతినుట తప్ప నేదియుఁ గనఁబడదేమి?

సాం—(అప) లోపల నెంతమంత్రించుచున్న నింతమట్టుతో సరిపోయెనో
మీ కేమి తెలియును? అతనికిఁ దల ప్రాణము తోఁకకుఁ దెప్పించి
తిప్పినగాన మనకుఁ దన్నుతో సరిపోయినది. అతనికొండనాలుకను
బట్టుకొని వెట్టిసుక్కలుపీకునట్లు చేసితినిగాన మనకుఁ బోడిపోడి
తిట్టుతో సరిపోయినది. అదిగాక మనకర్థాస్థానధాన మొకటి
కలిగినది; ఈముసలివానిని మాత్రములచే సరికట్టవలయును.

ఇతనివ్యాధికి మూలహేతువైన యాపమువిల్లను తంత్రముల చేత స్వాధీనపఱచు కొనవలయును. ఏకకాలమున దిక్కు [illegible] హైనవా? ఇంకెలాగోటు [illegible] నా? మీరుందన్న [illegible] దెబ్బలు లేకుండ గాపాడుకొనవలయును. మా [illegible] పిల్లి మనలనిప్పటినిక్కడ గుడ్రగుప్పితివి. ఇదిగో! [illegible] నింతవుట్టికునుక — తెలిసినదా?

కాంత—అయ్యో! నానాథుని క్షమింపఁదగును. మీచే [illegible] న్వైద్యమందిచ్చి బాగుచేయుఁడు!

సాం—మనకుఁ జేతకాని దొకటియున్నదని తలఁపవలదు. రోగవ [illegible] రాజవశ్యము, జనవశ్యము, భూతవశ్యముఁ స్త్రీవశ్యము, [illegible] శ్యమునను నాలు నాలుతీతువుంబగ దత్తాత్రేయుని వేద [illegible] లుగుకుక్కలుగ నాశ్రయించినట్లు మనలనాశ్రయించు [illegible] ఇది బ్రహ్మరహస్యము. మీకుటుంబము నాకాయువు పట్టు [illegible] గావునఁ జెప్పినాను—

కాంత—(అపవారించి) నాన్నగారూ! వైద్యుఁడే మందుపు [illegible] దగిన స్థితిలోనున్నట్లు మాటలాడుచున్నాఁడేమి?

సు—(అప) ఎంతమాట! సంపూర్ణసమర్థుఁడు. అట్టిమాటలాడుట [illegible] తనిస్వభావము.

కాం—నాన్నగారూ! అత్యాయాసమునందుటచే సొమ్మసిల్లిపం [illegible] న్నారు. అయ్యో! భిషగ్వరా! ఈతఁడేరోగముచే బాధ [illegible] చున్నాఁడు?

సాం—అటులనుటసరికాదు. ఏబాధచే రోగపడుచున్నాఁడని [illegible] ముక్కునకు సూటిమార్గము. ఇచ్చట బాధముందు, [illegible] రోగము. అదియుబాధయనుకో! ఇదియుబాధయే యనుకో! ఎటులనుకొనినను బాధలేదు. వెనుకకునూరిన మర్దన [illegible]

గును; ముందునకునూకినను మర్దనమే యగును. ముందునూకుట వెనుకకునూకుటకుఁ గారణము; వెనుకనూకుట ముందునూకుటకుఁ గారణమైనట్లు రోగము బాధకుఁ గారణము. బాధ రోగమునకు గారణము. ఇదియే కార్యకారణ సంబంధము. ఈజ్ఞానమే సమస్తరోగ నిదానమునకు, వైద్యారంభమునకు విష్వక్సేనారాధనము — స్థాలీపాకపుశాంతు.

సు — అమ్మా! చదువుకొనలేదుగాని యెంతపండితులో చూచితివా? ఎంతసందర్భశుద్ధిగ సంభాషించుచున్నారో వింటివా?

కాంత — (అప) నాన్నగారూ! మీరు పొరబాటుపడుచున్నారు. వట్టి మూఢునివలెఁ గానఁబడుచున్నాఁడు. అశాస్త్రీయ వైద్యుఁడంతకయముదూత.

సాం — చదువుకొనలేదుగాని యెంతపండితులో చూచితివా యని మీరిప్పుడు మెచ్చుకొనితిరే — అదిశిలాంకురపుమాట. మామాత్రల బానలమీఁద, మాచూర్ణముల పొణకలమీఁద, మాలేహ్యముల గోలెములమీఁద "స. సా. సా." యనుపొడియక్షరములు మనము చేరఁదీసినదాని చేత వ్రాయించుచుందును.

సు — స. సా సా యనఁగనేమి?

సాం — సహజపండిత సాతాని సాంబయ్య.

సు — అయ్యా! రోగము వలన బాధయని, బాధవలన రోగమని యేమేమో చెప్పితిరే? అది మాయమ్మాయికిఁ దెలిసినట్లు లేదు.

సాం — అనుభవైకవేద్యమైనయంశము! ఒకదృష్టాంతము చెప్పెదను. ఒకనికిరోగమువచ్చినది; లంఘనములు చేయుచున్నాఁడు. సముద్రప్రయాణము చేయుచున్న యొకఁడన్నముదొరకక లంఘనములు చేయుచున్నాఁడు. రోగమువలనలంఘనములు కలిగినవాఁడొకఁడు; లంఘనమువలన రోగము కలిగినవాఁడొకఁడు. మీభర్తది లంఘనమువలనఁ గలిగినరోగము.

కాంత—అనఁగ నేమి?

సాం—అదే బాధవలనఁ గలిగినరోగము.

కాంత—ఏ బాధవలనఁ గలిగినది?

సాం—ఆనిదానపుదంపులోనే కొట్టుకొనుచున్నాను. ఈ బాధలు రెండై యుండవచ్చును. భూతబాధవలన నీరోగము కలిగి యుండవచ్చును. లేక స్త్రీ బాధవలనఁ గలిగియుండవచ్చును. మొదటిదే యైనయెడల భూతవశ్యముచేసి రోగవశ్యము చేయవలయును. రెండవదే యగునెడల స్త్రీవశ్యముచేసి రోగవశ్యము చేయవలయును. సుబ్రహ్మణ్యశాస్త్రులుగారూ! పూర్వులే వశ్యమున కావశ్యమే చేసికొనుచుండెడివారు. ఒకవశ్యముతో మఱియొకవశ్యమును సిద్ధింపఁ జేసికొనుట, యీవశ్యములను యథోచితముగ జోడించి ప్రయోగించుట, మననాఁడు కలిగిన చిత్రకల్పనము. స్త్రీవశ్యముతో రాజవశ్యము చేసికొనుట, రాజస్త్రీవశ్యములతో మఱియొకవశ్యము చేసికొనుట,ఇదియంతయుఁ గలియుగవిశ్వామిత్రసృష్టి; ఇది చెప్పఁగూడదు.

కాంత—అది మీరెట్లు చెప్పఁగూడదో మేమట్లు వినఁగూడదు. (అప) నాన్నగారూ! ఈతఁడు మోసగాఁడువలెఁ గానఁబడుచున్నాఁడు. ఈతనియొద్ద నాకాంతునకు మందిప్పించుట నాకభిమతముకాదు.

సు—(అప) అమ్మాయీ! నీకుఁ దెలియదు. ఆతఁడు మిగుల గొప్పవాఁడు. (ప్రకాశముగ) అయ్యా! సాంబయ్యగారూ! ఈతని దేబాధయని చివరకు నిర్ధారణపఱుపఁగలరు?

సాం—ఇదిగో! ఇప్పుడే చెప్పెదను. అమ్మాయీ! నీచేయి నిటు తెమ్ము!

కాం—నాన్నగారూ నాచేయి చూతునని యాయన యందు కేల?

సాం—నన్నే యడుగరాదా? నాడీ పరీక్ష చేయవలయును.

కాం——అయ్యో! నానాడిని జూచి నాకాంతుని జబ్బెట్లు తెలియఁగలదు?

సాం——మనకున్న విశేషమేయిది! నాడి చూడకుండ రోగనిదానముచే యుట, ఒకనినాడి చూచి రెండవవానిరోగము చెప్పుట, ఒకనికి మందిచ్చి రెండవవానిని బాగుచేయుట, మాత్ర మనసంచిలో నుండఁగానే రోగికి వ్యాధి నివారణముచేయుట, ఒకనికి మందిచ్చి యారోగము మఱియొకనికి మార్చుట, జ్వరరోగునకు సగము దేహమందు మాత్రమే జ్వరమారణముచేయుట, ఒకగంటక్రింద ప్రాణముపోయినవానికి మందిచ్చి పునఃప్రాణప్రతిష్ఠచేయుట. ఈతుదియంశము ముగ్గురు మహారాజులయొద్ద నిదర్శనముగఁ గనఁబఱచినాను. చూచినఁగాని నమ్ముటకు వీలులేదు. ఈతఁడెవఁడో దాంభికుఁడని, వాచాటుఁడని, మూఢులనుకొందురు. కాని తత్త్వ మెఱిఁగినవాఁడు, పరమార్థతత్త్వమెఱిగినవాఁడు మనకుఁ గాదా క్రాంతుఁడు కావలసినదే. ఇట్టిచిత్రవిచిత్రాతి విచిత్రమహావిచిత్ర శక్తులున్నవి. కనిపెట్టువాఁడు లేఁడు. పాలించుప్రభుఁడు లేఁడు. ఎన్నిశక్తులు! పాములపుట్ట—ముండ్లకంప—తలవెంట్రుకల చిక్కు—తేఁగలపాతర—

కాంత——నేను నాడిచూపించుకొనుట నాకభిమతముకాదు.

సు——అమ్మాయినాడి మీరుచూడకతప్పదా?

సాం——చూచుటయొక నిమిత్తకారణముగాని చూడవలయునను నిర్బంధము లేదు. నాడిచూడకుండనే గ్రహించితిని.

కాంత——ఎట్లుగ్రహించితిరి?

సాం——నీభర్తకొకనివలనఁ జేతబడిజరిగినది. ఆతఁడు నిద్రించుటచే నాతనిపైనున్న భూతము నిన్నిప్పుడు చేరియున్నది. అట్టియాచారమున్నది. నీచేతిలోనిప్పుడు భూతనాడి యాడుచున్నది. ఒక్కటే

నిదర్శనము. చూచుటకు నీచేతిని నాకెప్పుడిచ్చుటకు నిరాకరించితివో యప్పుడే నీపై భూతమావేశించినదని టక్కునఁగనిపెట్టితిని. అమ్మాయీ! నీబింకములకు సాగిపోవువాఁడనుగాను. నీ హుూత్కృతులకు బెదరువాఁడనుగాను. దేవాసుర యుద్ధములలో రోకలిపోట్లు దిన్నవాఁడను. భూతబేతాళబ్రహ్మరాక్షసులతో చెడుగుడ్లాడినవాఁడను. నేను పైకిమనుష్యుఁడనవలెఁగనఁబడుచుంటి ననుకొనుచున్నావు కాఁబోలు! నోరుచేసికొని తన్నమొదలుపెట్టునెడల నట్టిగాడిదను.

కాంత—(నవ్వుచుఁ దనలో) ఓరిమూఢుఁడా! విద్యాగంధములేక యెట్టి దుస్థితిలోఁ బడిపోయితివి? ఇట్టివాఁడు సృష్టిలోనుండునాయని సందేహింపఁదగిన స్థితిలోనుంటివి. ఓపరాత్పరుఁడా! భూతములని పిశాచములని—ప్రయోగములని పలుకుజనుల యీయజ్ఞానమును—ఈవెఱ్ఱిని—భవదీయవిజ్ఞానతేజస్స్ఫులింగప్రదానముచే నెప్పుడు హరింపఁదలఁచితివో యి తండ్రీ!

సాం—శాస్త్రీ! ఇప్పుడునవ్వినదా లేదా? ఆనవ్వు కేవలము భూతలక్షణముగ స్పష్టముగఁ గానఁబడినదా లేదా? అదియేమనకుఁ బ్రబలనిదర్శనము. అమ్మాయీ! నీవునవ్వినయెడల నేను బిక్కమొగము వేసికొనువాఁడను గాను. నీవునామొగముపై నుమిసినయెడల నేనులజ్జపడువాఁడనుగాను. నీచేత కొడఁబడఁదలఁచినయెడలఁ గుక్కమునకంటె గౌరవజాతు ననిపింపఁగలను. ఆసమర్థతమనకున్నది. శాస్త్రీ! ఈమెను ముగ్గులోఁగూర్చుండఁబెట్టి జడవేసి యావాహనముచేసి యాకర్షించి మనచమత్కారమును గనఁబఱతును.

కాం—సాంబయ్యగారూ! మీవెఱ్ఱి మీరు కనుకొనలేక నాభర్తను వెఱ్ఱికనుకొన్న వచ్చితిరి. మిమ్ముఁజూడ నాకుమిగులసంతాప మగు

చున్నది. మీరనుకొన్న భూతములుగాని, పిశాచములుగాని, బ్రహ్మరాక్షసులుగాని లేవు. ఇదియజ్ఞానము. తలతిక్క—పిచ్చి, మీకువిద్యచేఁగాని యీవెఱ్ఱితీఱదు. లోకములో భూతములు, పిశాచములు, బ్రహ్మరాక్షసులు మొదలగువారు లేరని నేన నను. విద్యనేర్చి న్యాయమైనజీవనోపాధిని సంపాదించుకొనక కనఁబడినవారినెల్ల నాశ్రయించి స్తోత్రపాఠములుచేసి యాచించి పొట్టబోసికొనుచు నొకచోటనైన కాలునిలువక వెఱ్ఱికుక్కలవలెఁ దిరుగుమనుజులే భూతములు. ఉచితానుచితతలేక పట్టినపట్టువి డువక పరశ్రేయమునుగాంచి సహింపనేరక యెంతసేపుస్వోదర పోషణార్థమై దేవులాడుచు నాత్మస్తోత్రములు హద్దులేకచేసికొ నుచుఁ గవులను పండితులను గాయకులను నిష్కారణముగ దూరుచు పరిపాలించుప్రభువులఁగూర్చి పతివ్రతలగుస్త్రీలఁగూర్చి లేనిపోని తుచ్ఛప్రసంగములు సేయుచుఁ గాలక్షేపముసేయు నరులు పిశాచములే — నీతికై, పరోప కారమునకై, ఇంద్రియనిరోధమునకై అహంభావనిరాసమునకై, బ్రహ్మజ్ఞాన సంపాదనమునకై పాటుపడక—యైహికలంపటులై, యాశాపా శబద్ధులై, దుష్టవర్తనాసక్తులై, పరాపకారతత్పరులై, గ్రామ్య సుఖాసక్తులై, ప్రబలగర్వాతిరేకులై, యొడలెఱుఁగక తిరుగుమ నుజులే బ్రహ్మరాక్షసులు—నాయనా! ఇదిసత్యము. మీరిప్ప టికైన గురుశుశ్రూషణమొనర్చి బాగుపడుఁడు! ఇప్పుడు నన్నా వహించిన భూతమేమనఁగ—నీయందలిజాలి. నాభర్తకుఁ బ్ర యోగముకాదు. ఉన్మాదమనురోగము.

సాం—హేహేహే! చదువుకొన్న దయ్యము! ఓ! శాస్త్రప్రావీణ్యము న్న పిశాచము! ఇట్టియట్టి లొంగునదికాదయ్యోయి! ఇదియీ ఉపవాసములు చేయింబగట్లు మనరావిడిలో నుండవలయును, ఘనతాడనపీడనములవలనదారికిరావలయును. మనదుప్పటిమిస్సుఁ

గులోఁబట్టి జపము చేయింప వలయును. అబ్బో! రాద్ధాంతపూర్వపక్షము లెఱిఁగినరాకాసి.

కాంత—అయ్యా! వెట్టివెట్టిమాట లాడెద రేల? ఉచితముగ మృదులముగ సంక్షేపముగ సందర్భయుక్తముగ సత్యముగ మాటలాడవలయును గదా?

సు—సాంబయ్యగారూ! ఆమెవ్యాధినిగూర్చి యిప్పు డెంచకలుఁగాని యీమెభర్తవ్యాధి పిచ్చియేల కాఁగూడదు? అదియొకటి ముందు చెప్పుఁడు!

సాం—పిచ్చియనుకొను పిచ్చిమీఁది. పిచ్చియెక్కడఁ బుట్టునో, యెట్లు పెఱుగునో, యెట్లునడచునో, దారిలో నేమిసేయునో, యెక్కడకుఁ బోవునో, యేది? శాస్త్రీయవైద్యులమని యూరివెంటఁ దిరుగుచున్న బుగ్గమీసాలవారిని జలతారుపాగాలవారిని పిల్లిగడ్డాలవారిని బిలిపించి యడుగు! ఎవ్వఁడైన సరియైన ప్రత్యుత్తరమిచ్చినయెడల—నిదిగో! యీచెవి కదపా! అంతే? చదువురాక పోయినంతమాత్రమునఁ జాకిముండ కొడుకు ననుకొంటిరా?

కాంత—అయ్యా! మిమ్ము మీరేల తిట్టుకొనవలయును? ఉన్మాదక్రమము మీరు చెప్పరాదా?

సాం—అటులడుగుఁడు! పిచ్చియనునది పిల్లిపెసరకాయయంత స్వరూపముతో ముందుమూత్రకోశమున బయలుదేరును. పెణకపై నిప్పుపడినప్పుడది యంటుకొనినట్లు దీనివలన మూత్రమున నత్యుష్ణత బయలుదేరును. అందునుండి పొగలేచును. ఆపొగలేచి కడుపుమూలనున్న చిన్నప్రమిదలో మనముత్రాగిన నూనెనేయి మూలమున మండుచున్న చిన్నజిల్లేడునారవత్తిమంట నార్పును. అంతటినుండి యాఁకలి నశించును. తోటలో దిష్టిబొమ్మయున్నట్లు రెండుజేనల పొడవుగల చందనపుబొమ్మవంటి దొకబొమ్మ

మనకడుపులో కాళ్లును మనకొండెనాలుక వెనుకఁ దలయుఁ బెట్టికొని యుండును. ఆబొమ్మయే మననోటిలోనుండి మాటలాడునది. ఈపొగయు, జఠరదీపపుపొగయుఁ గలిసి పైకిలేచి యాబొమ్మను దలక్రిందుచేయును. దానికాళ్లు మనగొంతుక లోనికి వచ్చుటచేత వమనమారంభమగును. దానితల మనకడుపు లోనికి వచ్చుటచేతఁ గొలుకుట పీకుట యారంభమగును. తలపై నీళ్లుపోసినయెడలఁ గొంతపిచ్చియెందులకు శాంతించునో తెలిసినదా? తలపైఁ బోసిన చలినీళ్లు క్రమముగా మననోటిలోనికిదిగి దానికాళ్లపైఁ బడును. చలిచేతఁ గాళ్లుముడిగిపోవును. అందుచేత వమనాదులు తగ్గును.

సు—ఇట్లుబొమ్మతిరుగఁబడిన వాని కేమివైద్యము చేయవలయును?

సాం—అట్టిపిచ్చివానిని దలక్రిందుగ మూఁడుదినములు వ్రేలాడఁగట్టిన యెడల బొమ్మగిఱ్ఱుమని తిరుగును.

కాంత—అట్లుచేసినపైనఁ దిరుగునా? అయ్యో! శారీరశాస్త్రమునకు కేవల విరుద్ధములైన మాటలు చెప్పుచున్నాఁడు?

సు—అమ్మా! శారీరశాస్త్రమును నీవెట్లుచూచితివి?

కాంత—పంతులవారాంధ్రీకరించినదానిఁ జూచితిని.

సాం—ఏమిటో! ఎందఱుపంతులవారెందఱు శాస్త్రులవారైన నొక్క సాతాని యగుదురు? ఎందులకీ మతిలేని మాటలు?

రామ—(లేచి) మతిలేనిమాట లెవనివి? కోమటివాఁడు నన్నిక్కడి కీడ్చుకొనివచ్చినాఁడు. ప్రయోగము బ్రహ్మజ్ఞానమున్న వానినిఁ జేయునా? విశిష్టాద్వైతమేమి? ద్వైతమేమి? సుద్దదిను చూలింత రాలుమగవాఁడైనప్పుడు మంత్రసానికే కడుపురాఁగూడదా? సానికి దానికిఁ బుట్టినవాఁడు సాతాని; వేశి వారికిఁ బుట్టినవాఁడు వేసారి. కంచరగాడిద బాదిసీసుకొని పసగెత్తుకొని పోవా?

బుక్! గరగరగరబుక్! (సాంబయ్యనుపట్టుకొని లోనికీడ్చుకొని పోవును.)

సు—అయ్యో! అయ్యో! కాంతమ్మా! అటువచ్చుచున్నట్లున్నాఁడు. నీవటుపో! ఈలాగున—ఈలాగున—రామశాస్త్రీ! ఆగు—ఆగు—

(నేపథ్యమున) ఆఁ! ఆ! అయ్యో! అయ్యో! రామశాస్త్రి మెవనినో కాని పెద్దనూతిలోఁ బడవైచినాఁడు.

కాంత—అయ్యో! అయ్యో!

సు—అయ్యో! అయ్యో!

(నిష్క్రమింతురు.)

ఇది తృతీయాంకము.

శ్రీ

# వృద్ధవివాహము

—:o:—

## చతుర్థాంకము.

ప్రదేశము—ఒక గ్రామము.

ప్రవేశము—అడవమ్మ, నాంచారమ్మ.

అడ—(బుగ్గలు నొక్కుకొని) ఇదేమిపోఁగాలమో! నాంచారమ్మతల్లీ! మనమతము మాదిగమతము చేయుటకెవతెయో నావంటిబోడమ్మ గ్రామములోనికి వచ్చి సత్రములో బసచేసినదఁటేమి?

నాం—అడవమ్మా! నీవంటిబోడమ్మకాదు. తలవెండ్రుకలున్న నావంటి బోడమ్మ—

అడ—తెంగలివైష్ణవులగుటచే నీవిషయమున మాకంటె మీరదృష్టవంతులేనమ్మా! మగఁడు మంటఁగలసిపోయినపిమ్మట మంగలివానిచేతిలోఁబడు నిర్భాగ్యత్వముగూడ మీకులేదుకావున మీ రిట్లుండవచ్చునుగాని, మగఁడుగొంతుకోఁత మంగలికత్తికోఁత గల మామతములోఁ బుట్టినది తానైనప్పుడు తానిట్లుండఁ దగునా? తానేమి చిన్నపిల్లయని యిట్లున్నదా? పిల్లపీచుకల దని యున్నదా? నలుగురు మొగమువీఁద నుమియుదురని సిగ్గక్కఱలేదా?

నాం—ఆమెచిన్నదేకాని పెద్దదికాదు.

అడ—ఎన్ని యేండ్లున్నవి?

నాం—ఇరువది సంవత్సరము లుండును.

అడ—ఇరువది సంవత్సరములు చిన్నవయస్సా? నాకుమూఁడేండ్ల వయసులో గొప్పరోగము సంభవించినప్పుడు నాతలవెండ్రుకలు

వేంకటరమణమూర్తికి మాతండ్రిమీఁదు కట్టినాఁడు. నాంచారమ్మా! చెప్పినసమ్మవేమో? సందెడువెండ్రుకలు! కొందఱకుఁ బోడుగున్న నెత్తుండవు. నాకీదిక్కుమాలిన యవస్థయుండుట చేతఁ గాఁబోలు! బాలెత్తుపొడుగు; పట్టెడొత్తు. జడవేయునప్పుడు మాయమ్మచేతి కందునవికావు. ఎనిమిదవయేఁట నేడు కొండలవెంకన్న యెదుటనే బోడినైతిని. ఆదినముననే దిక్కుమాలినపెండ్లికూడ సంభవించినది. ఆలాగునఁ జలిమిడిముద్ద చేయించుకొనుట యేమిటి! ఈలాగున జీలకఱ్ఱబెల్లపుముద్ద పెట్టించుకొనుట యేమిటి! కొంగుముళ్లుబెట్టుకొని కొండదిగినాము. ఆరాత్రియే యొంటిపూస తేలుగుట్టి యాయనకొండయెక్కినాఁడు. తిరిగియిందుకొఱకు రామేశ్వరమురానేలయని వ్యయములో వ్యయముకూడి వచ్చుననియు మాతండ్రినన్ను రామేశ్వరము తీసికొనిపోయి—అమ్మా! ఏమని చెప్పుదును?—కాలిపారాణిచెదరలేదు—బుగ్గఁగాటుకచుక్క చెఱగలేదు. దిక్కుమాలిన తలయైన మాయలేదు. రామలింగేశ్వరప్ప యెదుటఁగీతఁ బెట్టించి సేతువులోనన్ను ముంచినప్పటినుండియు — జిడ్డునఁ జిదకుండ—అమృతము త్రావినయాదిత్యునివలె—ఆచంద్రార్కముగ—నిట్లుంటిని. అమ్మా! ఏదోచెప్పవచ్చి మఱచితిని.

సాం—మనయూరికిఁ గొత్తగ వచ్చిన వితంతువునుగూర్చి—

అడ—ఔనమ్మా! ఆయనభర్తబాడ్పై యెన్నేండ్లయినది?

నాం—ఆమెకుఁ బదునాల్గవయేఁట నాతఁడు పరమపదించెనఁట! ఇప్పటికాఱేడువత్సరములు కావచ్చినది.

అడ—మాఱుమనువు కట్టుకొనఁదలచి యిట్లున్నదేమో? ఎవఁడో ఘోటకబ్రహ్మచారి ముండకొడుకంటఁగాఁగి యేఁయున్నాఁడటకాదా?

నాం — ఆతఁడామెకు సవతికొడుకఁట! ఈమెతనభర్త తనకుఁ బంచియిచ్చి నభూములనమ్మి బాలికలకు నాలుగైదు గ్రామములఁ బాఠశాలలఁ బెట్టించినది! ఈమెకొడుకు తన భూములనమ్మి యధమజాతివారికి విద్యాభివృద్ధినిమిత్తమై యామినీపాఠశాలలనిర్మించెను! వీరిద్దఱిట్లు విద్యావిహీనుల దుస్థితినిమాన్పుటకై పాట్లు పడుచు నుపన్యాసములచే బాలికాబాలకులకు సద్వృత్తాదులను బోధించుచు జనక్షేమమునుగోరి, యూరూరఁ గాయక్లేశమొంది తిరుగుచు నిప్పుడు మనగ్రామమునకు వచ్చినారు. నేనీయంశములన్నియు వారినే ప్రశ్నించి తెలిసికొంటిని.

అడ — ముత్తైదువులు విధవలులాగున నుండుమని విధవలు ముత్తైదువుల లాగున నుండుమని చెప్పునఁట.

నాం — అదేమిటి?

అడ — ఏమి లేమిటి? పుణ్యస్త్రీలుబొట్టుకాటుక పెట్టుకొనఁ గూడదఁట! పసపుపారాణి మొదలే రాచుకొనఁగూడదఁట! పుస్తెపూసతీసివేయవలయునఁట! కుచ్చెళ్లుపెట్టి పదునెనిమిది మూళ్లకోకమాని తొమ్మిది మూళ్లయంచు లేనిగుడ్డ నడ్డకట్టు కట్టుకొనవలయునఁట! ఇఁక వితంతువులు తలలు పెంచుకొనవలయునఁట! చెవులు పెంచుకొనవలయునఁట! రవికలు దొడుగుకొనవలయునఁట! రెండుపూటలు భోజనము సేయవలయునఁట! ఇదేమిచేటుకాలమో! ఇఁక నాయయ్యవారిమాట — పాటకపుజాతివారు బ్రాహ్మణులఁట! సద్వంశములఁబుట్టిన బ్రాహ్మణులు చచ్చటముండకొడుకులఁట! వేదములు వెట్టిలఁట! పురాణములు బూతులఁట! అయ్యయ్యో! ఇదేమిపోఁగాలమో! ఇఁక నేమివిచిత్రములు పుట్టఁదలఁచినవో? భార్యరాజకీయసభలోఁ గలముపెట్టి వ్రాయుట — భర్తనట్టింట నలుకుగుడ్డ పెట్టి వ్రాయుట — భార్యకడ తేకుట — భర్తముసుఁగువైచికొనుట — ఆహాహా! ఎంతవిరుద్ధకాలము! ఈతల్లికొడు

కులు కాలుపెట్టినచోటుల మాలపల్లె లగ్రహారములగుచున్న వఁట! దేవాలయములలోని విగ్రహములు చాకిరేవులో బల్లలగుచున్నవఁట! సానులు సంసారిణులగుచున్నారఁట! కావిళ్లకొలఁది కురుసులు బొండ్లములగుచున్నవఁట!

నాం—నీవుమఱింత విపరీతముగఁ జెప్పుచున్నావు. సంస్కరణమావశ్యకమగు నీకాలములో వానివలన నేదో కొలఁదిమార్పు జరుగుచునే యున్నను.

అడ—కొలఁదిమార్పేమిటి నాంచారమ్మా! మతమే ధ్వంసము చేయుటకు వచ్చినారఁట కాదా?

నాం—మతములో మాత్రము మార్పావశ్యకముకాదా! పూర్వపు మత మిప్పటివారికి రుచించునా?

అడ—అదేమిచోద్యమమ్మా! పూర్వపుమతము పనికిరాక పోయినప్పుడు పూర్వపుమగఁడు మాత్ర మేలపనికివచ్చును? మతములలో మార్పులు చేసినట్లే మగలలోఁ గూడ మార్పులు చేయవలసినదే. మతులున్న మాటలేనా యివి? దేవతార్చనపెట్టెయొద్ద గంట చేతఁబుచ్చుకొని కూరుచుండుదాఁక మగవానిని, గరిటెచేతఁ బుచ్చుకొని పొయియొద్దఁ గూరుచుండుదాఁక నాఁడుదానిని వీపులుదట్టులుదేరఁ బేఁపబెత్తములు పుచ్చుకొని మోదునెడల నీగ్రామగ్రామ సంచారములు, పునర్వివాహోపన్యాసములు, సంఘసంస్కరణ ప్రయత్నములు చచ్చినట్లు చల్లారును. ఏఁటి! ఆమాత్రపు మగవాఁడేఁడి! అమ్మవారుతలవాఁకిటి గుమ్మములో నిలువఁబడుట కిచ్ఛయింపఁగ నయ్యవారామెనెత్తికొని వింతలు చూపుటకు సంతలోనికిఁ బోవసిద్ధపడినప్పుడు— అమ్మవారు కొంచెము కూనురాగము తీయుటకు గొంతుక సవరించుకొనఁగ నయ్యవారామెకు గసిగవంటి గాయకునిచే సగరిగలుచెప్పించి

యది చాలక పైగ నాట్యము, నభినయము చెప్పించి సతిని సానిని జేయుట కుత్సాహపడునప్పుడింక మగముండకొడుకునకు మగతనమెక్కడ? నేనను నెడల జన్మసన్యాసినిముండయన్న మాటయని యందఱాక్షేపింతు రేమో కాని—ఈకాలములో మగవాఁడని పించుకొనఁ దగినవాఁ డొక్కఁడును లేఁడు. ఆ! సంతానము మాత్రము కలుగుచున్నది—గాలికి —ధూళికి— మాటవచ్చినది కావున నిట్లు చెప్పితినిగాని నాకెందులకు ? నుదుటిపై విభూతి రేఖయేకాని తలపైఁ దిరుగ మొగలి రేకు పెట్టుకొనుదాననుగాను గద! మెడలో రుద్రాక్షలు మాని నల్లపూసలు గ్రుచ్చుకొను దానను గానుగద! నాకితరులజోలియేల? నాకు సూర్యాస్తమ యము కానే కావచ్చినది.

(నేపథ్యమున) సూర్యాస్తమయముకావచ్చినది. పలుగెత్తు! పలుగెత్తు! మన మచ్చటకుఁ జేరుసరి కుపన్యాస మారంభింతు రేమో?

నాం—స్త్రీలు, పురుషులెట్లు గుంపులై మాతాపుత్రుల బోధనములు వినఁబోవుచున్నారో? నీవుకూడ రారాదా?

అడ—నేనా? చాలు!

నాం—అటులైన నేను బోవుదును. (పోవును.)

అడ—నేను శివాలయమునకుఁ బోవుదును.

(నిష్క్రమించును.)

ఇది విష్కంభము.

---

## చతుర్థాంకము.

## ప్రదేశము—ఒకగ్రామము.

---

ప్రవేశము—పేరయ్య, కాంతిమతి.

కాంత—పేరయ్యశాస్త్రు లిదివఱకు స్త్రీవిద్యావశ్యకతనుగూర్చి సహేతుకముగ, సవిస్తరముగ నుపోద్ఘాతమున నుపన్యసించియే యున్నాఁడు. నేనిఁకఁ దదుపన్యాసమునకుఁ జేర్పఁదగినయంశము లెవ్వియు లేవు. ఐననొకటి రెండుమాటలఁ జెప్పెదను. సోదరులారా!

గీ. మనదు భరతఖండ ♦ ఘనతయంతయుఁ బోయె
ధనముపోయెఁ గీర్తి ♦ ధనము పోయె
మీకు మిగిలినట్టి ♦ మేటిధనం బెల్ల
తరుణుల మగనాలి ♦ తనమొకండె!

సీ. కుక్కయైనను ముట్టి ♦ కొనఁ గొంకుహేయత
గలిగిన భర్తతోఁ ♦ గలియుటందు,
బడితతోఁ ఖరమునుఁ ♦ బడమోదునల్లు కాం
తనుగొట్టుపతి ముద్దు ♦ గొనుటయందు,
వ్యభిచారమునఁ గ్రిమి ♦ భరితుఁడౌపతిఁ గాఁగి
లించి ప్రేమించి సే ♦ వించుటందు,
తేలేని మగనికిఁ ♦ దిరిపమెత్తుచుఁ గూడు
గుడుపుచుఁ దాఁబస్తు ♦ పడుటయందు

వహవా! మీసుందరీమణు ♦ లగపడిచెడు
దాసుదాసాహం ప్రణాళి సౌ ♦ త్తమ గుణంపు.
ఘనతలతోంశము నెఱుఁగఁ ♦ గలరె మీరు
దేవుఁ డొక్కఁడె యెఱుఁగుమీ ♦ స్త్రీలఘనత.

(నేపథ్యమునఁ జప్పటలు) సెబాస్! సెబాస్!

కాంత—సెబాస్ సెబాసనుచు ధ్వనులుచేయుచున్నారా? రెండుచేతులు నొకదానితో నొకటితాటించిధ్వనిచేయుట యర్హమైనపనికాదు— రెండుచేతులు బల్లలపైఁగొట్టి ధ్వనిచేయుట యర్హమైనపని గాదు. మీరెండుచేతులను చాడలపైదడదడ కొట్టికొనిమిన్నగిరి పోవ ధ్వనిచేయునెడల—నదిమీకర్హమైనపని. అదిమీవిద్యాబుద్ధులకర్హమైనపని—మీస్త్రీలయెడల మీరుకనబఱచు గౌరవవిశ్వాసముల కిదియర్హమైనపని—మీరుతామసించి తన్నినతన్నులకు మీకాంతలుగాడిద లనుకొంటిరా? మీసానులకొంపలలో నెడఁదెలియక తెయితక్కలాడుచుండ మీకొంపలు కాపుగాయుటకు మీకులపతులు కుక్కలనుకొంటిరా? మీయిష్టమువచ్చినప్పుడు కామతంత్రము నిర్వహించుకొనుటకు మీసతులు చర్మయంత్రము లనుకొనుచుంటిరా? యవనమహమ్మదీయాదులు ప్రబలబలాతిరేకులై మీదేశమాక్రమించితుచ్ఛసుఖాసక్తి నున్మత్తులైతిరుగుచుండ—ఈనిముసమందు మీతనునాళములలోఁ బ్రవహించురక్తమును—వేదర్షులతనువులలోను వేదకాంతల తనువులలోను శ్రీరామచంద్రాది మహాపురుషుల తనువులలోను,సీతామహాదేవ్యాది మహాపతివ్రతల తనువులలోనువెనుకప్రవహించి యిప్పుడు మీతనువులలోఁ బ్రవహించుచున్న రక్తమును యావనమహమ్మదీయ సంపర్కలేశమున నపరిశుద్ధత

ను భారయసేయక మీజాతిని—మీ యార్యజాతిని—గాపాడిన వారెవ్వరు?

(నేపథ్యమున) మా కాంత లే—మా కాంత లే—

కాంత—అట్టియుత్తమకాంతలకు— అట్టిమహోపకారపారీణలగు కాంతలకు—మీ రెట్టి ప్రత్యుపకారమును సేయుచున్నారు!

సీ. కూఁకటికిని జెంపఁ ♦ గొప్పునకును ముళ్ళు
 వెట్టి పాపము నొడిఁ ♦ గట్టినారు
బాలబోధపునట్ట ♦ పైఁబెట్టి లోపలఁ
 గోక్కోకము నిమిడ్చి ♦ కుట్టినారు
పూఁపయా చెఱకును ♦ మొదలును దుదఁగోసి
 యినుప గానుగను నా ♦ డించినారు
చిఱుత తళ్కులనొప్పు ♦ చిన్నదీపిక క్రిందఁ
 బెద్దదీపపు వత్తిఁ ♦ బెట్టినారు
పుచ్చుకొను నప్పగింతల ♦ మొదటిజాము
వేగమారొప్పగింతఁ దీ ♦ ర్పించినారు
మొగలినూనెను నోటియో ♦ ర్పులను బాపి
తురకుగోటనీరపు వ్రాతఁ ♦ గూర్చినారు.

పేర—వినుఁడుసోదరులారా! వినుఁడు! మంచిసంబంధము మిగిలిపోవునని యో, వరునకు వధూగ్రహణముతో వసుధాగ్రహణము కూడ సంభవించునని యో, పైసంవత్సరమున గురుశుక్రమౌఢ్యములని యో, మనుమనికి మూరుపోచపడఁగఁ జూడదలఁచినముసలమ్మ ముచ్చటకొఱకో, కోడలువేగ యింటికివచ్చునెడల సాధించుచు స్వతంత్రాధికారము చేయవచ్చునను నత్తగారితొందరచేతనో, పదునాలుగేండ్లవఱకు బ్రహ్మచారిగనట్టెపెట్టియుంచిన పెద్దకొడుకు మరణించుటచేత నాచారము తప్పింపవలయునని

యో, పండ్రెండుసంవత్సరములు నిండవచ్చిన బాలునకు పదు నొకింటు సంవత్సరముల పదునొకండుమాసముల యిరువది దిన ముల వయస్సుగల చిన్నదాని నుపనయనములోనే యంటఁగట్టి వధూవరుల నిద్దఱను శాశ్వతముగఁ బాడుచేయుచున్నారు కాదా? అట్టి వరహీనవివాహదురాచారమును గూర్చి యుప న్యాసకర్త్రి చెప్పినది. ఈదురాచారమును మానినఁగాని బాలు రకు బ్రతుకులు లేవు — అబలల కైదువతనములు లేవు.

కాం— సోదరులారా! అంతటితో నూరకయుండక—

సీ. జానకీపతినాఁటి ♦ జాంబవంతునిమెడ
నెలబాజిపూదండ ♦ నిలిపినారు
చెట్టచేమంచిని ♦ జెడఁగొట్టనదికించి
పంచపాదులను గ ♦ ల్పించినారు
కఫకంబలహసంతి ♦ కావితి హెూత్రసీ
మను మేకపిల్లను ♦ మాడ్చినారు.
మృదుమధురాలాప ♦ సదమలకవితను
కఠినభూపునిమూతిఁ ♦ గట్టినారు
బట్టతలపైనఁ దలబ్రాలు ♦ వెట్టినారు
పొట్టకాళ్ళకు గజ్జెలు ♦ కట్టినారు
చప్పినోటికి సుధరుచి ♦ మప్పినారు
కేళికదిలోనఁ గుశశయ్య ♦ గీల్చినారు.

వీర— సెబాస్ వినుఁడు! వినుఁడు! ఇఁట వృద్ధవివాహ ప్రశంస నుపన్యా సకర్త్రిగా రొనర్చినారు. పెండ్లికూఁతురు మేడలలో మిద్దెలలో నివసించుననియో, బంగరునగలెన్నియో యుంచుకొనునని యో, పెండ్లికూఁతుతండ్రి ఋణబాధనుండి విముక్తి కాఁదలఁ చియో, యూమెసోదరునికి బావగారు గొప్పయుద్యోగమిాయఁ

జాలుమురనితో, కుండమార్పుగనో, తుచ్ఛమైన మతిచే
నైహిక సుఖాపేక్ష చేతనో నాల్గవజాము నడచుచున్న వృద్ధు
నకు నాలుగవగడియ జరుగుచున్న చిన్నపిల్లను ముడిబెట్టుదురు.

సీ. ఒడలికత్తుకుప్పుకై ♦ పండతికోరంగంజను
మునకుం జిట్టాముదం ♦ బనునుముసలి
గందంబునకుం బచ్చ ♦ కప్రమునతికోరం
గఫమునకు రసపు ♦ కప్రమునును
ముఖదర్పణమునకై ♦ ముద్దియ వాంఛింప
ముక్కుడ్డమేదని ♦ ముసలియనును
జీడిపాకపురుచి ♦ చేడియ పొగడంగ
జీడిలేహ్యపువేడి ♦ వాండుపొగడు
కంటకాటుకకుం బెట్టిన ♦ కరపువ్రేళ్లు
చెంపవెండ్రుకనునుపుపైం ♦ జెలియ వ్రాయం
బొడుము చీదు డట్టున చీదు ♦ పుప్పివ్రేళ్ళ
నట్టెజాడించి పిట్టపై ♦ నతండు వ్రాయు.

గీ. పశువుతోలమ్ముకొనువాండు ♦ శ్వపచుండగును
పశువుమాంసమమ్ముకొనెడు ♦ వాండుకటిక
తనకడుపుతోలుమాంసముల్ ♦ ధనికినమ్మి
తినెడువాని పేరేదియో ♦ తెలియవశమె?

ఈనరమాంస విక్రయ దురాచారమును మొదలంట నశింపం
జేసినం గాని దేశము బాగుపడనేరదు—

కాం—సోదరులారా! మీరంతటితో నూరకుండిరా?

గీ. గోలితోం జింతపిక్కను ♦ గొట్టినారు
గుంటయోనమాలోమున ♦ గుంటలందు

దిద్దఁజేసిరి; మారుజం ♦ బెంపుమీఱ
సిగ్గుబిళ్లకుఁ ద్రాడుగాఁ ♦ జేసినారు.

పేర — ఇప్పుడీమె చెప్పినది యతిబాల్యవివాహములం గూర్చి యైయున్నది. నాలుగేండ్లపడుచున కేడేండ్ల బాలునకు జరగు వివాహనామకక్రియలు!

సీ. నడుములాగున కైన ♦ ముడివేసికొన లేఁడు
ముదితకెట్టులు మూఁడు ♦ ముళ్లు వేయు?
అమ్మవెన్కనె కాని ♦ యడుగు వేయని బాలుఁ
డింతితో నేడడుగు ♦ లెట్లు వేయు?
అన్నపాలెవరికో ♦ యనుజ్ఞానశూన్యుండు
దివ్యమంత్రార్థముల్ ♦ దెలియు టెట్లు?
పైమెట్టుచదువులోఁ ♦ బడయ నేరనివాఁడు
పైయాశ్రమంబెట్లు ♦ పడయువాఁడు
తండ్రిపేరు నాన్న యను వి ♦ ద్యావిహీనుఁ
డలపుళక్కి గర్భాధాన ♦ లలితశయ్య
నితఁడు మనపుత్రుఁడని భార్య ♦ కెట్లు పలుకు?
నింతకంటె నిరర్థక ♦ మేది భువిని?

సోదరులారా? ఏడేండ్ల పెండ్లికొడుకవస్థయే యిట్లుండునపుడు నాలుగేండ్ల పెండ్లికూఁతురవస్థ యెట్లుండునో చెప్పనేల?

గీ. పతిబలాత్కారమున సతి ♦ వైపుచేతు
లిట్టె చాప కేర్కొరని ♦ యేడ్చుబిడ్డ
నొడినిజేర్చి పాలిచ్చుచు ♦ నూఱడించి
తల్లియే కూఁతుమెడను సూ ♦ త్రంబుఁగట్టు.

గీ. సేసబ్రాల్వోయుమనుచు వ ♦ సిష్ఠుఁడనఁగ
నలదని పురోహితునిమోము ♦ నందుఁబోయు

సతికి బుగ్గఁ గాటుకచుక్క ♦ పతిదగుల్ప
నమ్మతోఁ జెప్పి కొట్టింతు ♦ నను మగఁడు.
గీ. పైసకరమున, ఖర్జూర ♦ ఫలమునోటఁ
బెట్టి వట్టితాంబూలము ♦ ద్విజునికిచ్చు
విధవమామ్మయుఁ దనతోడఁ ♦ బెండ్లిపల్లె
కెక్కనను గాని యెక్కనం ♦ చేడ్చునకట!

నాయనలారా! ఈ పెండ్లియెవరికి ? వధూవరులకేనా ? లేక వియ్యములకా? పురోహితులకా? ఆహుసానులకు వాయించు మంగళ్లకునా? ఆహా! ఇట్టిమహాపాప మీదేశమునం దేయున్నదా? మఱియెచ్చటనైన నున్నదా?

కాం—ఎచ్చటను లేదు. ఇచ్చటనేయున్నది. ఇచ్చటనైనను క్షత్రియశూద్రులలో నంతగా లేదు. ఎంతపుట్టిమునుకయైనను వైశ్యబ్రాహ్మణులలో నున్నది.

వీర—అందుచేతనే వైశ్యబ్రాహ్మణులు తరుచుగ దుర్బలశరీరులు, కాతరహృదయులుగ నున్నారు. వీరికిఁబదునాఱేండ్లకే తలలు నెఱయును. ముప్పదియేండ్లకే పండ్లూడును. పుట్టినదిమొదలు ప్రాయికముగ రోగయుక్తులై యుందురు. వీరియాఁడుపిల్లలలోనే తొమ్మిదేండ్లసమర్త. పదేండ్లగర్భాధానము. పదునొకండేండ్లకడుపు పండ్రెండేండ్ల పరమపదము. ఇట్టిమహాదురవస్థలకు మూలకారణము లీదారుణవివాహతంత్రములు—కావున బ్రదికి బాగుపడఁదలఁచినవారికందఱకు వీనిలో మార్పత్యావశ్యకము. మార్పులింక నెన్నిటిలోనో యావశ్యకములై యుండనే యున్నవి. అవియన్నియు మఱియొకప్పుడు మీరు వినవచ్చును. ఈరాత్రివివాహసంస్కరణమును గుఱించియే యుపన్యసింపుమని మీరుకోరితిరి కా

న దానింగూర్చియే మిగుల సంక్షేపముగ నీమెచెప్పుచున్నాను. సావధానులరై వినుఁడు—

**కాంత** —సృష్టిలో మొదటవివాహమనుకట్టుబాటు లేనప్పటికివివాహము నుజేసికొనఁ బ్రోత్సాహపఱచు వాంఛమాత్రమున్నది. అట్టివాంఛయన్న ప్రాణులకుసామాన్యముగ సహజమే. పశ్వాదులకంటె బుద్ధిమంతులగు జనులు పరస్పరకలహ నివారణార్థమై శిశుపోషణాది కార్థమై వివాహమును పవిత్రమైనయేర్పాటు చేసినారు. ఇదియెంతకాలముక్రిందఁ బుట్టినదో తెలియుట కవకాశము లేనంత పూర్వకాలమునుండియు జరుగుచున్నది. ఇదిజనులుచేసికొనిన యేర్పాటుకాదనియు, దేవతలలోను, వారికంటె నధికులగు త్రిమూర్తులలోఁ గూడనుంటచే దైవాజ్ఞయనియు చెప్పుదురు. కాని, విష్ణుమూర్తితోలక్ష్మిదేవికి వివాహము మనముచేసినదికాని విష్ణుమూర్తి చేసికొనినదికాదు. మనయావశ్యకతకొఱకు త్రిమూర్తులవివాహములు విశ్వామిత్రసృష్టిగఁ బుట్టినవికాని వారికివివాహాపేక్షయుండి పుట్టినవికావు. జనులుచేసికొనిన యన్నియేర్పాటులలో నింతకాలమునిల్చి యింకనభివృద్ధినొందుచున్నది మఱియొకటి సామాన్యముగఁ గానరాదు. పశ్వాదులలోని వివాహపుకట్టుబాటు సంభోగకాలమున మాత్రమేయుండును. అదియగువెంటనే నశించును. సానులలోనట్టికట్టుబాటు మూఁడురాత్రులుమాత్ర ముండును. కొన్నిదేశములలో నది యన్యోన్యప్రీతి యున్నంతకాలముండును. అదిచెడినవెంటనే న్యాయాధిపతులుగాని యయినగురు పెద్దమనుష్యులుగాని తద్వివాహసంబంధమును బుటుక్కు- మనిపింపఁగలరు. వీరిలోదంపతుల కన్యోన్యక్రోధము రాకుండునంతకాలమే సంస్థానముఁగనుచు సుఖముగ దేహయాత్ర జరుపుకొనుటను మా

క్రమే వివాహమర్యాద నిర్మింపఁబడినట్లు కానఁబడుచున్నది. కానిమన దేశములోని వివాహమర్యాదకు దేహసౌఖ్యము ప్రధానముకాదు. శాశ్వతముగనుండు నాత్మసౌఖ్యమే ప్రధానముకావునఁ గోపమునమగఁడు జాదెములఁ ద్రెంచికొనినంతమాత్రమున వివాహసంబంధము తెగదు. మగఁడు చచ్చినపిమ్మట సతికి మంగళసూత్రవిచ్ఛిత్తియైన తరువాతనుగూడను వారిభర్తృభార్యానుబంధమువిడదు. బ్రదికియున్నసతి మృతునికింక భార్యయే. చచ్చినభార్యయైనను జీవించియున్న మగనికింక భార్యయే. మృతులగుదంపతులింక భార్యాభర్తలే. కావున నాత్మశాశ్వతత్వమున నెట్టిదో వివాహబంధముకూడఁ గొంచెము హెచ్చుతగ్గిదిగఁ గానఁబడుచున్నది. వివాహము చేసి కొనకుండిన బాధలేదుగాని ముడియొకసారి వేసికొనునెడల నది తిరుగవిడునదికాదు. కావునఁ బుద్ధిమంతుఁడగు ప్రతిమనుజుఁ డూహించుకొనవలసిన యంశమేదనఁగ — ఒకయాఁడుదానితో శాశ్వతముగ లంకెబెట్టుకొని సంతానాదికములఁ గాంచుచుఁ గుటుంబవృద్ధులం జేసికొనుచు సంసారవృద్ధివలన సుఖదుఃఖములనొందుచు మూఁడుపాళ్లాత్మచింతాలోలత-యొకపాలు పరోపకారశీలత గలిగి యొక్కమితిగలిగిన యావరణములో సుడిగుడుగుంచములాడుచు నుండఁగలనా? లేక బ్రహ్మచారిగనుండి యావదాయువు నింద్రియనిగ్రహణమునందు విద్యాగ్రహణమునందుఁ బరోపకారాచరణమునందు వినియోగించి నాతనువుపవిత్రము చేసికొనఁగలనా? యని దూరమాలోచింప వలయును. పురుషుఁడేకాక స్త్రీకూడనట్లే యోజింపవలయును. స్త్రీపురుషులట్లు యోచించుటకుఁ గొంతజ్ఞానమావశ్యకము. కానవారికి నిరాఘాటమైన విద్యయుండకతప్పదు. అదిగాక యట్లుయో

జించి యిదమిద్ధమని నిశ్చయపఱుచుకొనుటకుఁ గొంతవయః పరిపాకముకుండక తప్పదు. కావున స్త్రీవిద్య యెంతయు ప్రయోగకరమో యతిబాల్య వివాహమంత నష్టకరము. అది యెంత సంగ్రహణీయమో యిదియంత వర్జనీయము. కావున దానినుజ్జీవింపఁ జేయుట, దీనినిజంపుట జ్ఞానమున్న ప్రతిమనుజునికిని ముఖ్యకర్తవ్యములు కావా? మగవాఁడిరువదిరెండుసంవత్సరముల లోపున, నాఁడుది పదునాలుగు సంవత్సరములలోపున వివాహమాడుట తగదు. వధూవరుల కెనిమిదిసంవత్సరములైన నంతరముండ వలయును. కన్యాస్వీకరణమునఁ బురుషునికి, వరస్వీకరణమున స్త్రీకి సంపూర్ణస్వాతంత్ర్య ముండకతప్పదు. వారి తలిదండ్రులు వారి కుచితసంబాధములను గానఁబఱచువంతవఱకే వారియధికారము ఉచితవస్తుగ్రహణము బిడ్డలకు వదలివేయఁదగును. తల్లిదండ్రులకు బిడ్డలయందు స్వాతంత్ర్యమున్నమాట నిజమే. వారికి విద్యాబుద్ధులు కఱపి యుచితమార్గమునఁ బ్రవేశింపఁజేయువఱకే వారిస్వాతంత్ర్యము. తరువాత వివాహములుచేసికొనుటగాని, చేసికొనక పోవుటగాని బిడ్డలయిష్టమే.—అట్లుకాక - తల్లిదండ్రులు ధనాశచేఁగాని, సర్వస్వాతంత్ర్యము వహించికాని, మఱియొకరి ముచ్చటకొఱకుఁ గాని, యజ్ఞులగు బిడ్డలకు వివాహములుచేసినచో నంతకంటె హాస్యాస్పద మగుపని యున్నదా? అంతకంటె ఘాతకమేదైనఁ గలదా? తనచెప్పుచేఁతలలో తనబాలు రున్నారుకదాయని స్వాతంత్ర్యమును వహించి యుపాధ్యాయుఁడు వారిని జంటజంటలుగాఁ గుడి యెడమకాళ్లకు బంధించి ముక్కాలిదూపులాటను దత్పాఠశాలాధికారి వినోదముకొఱకాడింప నట్టి బాలురుకాళ్లు విఱుగఁ బాధ్యుఁడగును

నప్పుడు యథార్థముగ బాధపడువాఁ డుపాధ్యాయుఁడా? లేక వేడుకచూచుటకై వచ్చిన పాఠశాలాధికారియా? వేడుకఁజూడఁగలఁడుగాని యధికారి యూడినపన్నిప్పింపఁగలఁడా? ఉపాధ్యాయుఁడు నాల్గుకాళ్లను మూఁడుకాళ్ళు చేయఁగలఁడు గాని రెండుముక్కలైన యెముక నొకటిగఁ జేయఁగలఁడా? శాశ్వతముగ నేడ్చువారిపిల్లలేనా? ఉపాధ్యాయుఁడుకూడ విచారింపఁడని మేము చెప్పము. ఆతనివిచారమెంత కాలముండును? మఱియొక బాలుఁ డింకొక్కయడుగెక్కువయెత్తు దూకినయెడల నాఁటదమునఁజప్పటలుగొట్టెను. ఇట్లు కొట్టినయాతనిచప్పటలు పండ్లువిఱిగినబాలురకు నెత్తిపైఁగొట్టిన చెప్పుదెబ్బలవలనే యుండునా? నిమేషమాత్ర వినోదమునకై వచ్చినయధికారి విచారమెంతకాలముండును? మొగమింటివైపునకుఁ ద్రిప్పువఱకే కాదా! తల్లిదండ్రులుజ్ఞానశూన్యులగు తమబిడ్డలపై స్వాతంత్ర్యమును జూపనెంచి మూలనున్న ముసలమ్మ వినోదమునకై యవస్తువులకువలెఁ దమబిడ్డలకు జంటలేర్పఱచి గంతులువేయించుట యుపాధ్యాయుఁడుచేసిన యీపనికంటె నెట్లుమంచిది? బిడ్డలతిబాల్యవివాహములవలన నిరక్షరకుక్షులైన, నిర్భాగ్యులైన, నీరసులైన నిర్గతసౌభాగ్యులైన నిట్టిబాధలు చిరకాలమొందఁ దగినవారు బిడ్డలా? లేక తల్లిదండ్రులా? లేక ముందుమజిలీకై మూటగట్టుకొనియున్న ముసలమ్మలా? మాతల్లిదండ్రులు మాకిట్టివివాహములు చేయుటచేతనిట్టిదుర్గతి పాలైతిమని మొదటాఁడువాండ్రెందఱుమగవాండ్రు బహిరంగముగఁబలుక వినియుండలేము? బుద్ధివచ్చిన పిమ్మట వారువివాహములు చేసికొనియుండిన యెడలఁ దల్లిదండ్రులకీనింద రాకయుండునే? వారట్లుస్వతంత్రముగఁ జేసికొనిన వివాహములవలనను వారికిఁ గష్టములు సి

ద్ధించుచున్నారు దైవమును బ్రార్థించుచు నోరుమూసికొని శాంతిపడి యుందురుకాని తలిదండ్రులనిందింపరే? అందుచేఁ దలిదండ్రులంతపూఁచిని వహించుటయుచితమని నాకుదోఁచదు.

(నేపథ్యమున) అదేమిమాట? మాతల్లిదండ్రులు మాకుఁ జిన్నతనములో వివాహములు సేసియుండినయెడల మాకీదిక్కుమాలిన బ్రహ్మచారిబ్రతుకుండి యుండదే! అని యెవ్వాండ్రనేకులుకూఁతనున్నారు.

కాంత—నాయనా! బాగుగఁ జెప్పితివి! నీతండ్రి నీకు వివాహము చేయక పోవుటచేత నేనా నీకు ఘోటకబ్రహ్మచర్యము సిద్ధించినది? నీవివాహమునకు నీతండ్రి యొందులకు? నీకుఁ బిల్లనిచ్చుట నిన్నుఁ బట్టియా? నీతండ్రినిబట్టియా? తండ్రిచేసినఁగాని వివాహము కాఁ దగనివాఁడవు నీవెంతవాఁడవో? అంతవాఁడవని యెఱిఁగియుండి యే నీతండ్రి సేయలేదేమో? నీకు వివాహార్హతయుండునెడల నొకఁడు సేయనేల? నీతండ్రి చచ్చియుండునుగాని నీవిద్యచచ్చినదా? నీధనాకర్షణశక్తి చచ్చినదా? నీవివాహయోగ్యత చచ్చినదా? ఇవియన్నియు నీకుండునెడలఁ దండ్రిచేయని లోపమున నీకు వివాహము కాకయుండునా? యథార్థమేమనఁగ—నీవు బుద్ధిహీనుఁడవు—జ్ఞానశూన్యుఁడవు—స్వతంత్ర జీవనానర్హుఁడవు—వివాహయోగ్యతాదూరుఁడవు—కావుననే నీకు వివాహము కాలేదు. నిన్నుఁ జేసికొనుట మగఁడున్న వైధవ్యముగును. కావున నీకుఁ బెండ్లికాలేదు. నీప్రక్కఁ జేరుట నీభార్యకు భూశయనము గావున నీకుఁ బెండ్లికాలేదు. నీయట్టివానికిఁ బెండ్లి కాలేదని లోకము సంతోషింపఁ దగినదికాదా? లోకము నిన్నుఁ జూచి సంతోషించుచుండ నీవేడ్వనేల? నీవుదిక్కుమాలిన బ్రహ్మచారిగా నుండఁదగినవాఁడవు కావుననే యిట్లున్నావు. అట్లుంట

యే నీకు మంచిది. ఇతరులకు మంచిది. నాయనా! లోకమున నీవు పుట్టినది పెండ్లికొఱకే యనుకొనుచుంటివా? ఏదే నొకమో[illegible]మున నొకదానిని గట్టికొని కడుపు నిండినను నిండకపోయినను [illegible] గట్టిగఁ గౌఁగిలించుకొనుటకే యనుకొంటివా? నీవిత్త[illegible] నితోనైన సంతముకాకుండ వలయునా? ఇదివఱకుఁ బెండ్లి [illegible]కొనిన వారిలోనే కొందఱేలచేసికొనిరని నేను మొఱపెట్టు[illegible] గాఁదగికకాకుండినవాఁడవు కాలేదని మొఱపెట్టెద వేల?

గీ. హీనదార్ఢ్యుఁడు సతిభార ♦ మెత్తఁదగదు
బుద్ధిమాంద్యుఁడు గుదెగట్టఁ ♦ బూనఁదగదు
సంశయాత్ముఁడు సతికినై ♦ చావఁగూడ
దోటినోటివాఁడంగన ♦ నొందఁదగదు.

గీ. చపలచిత్తుఁడు సతికిఁ జే ♦ జాపఁదగదు
క్రూరహృత్సిముఁ డబలను ♦ జేరఁదగదు
కుచ్ఛితుఁడు దుష్టగుణుఁడు స్త్రీ ♦ గూడఁదగదు
తనకె చాలనివాఁడు జో ♦ డునకుఁ దగఁడు.

గీ. తనువునంటిన రోగముల్ ♦ తనరువాఁడు
క్షేత్రమున నూడ్చి పంటనీ ♦ క్షింపఁదగదు
జనుఁ డనూచానరుగ్ణతా ♦ స్పదుఁడు వెనుక
కేడ్వఁదగును ముందునకు నే ♦ డ్పింపఁదగదు.

[illegible] —— గీ. లంపటత దొరలాట చా ♦ లంగ గలుగు
నతఁడె సంసారవృత్తికి ♦ నర్హుఁడగును
ఏదియెట్టులు పోయిన ♦ నేమియనెడు
వాఁడు మారుపోచకుఁ దగు ♦ వాఁడు కాఁడు.

గీ. ఆత్మచింత విశేషంబు ♦ నన్యచింత
స్వల్పముండు వాఁడే తగు ♦ సంసృతికిని

పరమ హోపకారమె తన ♦ బాగటంచుఁ
బలుకువాఁడు సంసారంబుఁ ♦ దలఁపఁదగదు.
గీ. ఇఱుకుసందునఁ జెడుగుడు ♦ లెగిరియాడ
సంతసముగల్గువాఁడె సం ♦ సారియగును
జగమునంతయు వ్యాపింపఁ ♦ దగినహృదయ
రసముగలవానియింటికా ♦ కసమెకప్పు.

సోదరులారా! ఇట్టి వింక నెన్ని యంశములో యాలోచించుకొని కాని, వివాహమునకుఁ జొరఁగూడదు. అతిబాల్యవివాహములు బొమ్మరిండ్లలోనే కాని యిండ్లలో జరుగఁదగదు. ఇరువదిరెండేండ్ల వయసునఁ బ్రథమవివాహము చేసికొనవలసినవాఁడే పైని చెప్పిన యంశములెన్నియో యాలోచించుకొనవలసినప్పుడు ద్వితీయ తృతీయ చతుర్థ వివాహములు చేసికొనఁ దలఁచిన ముక్కాలిపెండ్లికొడుకులిఁక నెంత యాలోచించుకొనవలయునో చెప్పవలయునా? ఇట్టి వృద్ధవివాహనాటక కథానాయికనగు నన్నుఁ జూచియే మీరు సమస్తము గ్రహింపవలసినది కాని నేనింతకంటె వృద్ధవివాహమును నిందింపవలసినపని లేదు. నేనింక నొక్కయంశమును గూర్చి చెప్పవలసినదే కాని దానిని చెప్పినపుడు నాకు మిగుల విచారమగును గాన నందును గూర్చి నా యభిప్రాయము సీతఁడు చెప్పును.

పేర — ఆయంశ మేదనఁగఁ — బరమదుఃఖకరమగు వితంతువివాహము. ఇది శాస్త్రసమ్మతమని కొందఱు, కాదని కొందఱు, సంశయాస్పదముగ నున్నదని కొందఱు పలువిధములుగఁ జెప్పుచున్నారు. ఎట్లయినను బాధ లేదు. భోజనమనఁగ నిద్రయనఁగ వివాహమనఁగ దేహమునకు గొప్పయో కొలఁదియో యావశ్యకములగు

విధులు. అందుల కర్హతయున్న వారే వాని నాచరింతురు. భోజన మిన్నిమారులు చేయవలయునని, ఈయీ వస్తువులతోనే కాని రెండవసారి తినఁగూడదు; నిద్రయిన్ని గంటలసేపు పోవలయుననియు నియమములుండవలసిన యావశ్యకత లేదు. ఉండిన నపి పరిగణింపకపోయిన దోషము లేదు. ఎవనితత్త్వవైఖరిం బట్టి వాఁడు భుజించును. మూఁడవసారి భుజింపఁగూడదను నిషేధ మేలయుండవలయును? ఆఁకలియగువాఁడు నాల్గవసారి భుజించినను దప్పులేదు. మందాగ్నిరోగి రెండవసారి భుజించినను దప్పే. అదిగాక భుజింపలేఁడు కూడను. దీనివంటిదే వివాహముకూడ నేల కాదు? దీనిని గూర్చి మాత్రమే యింత చర్చలేల? ఇంత రాద్ధాంతపూర్వపక్షము లేల? ఆవశ్యకమని తోఁచిన విధురుఁడు రెండవవివాహమును చేసికొనుచున్నాఁడా? లేదా? అటులే యావశ్యకమని తోఁచినవితంతువు మాత్రము పునర్వివాహ మేల చేసికొనఁ గూడదు? అక్కడ "నూ" యన్న శాస్త్ర మిక్కడ "నుహుహ్హా"న నేల? అక్కడి యావశ్యకమెట్టిదో యిక్కడి యావశ్యకమట్టిది కాదా? అక్కడ బాధయయి యిక్కడ కాకపోయినదా? అక్కడ నిరంకుశ స్వేచ్ఛయేల? యిక్కడ నిర్బంధమేల? బుద్ధిమంతుఁడు మెచ్చఁదగిన పద్ధతియేనా యిది? ఈయంశమును గూర్చిన పూర్వపక్ష సిద్ధాంతములు మీరనేక పర్యాయములు వినియుందురు. కావునఁ బిష్టపేషణ మొనర్ప లేదు. ఇంతవఱకుపన్యాసకర్త్రిగారు చెప్పిన యంశములన్నియు బాగుగ నాలోచించుకొనిన పిమ్మట వివాహమావశ్యకమని తోఁచినవారందఱు విధురులైనసరే. వితంతువులైనసరే ముఖ్యముగఁ జేసికొనవచ్చును. కాని యీసందర్భమున నొక్కయంశము మాత్రము చెప్పఁదగియున్నది. అది యేదియో వినుటకు మీా

కభిలాషముండు నెడలఁ జెప్పెదను. ఇందునిమిత్తమై యేర్పాటు చేసికొనిన గంట కావచ్చినది.

(నేపథ్యమున) వినఁదలఁచితిమి. చెప్పవలయును.

పేర — సంఘసంస్కరణమునకు వితంతువివాహమే ప్రాతిపదికయని కొందఱభిప్రాయ పడుచున్నారు. అది కేవల మూఢాభిప్రాయము. ఎట్టిసంఘ సంస్కరణకర్తయు నట్టిమాటయనలేదు. ఇఁక ముందనఁడు. ప్రతిస్త్రీకివిద్య యత్యావశ్యకమని గంగాతరంగ నిర్ఘోషములతోఁ జెప్పు సంస్కరణకర్తయున్నాఁడు. అతిబాల్యవివాహములు వృద్ధవివాహములు దూష్యములు దూష్యములని రోదసీకుహరమదర నుపన్యసించు సంస్కరణకర్తయున్నాఁడు కాని ప్రతివితంతువునకు వివాహమావశ్యక మావశ్యకమని చెప్పు సంస్కరణకర్త యెవ్వఁడు లేఁడు. ఉండుటకవకాశము లేదు. ఎట్టివాఁడైన నెంతవఱకుఁ జెప్పుననఁగ బలాత్కారవైధవ్యబాధ పడలేక చెడితిరిగి యప్రతిష్ఠతెచ్చుకొనుటకంటె వివాహము చేసికొనుటయే కొంతమంచిదని మాత్రమే చెప్పును. మృతుఁడగు భర్తకై యర్ధమగు సీతనువును భాగీరథీతోయమువలె స్వచ్ఛముగనుంచి బ్రహ్మచర్యాశ్రమము నిర్వహించుకొందుననియున్న, నాభర్తనాలో జీవించియే యున్నాఁడు; కావుననాకుఁ బునర్వివాహము వ్యభిచారమువంటిదే యనియుఁ బలుకుసాధ్వీవితంతువు నెదుట నేసంస్కరణకర్తయైన నోరెత్తఁగలఁడా? అటులుండ లేనిదానికొఱకే యీద్వితీయపక్షప్రశంసములు. ఈప్రత్యక్షోపవాసప్రతినిధిఫలాహారప్రాశనములు. ఈ కక్కుఱితికప్పదాఁటులు. వితంతుభర్తయే లోకోపకారియను నొక్క దుష్ప్రతీతియున్నది. ఇదికూడఁదప్పే! మొదటిసారి మైనుఫను గట్టుకొన్న వానికంటె వితంతుభర్త లోకోపకారియెట్లు?

వితంతువును దనకొఱకే కట్టికొనెనా? లోకముకొఱకా? ఉండలేక యామెయేటు లీతని గట్టికొనెనో, యీతఁడుండలేక యామెనటులే కట్టుకొనెను. ఇంతమాత్రమునకై జగత్తునకేమి సంబంధమున్నది? ఉపకారములో నంతకంటె నేమున్నది? వితంతువులేమి? బ్రహ్మచారులేమి? సన్యాసులేమి? వివాహమే చేసి నొల్లని స్త్రీలేమి? యింద్రియ నిగ్రహము కలిగి ప్రపంచమున యు సోదరభావమునఁజూచుచు నహంతత్వమును మొదలంట నశింపఁజేసి పరోపకారతత్వముననే జీవించుచు దేశ బాలికలనుస్థితినిమాన్పుటకై పాటుపడుచు మహాకష్టములకైన జంకక యన్నిచోటులఁ దిరుగుచు జ్ఞానబోధనము చేయుచు జీవనములను బరమపవిత్రములుగఁ జేసికొను వారే యుత్తమోత్తములు. వారే జగదుపకారకులు. వారే మహాత్ములు. వారే గౌరవనీయులు. మన దేశమున కిప్పుడు కావలసినది యహంభావ విసర్జనసహితమగు కష్టముగాని ద్వితీయగర్భాధాన సుఖముకాదు. సోదరులారా! గంటకూడఁ దాటినది. మిగిలిన యంశములఁ గూర్చి మీయిష్టానుసార మెప్పుడైన ముచ్చటింపవచ్చును. మేము చెప్పిన యంశములు రుచించినను రుచింపకపోయినను మీరు దయతో నింతసేపు వినినందులకు మీకు గృతజ్ఞులై యుందుము. ఒక్క నిముసము దైవప్రార్థన మొనర్చి ముగింతును. (గొంతుక సవరించుకొనును.)

శాం—(లేచి) సోదరులారా! సోదరీమణులారా! మీరొక్కనిముసము నిలువఁబడుఁడు!

సురట—రాగము—రూపక—తాళము.

స్మరియింపరారే—పరమపావనుని ‹‹స్మ››
బరమాత్మ బ్రహ్మమును—పరమపురుషుని ‹‹స్మ››

1. కలలోననైనను—గల్లలాడుటకు
తలఁపుగల్గకయుండ—దయసేయవేయని ॥స్మ॥

2 నీపదధ్యానము—నిశ్చలభక్తితో
మాపు రేపును జేయ—మఱపురానీకని ॥స్మ॥

3 పరులయాపదఁబాపి—పరులసౌఖ్యమెకోరి
పరులకై నిరతము—బ్రదుకంగనిమ్మని ॥స్మ॥

4 తలఁపుననీభక్తి—పలుకుననత్యోక్తి
గలమనరాజును—గావుముదయనని ॥స్మ॥

గీ. ధరణియీతిబాధలు లేక ♦ తనరుఁగాక
ప్రజలయన్యోన్య వైరముల్ ♦ పాయుఁగాక
కవితరాజపోషణమునఁ ♦ గ్రాలుఁగాక
నీతిపాలనమునరాజు ♦ నెగడుఁగాక.

(నేపథ్యమున) తథాస్తు! తథాస్తు!

(అందఱు నిష్క్రమింతురు.)

ఇదిచతుర్థాంకముతో సర్వము

సంపూర్ణము.